

దైవీయ గ్రంథ దర్పణం
కస్తూరి బెహన్

# దైవీయ గ్రంథి దర్పణం



కస్తూరి బెహన్

వ్యక్తిగత వినియోగం కొరకు మాత్రమే

కస్తూరీ బెహెన్ పుస్తకాల కొరకు

K. రామదాస్ - **9440652774**

K. సుదర్శన్ - **9247805058**

సంప్రదించగలరు.

# దైవీయ గ్రంథి దర్పణం

కస్తూరి బెహెన్

# దైవీయ గ్రంథి దర్పణం

## ప్రస్తావన

గ్రంథులను గురించి వివరించబోయేముందు నేను 'గ్రంథి' అనుకుంటున్న దాని గురించి ముందు కొద్దిగా వ్రాయటానికి ప్రయత్నిస్తున్నాను. గ్రంథి అంటే ఏమిటి? అది ఏర్పడటానికిగల కారణం ఏమై ఉంటుంది? ఇది మన ముందున్న ప్రశ్న. ముఖ్యంగా గ్రంథి అనేది జడత్వానికి చైతన్యానికి మధ్య ఉన్నటువంటి మెలిక వంటిది. జడమనేది శరీరమైతే దాని అంతర్గతమై నెలకొని ఉన్న ఈశ్వరాంశయే చైతన్యం. ఇదే ఆదిసత్యం. కాలం గడచినకొద్దీ దాని ప్రభావం వలన 'అహం' మూలంగా అసత్యమైన దానిని సత్యంగా పరిగణిస్తున్నాం. జడమైన శరీరాన్ని వాస్తవంగా భావించి సత్యం అను చైతన్యాన్ని చూడలేకపోతున్నాం. క్రమక్రమంగా జన్మజన్మాంతరాల చక్రభ్రమణంలో చిక్కుకుపోతూ, అహం మూలకారణంగా మన అస్తిత్వమంతా శరీరం మాత్రమేనని అనిపిస్తుంది. అనగా 'నేను ఉన్నాను' అనుదానికి ఆధారం, సంబోధితమూ అవుతుంది. అనగా జడమైన బుద్ధికి ఈశ్వరుడైన చైతన్యానికి మధ్య చిక్కుముడులు ఏర్పడుతూ ఉంటాయి. మనం అలా ఏర్పడిన వాటిలోనే చిక్కుకొనిపోతూ ఉంటాము. శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పిన విధంగా మానవుని వాస్తవికత (అసలీయత్) మీద ఆవరణలు అలుముకోగా అతని వాస్తవికతపైన కవచం మీద కవచం ఏర్పడటం వలన లోపల అది మణిగిపోతుంది. అప్పటినుంచే మానవుని బుద్ధి, ఆచరణ తన సహజమైన వాస్తవికత ద్వారా కాకుండా దాని మీద ఉన్న ఆవరణ ద్వారా మాత్రమే క్రియాశీలమై ఉంటుంది. క్రమంగా భౌతికత్వంలో చిక్కుకున్న కారణంగా మనకు మన వాస్తవికత (దైవాంశ కలిగి ఉన్నామనే స్పృహ) జ్ఞాపకం రాదు సరికదా మన మనుగడ, బుద్ధి దానికి దూరమైపోతూ ఉంటాయి. బూటకమైన అహం కారణంగా మనలో ఉన్న ఈశ్వరుడ్ని కూడా మరచిపోవటం జరుగుతుంది. ఈ కారణంచేత మన అహం, బంధనంగా అనగా గ్రంథి రూపంలో ఏర్పడుతుంది. మనం లేనిదాన్ని ఉన్నట్లు భ్రమించటమే దాని పర్యవసానం. నిజానికి శరీరం అనేది మన వాస్తవిక అస్తిత్వ (ఈశ్వరాంశ) నివాసానికి స్థావరం మాత్రమే. మన ఉనికి మాత్రం ఈశ్వరునిలోనే ఉండాలి.

అసలు ఈశ్వరీయ స్పృహ మనలో ఎందుకు లోపిస్తుంది అనే ప్రశ్న ఉదయిస్తుంది. దానికి సమాధానం ఏమిటంటే, మనం ఈశ్వరీయ ప్రకాశం పొందుతూ ఉన్నంతవరకు స్పృహ అనే సంబంధం కలిగి ఉంటాం. రానురాను మనోవృత్తి అధోముఖమై పోవటం ద్వారా మన స్వంత అస్తిత్వాన్ని (ఈశ్వరాంశను) కూడా మరచిపోయి ఆయోమయంలో పడిపోతాము.

ఆదికాలం నుంచీ మనకు తెలిసినదానినిబట్టి, యుగం పరివర్తన చెందవలసి ఉన్నప్పుడు ఒక మహత్తర శక్తి పృథ్వీమీద ఉద్భవిస్తూ ఉంటుంది. దైవాన్ని మరచిన మానవునికి పునఃస్మరణ కలిగించటానికి వర్తమానయుగంలో దివ్యవిభూతి (డివైన్ పర్సనాలిటీ – దివ్యపురుషుడు) అయిన శ్రీ బాబూజీ మహరాజ్ ధరణి మీదకు దిగి రావటం జరిగింది. సహజమార్గ సాధనలో తమ ఇచ్ఛాశక్తి (సంకల్ప శక్తి) ద్వారా మానవుని అంతరంగంలోకి 'వారు' తమ ప్రాణాహుతి శక్తిని ప్రసరింపజేసి ఈశ్వరప్రాప్తికోసం మానవ చైతన్యాన్ని జాగృతం చేస్తారు. ఈశ్వరునితో తనకు ఉన్న సంబంధాన్ని మరచినటువంటి దాని జ్ఞాపకం, మానవుడు మళ్ళీ ఈశ్వర సాక్షాత్కారం పొందటానికి జాగృతం చేస్తుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క సంకల్ప శక్తి ద్వారా మన అంతరంగంలో ప్రసరించే దివ్యధార, మన దృష్టిని దైవంవైపుకు మరల్చి

ఈ యుగాన్ని ఆధ్యాత్మిక యుగంగా గౌరవింపజేయటానికి నూతన యుగ నిర్మాణం చేస్తోంది. మరి ఈ దివ్య అద్భుతాన్ని కూడా చూద్దాం! శ్రీ బాబూజీ మహరాజ్ ఒక వంక తమ దివ్యాన్వేషణలో మానవుని అహంను 16 వలయాల్లో బంధించి, మళ్ళీ ఆ వలయాలను ఛేదించగల సామర్థ్యాన్ని తెలియజేస్తూనే మరోవంక తమ దివ్యాన్వేషణ ద్వారా దైవగతులను 13 గ్రంథులలో సమీకరించి దివ్యశక్తి మీద తమకుగల అధికారాన్ని కూడా మనకు అద్భుతంగా చిత్రీకరించారు. మానవుని ఆత్మోద్ధరణకు అతని స్వల్పమైన పరిమిత జీవితకాలంలోనే ఆధ్యాత్మికోన్నతిలో అత్యున్నత స్థానాన్ని అధిరోహింపజేయటానికి, అభ్యాసులందరిలో ఈశ్వరీయగతులన్నింటి యొక్క అనుభవం కలిగించటానికి 'వారు' సంపూర్ణ సమర్థులు. ఇంతే కాకుండా మానవ మాత్రులందరినీ 'భూమా' చేర్చటానికి ప్రేమపూర్వకంగా ఆహ్వానించి ఈ యుగానికి 'భూమా' వైభవాన్ని చాటిచెప్పారు. జనులారా! 'వారు' లాలాజీ సాహెబ్ యొక్క ప్రీతిపాత్రులేగాక 'భూమా' అనగా ఆదిశక్తి యొక్క ప్రతినిధి (ప్రతిరూపం) అని కూడా స్పష్టమైపోయింది.

# సమర్పణ

ఈ 'దైవీయ గ్రంథి దర్పణం' పుస్తకాన్ని సమర్పిస్తున్న సమయంలో నా పూజ్యపితరులు శ్రీ రామదాస చతుర్వేది మరియు నా పితృసమానులు మాస్టర్ ఈశ్వర్ సహాయ్‌గారి ముందు నాకు తెలియకుండానే నా శిరస్సు వాలింది. నా తండ్రిగారు నన్ను శ్రీ బాబూజీ మహరాజ్ సన్నిధికి చేర్చారు. మాస్టర్ ఈశ్వర్ సహాయ్‌గారు శ్రీరామచంద్ర మిషన్‌లో ఉత్తమ ప్రశిక్షకులుగా మాకు నిరంతరం శ్రీ బాబూజీ మహరాజ్ చర్చలలో ప్రవేశం కల్పించి ఆ పరమానందాన్ని ఆస్వాదింపజేశారు. అలాగే (డివైన్ ట్రాన్స్‌మిషన్) దివ్య ఈశ్వరీయ ధారను మా హృదయాలలో ప్రసరింపజేశారు. వారిరువురు ప్రసాదించిన దివ్య సౌభాగ్యంతో మా జీవితాలు ధన్యమైపోయాయి.

శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పినదాని ప్రకారం బ్రహ్మాండ మండలంలో వ్యాపకత్వం, ఆలోచింపజేసే శక్తి నెలకొని ఉంటాయి. పరబ్రహ్మాండ మండలంలో చాంచల్యం, నిశ్చలత్వం అనగా ఆలోచనాశక్తి, వ్యాపకత్వం రెండు కూడా అంతర్ధానమైపోతాయి. భౌతికత్వం యొక్క ఆధిక్యత పెరుగుతున్న కారణంగా మానవుని వాస్తవిక సౌందర్యం ఆవరణల్లో దాగి ఉండి, వాటిలో కలిగే ఆలోచనాశక్తి స్పందనల మూలంగా చిక్కులు (ముడులు) ఉత్పన్నమవుతాయి. అవి చైతన్యానికి, జడత్వానికి మధ్య గ్రంథులుగా ఏర్పడతాయి. సహజమార్గ సాధనలో శ్రీ బాబూజీ మహరాజ్ నుంచి లభించే నిరంతర దివ్యధారా ప్రవాహాన్ని పొందుతున్నందువలన క్రమంగా ఈ ముడులు తొలగిపోతూ గ్రంథుల మథింపు (కదలిక) ప్రారంభమవుతుంది. ఈ స్థితిలో పైన ఉదహరించిన రెండు మండలాల రహస్య విషయం తెలుస్తుంది. క్రమంగా వాటి శక్తి కూడా మనలో ప్రవేశిస్తుంది. అప్పుడే మానవుడు తన వాస్తవిక రూపాన్ని (సౌందర్యాన్ని) గుర్తించగలుగుతాడు. మరో విధంగా చెప్పాలంటే, ఇదే ఆత్మ సాక్షాత్కార స్థితి అవుతుంది.

ఇటువంటి దివ్యతామూర్తి యొక్క దివ్యస్పర్శను పొందిన ఈ **"దైవీయ గ్రంథి దర్పణం"** పుస్తకాన్ని, ఎవరి బహుముఖ ప్రతిభతోపాటు మన శ్రీ బాబూజీ మహరాజ్ మరియు శ్రీరామచంద్ర మిషన్‌కు నిస్వార్థ సేవలు అందాయో, అందుకొరకు వారి పవిత్ర ప్రకాశం చిరస్థాయిగా నిలిచిపోగలదో, అటువంటి పరమ సౌభాగ్యశీలి మాస్టర్ ఈశ్వర్ సహాయ్‌గారికే సమర్పిస్తున్నాను.

# ముందుమాట

గ్రంథుల నిర్మాణం ఎందుకు, ఎలా జరిగింది? అను ప్రశ్న బహుశా వాటి వివరణ సరళంగాను, సంపూర్ణంగాను తెలియటానికే ఉత్పన్నమైందని నేను భావిస్తున్నాను. దానికి బదులుగా ఈ విషయాలు వెల్లడవుతున్నాయి– ఈ గ్రంథులు ఆధ్యాత్మిక శ్రేష్ఠగతులతోను, దివ్యశక్తితోను సంబంధం కలిగి ఉంటాయేకాని భౌతికత్వంతో కాదు. శ్రీ బాబూజీ మహరాజ్ రచించిన దివ్యగ్రంథం "అనంత్ కీ ఓర్" (అనంతం వైపు)లో వివరించబడిన 13 గ్రంథుల సాదృశ్యాన్ని ఈ "దైవీయ గ్రంథి దర్పణం"గా గ్రహిస్తూ, దాని ఆధారంగానే ఈ పుస్తకం వ్రాయటానికి పూనుకున్నాను.

సృష్టి నిర్మాణం నిమిత్తం మూలం నుండి ప్రవహించిన శక్తి, దాని నుంచి క్రిందకు దిగి కార్యోన్ముఖమైపోగానే ఆ అనంత శక్తి యొక్క సత్తా నుంచి క్రమంగా బలహీనపడుతూ క్రిందకు జారుతూ ఉండటంలో కుదుపులు (జెర్క్‌లు) ఏర్పడిన ఫలితంగా గ్రంథులు ఏర్పడటం వలన ఈ 13 గ్రంథుల నిర్మాణం జరిగింది. దివ్య శక్తి క్రిందకు దిగేటప్పుడు ఎన్ని కుదుపులు (అనగా తాత్కాలిక నిలకడ స్థితులు) కలిగాయో అన్ని గ్రంథులు ఏర్పడ్డాయి. అందువలన ప్రతి నిలకడ స్థానం వద్ద వ్యాపించి ఉన్నటువంటి దశలోను, అక్కడి దివ్య శక్తి సాంద్రత యొక్క వత్తిడి, ఆయా గ్రంథులలో ప్రవేశిస్తూ పోయింది. నాకు ఇంకా ఏమి అనిపించిందంటే, శ్రీ బాబూజీ మహరాజ్ సహజమార్గ సాధనలో అభ్యాసీని, అతని జీవితకాలంలోనే (భూమా) అంతిమసత్యం వరకు యాత్ర చేయించటం కోసమే తమ దివ్య పరిశోధనలో ఈ 13 గ్రంథులను అన్వేషించి, యాత్రను సరళతరం చేయటంతోపాటుగానే, వాటిమీద అభ్యాసీకి అధికారం కలిగించాలనే దృఢ సంకల్పం కూడా చేశారు అని. ఆధ్యాత్మిక క్షేత్రంలో గ్రంథులలో అంతర్గతమై ఉన్న బ్రహ్మవిద్య యొక్క పరాకాష్టను శ్రీ బాబూజీ మహరాజ్ సంపూర్ణంగా విశ్లేషించినట్లు నేను భావిస్తున్నాను. ఇంతేగాక తమ "అనంత్ కీ ఓర్" (అనంతం వైపు) అను పుస్తక రూపమైన దివ్య రత్నాన్ని ప్రసాదించి, మానవమాత్రుల శ్రేయోభిలాషిగా, సహజమార్గ సాధనలో తమ దివ్య సంకల్పశక్తితో అనంతం వరకు జరగవలసిన యాత్ర సులభమైపోయినట్లుగా శ్రీ బాబూజీ మహరాజ్ ప్రకటించారని అనిపించింది. గ్రంథులలో సమన్వితమైన దివ్యానుభూతుల విస్తార వర్ణన, 'వారి' దివ్య స్పర్శవల్లనే నా లేఖినికి వ్రాయటానికి సులభసాధ్యమైంది. నా ఈ పుస్తకానికి ముందుమాటలు వ్రాయటానికి ఇక్కడ శబ్దాలే కరువైపోయాయి. ఆధాత్మిక శ్రేష్ఠగతులగుండా సాగిపోతూ, ఈశ్వరీయ దివ్యద్వారంలో ప్రవేశించి సాక్షాత్కారం పొందేవరకుగల సహజ దశలో లయమైపోయే దారిలో, ఈ 13 గ్రంథులు 13 మజిలీలుగా నాకు తలపిస్తున్నాయి. ముగింపుగా నా లేఖిని, దీనిని కూడా వ్రాసి తన సౌభాగ్యాన్ని దేదీప్యమానం గావించుకొనాలని అభిలషిస్తోంది.

**అనుభవం ఇప్పుడు, ఇంతవరకు చెప్పనిది ఏదో చెప్పగోరుతున్నది.**

**రచన, ఇంతవరకు తెలియకున్న ఆత్మదర్శనం ఏదో రచింపగోరుతున్నది.**

# ప్రథమ గ్రంథి

సహజమార్గ సాధన బ్రహ్మవిద్యకు ఉపనామం అని బాబూజీ చెప్పినది నాకు అనుభవ పూర్వకంగా తెలిసింది. బ్రహ్మవిద్య యొక్క అభ్యాసం ఆరంభిస్తూనే మన ధ్యాన లక్ష్యం అనగా ఈశ్వరప్రాప్తి కొరకు జాగృతం కాగలిగితేనే, నిజమైన బ్రహ్మవిద్య అవుతుంది. సహజమార్గ సాధనలో శ్రీ బాబూజీ మహరాజ్ సంకల్పశక్తి ద్వారా హృదయంలోకి ప్రవహించే నిరంతర దివ్యధార మనలో నిద్రాణమై ఉన్న దివ్య చేతనం అనగా దైవ సామీప్యత యొక్క జ్ఞాపకాన్ని (స్మృతిని) తట్టి మేల్కొలుపుతుంది. మన ధ్యానంలో ఆ ఈశ్వరీయ ధార, సాధన ప్రారంభించిన తొలి ప్రయత్నం (సిట్టింగ్) నుంచే మన హృదయంలో ఈశ్వరుడు ఉన్నాడని, 'వారు' మనవారేనని, మనల్ని 'వారు' పవిత్రం చేస్తున్నారనే భావంతో చైతన్యపరుస్తుంది. ధ్యానంలో నిమగ్నమై ఉండే ఈ భావం, మొదటి రోజు నుంచే మన అంతరంగాన్ని దైవంతో యోగం కలిగించి, నింపే సాధనంగా తయారవుతుంది. మనలో ఆంతరిక సత్సంగం ఉంటుందని శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పారు. అనగా ఆంతరికంలో సత్ (ఈశ్వరుని) యొక్క సాంగత్యం కలిగి ఉండే అభ్యాసమన్నమాట. ధ్యానంలో దివ్యధార ప్రవాహంతోపాటు, ఆంతరికంలోని భౌతికత కరిగిపోసాగుతుందని, శ్రీ బాబూజీ మహరాజ్ కృప మరియు శక్తితో మునిగి ఉన్న దివ్యగతుల ధనాగారం, అనగా గ్రంథుల బంధాలు విడిపోసాగుతాయని నేను గ్రహించాను. బహుశా దీని కోసమే, ఈ పుస్తకం వ్రాసే సందర్భంలో నా లేఖిని నా ముందు వ్యాపించి ఉన్న ప్రథమ గ్రంథిలో ప్రవేశించే దృశ్యాన్ని వ్రాయటానికి సిద్ధమవుతున్నదని అనిపిస్తోంది. ఎందుకంటే, ఈ గ్రంథుల యొక్క మర్మాన్ని విశదీకరించటానికి బాబూజీ (మాలిక్) ప్రవహింపజేస్తున్న శక్తితోనే ఈ పుస్తకం వ్రాయటం జరుగుతున్నది.

ధ్యానంలో మునిగి ఉన్న హృదయం యొక్క ఆలోచనా రూపమైన చిక్కులు పరిష్కారమైపోతూ ఉంటే, సహజమార్గ సాధనలో ఈశ్వరప్రాప్తి అను లక్ష్యం ఉండటం వలన ఆలోచనల్లోపడి ఉన్న ముడతలు కూడా శుభ్రపడుతూ ఉంటాయి. హృదయంలో ప్రియతముడైన ఈశ్వరునితో యోగం కలిగి, ఆ హృదయం భక్తిరసం యొక్క దివ్య పవిత్రతా ప్రసారాన్ని పొందుతూ ఉంటుంది. ప్రథమగ్రంథి నిర్మూలనలో పొందిన భక్తిమయస్థితుల అనుభవాన్ని ఏమని వర్ణించగలను? దీనిని ఒక భక్తి నిలయంగా చెప్పవచ్చు. హృదయం వేగంగా శుభ్రపడుతున్నకొద్దీ, ఆలోచనలు కూడా అంత వేగంగాను నిర్మలమవుతూ ఉంటాయి. ఆలోచనల నిర్మలత్వం, ప్రవర్తనలో పవిత్రత నెలకొల్పుతుంది. ఆచరణ యొక్క పవిత్రతయే హృదయంలో సోదరభావాన్ని జనింపజేస్తుంది. శ్రీ బాబూజీ మహరాజ్ నుంచి గ్రహించబడిన ప్రాణశక్తి సహోదర భావానికి ప్రాణం పోస్తుంది. భక్తిలో లీనమై ఉన్న దశ మూలంగా, శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పినమాట సహోదరత్వం అనేది సహజమార్గ సాధనకు ప్రాణం అన్నదానిని ఈ గ్రంథి చరితార్థం చేస్తుంది. వాస్తవంగా సాధన అనేది ఈశ్వరప్రాప్తి కొరకే అవుతుంది, అందుకోసమై ఉండాలి కూడా. అప్పుడు ఒకే ఒక్క పరమాత్మ యొక్క అంశలైన ఆత్మలు సమస్తమూ తనవే అను భావం కలుగుతూ ఉంటుంది.

మన ఎదుట వ్యాపించిన ప్రథమ గ్రంథి యొక్క వివరణను మళ్ళీ మళ్ళీ తెలియజేసే దశ, హృదయంలో లక్ష్యంపట్ల అత్యంత స్థిరత్వం కలిగిస్తుంది. బాబూజీ ద్వారా హృదయంలో నిరంతరం కలిగే దివ్యధారా ప్రవాహం, ఆత్మిక దశల అనుభూతులను అంతరంగంలో స్వచ్ఛపరుస్తూ ఉంటుంది. భగవంతుడు అందరిలోనూ

వ్యాపించి ఉన్నవాడు కనుక, అందరూ ఒక్కటేనన్న ఐక్యతాభావం అనగా సహోదరత్వం స్వతఃసిద్ధంగానే ఉత్పన్నమవుతుంది. సాధన చేస్తున్నకొద్దీ 'సహోదరత్వం' నుండి 'త్వం' కూడా తొలగిపోతుంది. అప్పుడింక సోదరభావం యొక్క అనుభూతియే నిలిచిపోతుంది.

ఈ పుస్తకం వ్రాస్తున్న సందర్భంలోనే నాకు ఈ రహస్యం తెలిసింది. అది ఏమిటంటే, సహజమార్గ సాధన ద్వారా భక్తిలో మునుగుతూనే, శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క అన్వేషణా రూపమైన ప్రథమ గ్రంథి యొక్క స్పష్టత వ్యాపించి ఉండటంలోనే మనం అడుగుపెడతాం. అనగా ఈ ప్రథమ గ్రంథిలో భక్తిరసం యొక్క రసానుభూతియే వ్యాప్తమై ఉంటుంది. ఇది ఎలాగో తెలుసా? ఎలా అంటే, జడత్వం చైతన్యానికి మధ్య ఏర్పడి ఉన్న గ్రంథి ఏమిటో, మొట్టమొదట మనం తెలుసుకోవాల్సి ఉంటుంది. హృదయంలో ఈశ్వరుడు (అనగా చైతన్యం) ఉన్నాడు, కాని ఆ విషయం మర్చిపోయి మనం జడత్వంతోనే ఉండిపోతాము. ఆ తర్వాత ప్రాపంచిక మాయలో మునిగిపోయి బయటపడే ఆలోచనయే లేకుండాపోతాము. ఇలా మర్చిపోవటం వల్లనే మనకు, దైవానికి మధ్య గ్రంథిగా ఏర్పడుతుంది. సాధనలో నేను మరపుస్థితిని పొందిన తర్వాతనే బాబూజీ "నీ కొరకు ఇప్పుడు ఆధ్యాత్మిక ద్వారం తెరచుకుంది" అని వ్రాశారు. దీనిలో ఉన్న యదార్థం ఏమిటంటే, దైవంపట్ల ప్రేమతో సర్వదా లయలీనమై ఉండటమే ఈ మరపు స్థితిని కలిగిస్తుంది. జడత్వం జీవునిపై అనగా మానవునిపై కృత్రిమ ఆవరణయే అయినప్పటికీ, అంతరంగంలో పొందిన ఈశ్వరీయ ధారా ప్రవాహం హృదయంలో దివ్య చైతన్యాన్ని జాగృతం చేసినపుడు, భక్తి భావాన్ని దృఢతరం చేసినప్పుడు, ఈ కృత్రిమ ఆవరణం లేదా గ్రంథి యొక్క దశ సహజంగా తెలిసిపోతుంది. మనం విగ్రహారాధనతో సాధన ప్రారంభించినట్లయితే చివరివరకు విగ్రహాన్నే పూజిస్తూ ఉంటాము కాని అందులో దైవం ఉన్నాడనే భావం పొందలేము. ఈ లోపం వల్లనే దేవాలయంలో 24 గంటలూ పూజచేసే వారిని పూజారి అంటామే కాని భక్తుడు అనలేము. అతడు విగ్రహాలలో భగవంతుని ఉనికిని చూడనేలేదు కనుక భగవత్ దర్శనం పొందాలనే తపన కూడా అతనిలో కలుగదు. నేను స్వయంగా మరొకటి కూడా తెలుసుకోగలిగాను. అది ఏమిటంటే, స్వచ్ఛమైన భక్తితో, హృదయంలో ఈశ్వరప్రేమతో యోగం చెందకుండా గ్రంథుల సంకీర్ణం తొలగిపోయి, వాటిలో వ్యాప్తమై ఉన్న దైవిక దశలలోకి తొంగి చూడటం కూడా అసంభవమే. మరొక ముఖ్య విషయం ఏమిటంటే, భక్తిమయమైన దశల ఆనందంలో మునక వేయించటానికి ఈ దైవీయ గ్రంథులను శ్రీ బాబూజీ మహరాజ్ అన్వేషించారు. అంతేకాకుండా అభ్యాసీ యొక్క అల్పజీవితకాలంలోనే అతడిని అంతిమం (అల్టిమేట్) వరకు చేర్చటానికే ఇలా చేశారు. ఎలా అంటే, అహంను 16 వలయాలలో బంధించి, వాటిని తమ అమోఘమైన ఇచ్ఛాశక్తితో తెగవేసి, తమ పర్యవేక్షణలో వ్యాపించి ఉన్న ఈ దివ్య దశలను అభ్యాసీ యొక్క సంపూర్ణ అస్తిత్వంలో ప్రవేశపెట్టి, అతని జీవితాన్ని ధన్యంచేయాలని సంకల్పించారు బాబూజీ. **ఆధ్యాత్మిక మార్గంలో పయనించే వారికి భక్తి, లక్ష్యం మరియు కోరిక (తపన) అనేవి తప్పనిసరి.** ఆ తర్వాత శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క అనంత శక్తిపై ఆధిపత్యం పొందే అద్భుతం, 'వారు' మనల్ని ఏ విధంగా మలుస్తారు అనే విషయాలు –గ్రంథుల నిర్మూలన ద్వారానే తెలుస్తుంది. భక్తి ద్వారా గ్రంథులు విడివడిపోతాయి. ప్రేమలో మునిగిన హృదయం లయలీనమవుతూ పొందే తపన, ప్రియుని ఉద్వేగంతో పిలుస్తుంది. అందుకు ప్రతిగా ఆ 'ప్రియుడు' (ఈశ్వరుడు) అభ్యాసీ హృదయంలో ప్రవేశించటం మొదలుపెట్టాడు. ఈ ప్రథమ

గ్రంథి వ్యాప్తి దశలో, నా బాబూజీ నన్ను ఈశ్వరుని విరాట్ యాత్ర అనగా హృదయ మండల యాత్రను సంపన్నం చేస్తూ ఉండగానే, నా ఈ తపనతో కూడిన పిలుపు వినగలిగినట్లు నాకు అనుభవమైంది. అప్పటి ఆ దశను నా మాలిక్, బాబూజీ ఇప్పుడు నా ఎదుట ప్రదర్శించి, హృదయ మండలంలో సుడి తిరుగుతున్న నా హృదయ తాపం, 'వారి'నే పిలిచినట్లుగా నాకు ఇప్పుడు అనుభవింపజేయటం ద్వారానే, నాచేత ఈ గ్రంథుల సంపూర్ణ వర్ణన వ్రాయించదలచినట్లుగా అనిపిస్తుంది.

ఈ ప్రథమ గ్రంథి స్థితిని చూశాక దీనిని 'గ్రంథి' అని అనాలా లేదా, ప్రేమతో 'ఈశ్వరీయ హృదయం' అనాలా అనే ఆలోచన కలుగుతోంది. ప్రతి గ్రంథిని గూర్చి స్పష్టంగా ముమ్ముందు వ్రాయటానికి నాకు దివ్యకాంతిలో ప్రకాశవంతమైన మార్గం లభించగలదని భావిస్తున్నాను. ఆధ్యాత్మిక క్షేత్రంలో ఈ గ్రంథుల నూతన దివ్య ఆవిష్కరణ చేసి, వాటి సహజత్వాన్ని మనకు అనుభవింపజేయటం ద్వారా శ్రీ బాబూజీ మహరాజ్ ఈ దివ్య ఈశ్వరీయ దశలను తమ గుప్పెట్లో పెట్టుకున్నారా అని అనిపిస్తుంది. నేను నా అభ్యాస కాలంలో తెలుసుకున్నది ఏమిటంటే, **ఈ దివ్యగతులను అభ్యాసీ యొక్క పూర్తి అస్తిత్వంలో ప్రవేశపెట్టి అతనికి సత్యపథ్ అనుగ్రహింపజేయగల అద్భుత శక్తి ఒక దివ్య అద్భుతమేనని అనిపించింది.** ఇంకా మనల్ని అనంతంలోను, భూమా యొక్క దివ్య వైభవంలోను ప్రవేశపెట్టటం ద్వారా భూమా అనగా ఆదిశక్తిపైన తమ యాజమాన్యాన్ని మనకు ప్రత్యక్షం చేస్తున్నట్లు ఉంది. **మానవమాత్రులకు దివ్య సౌభాగ్యం సమకూర్చటానికి తమ అవిశ్రాంత పరిశ్రమ ద్వారా దివ్యప్రేమ స్రవంతిని ప్రవహింపజేయగల వారెవ్వరూ భూమిపై ఇంతవరకు సంచరించి ఉండలేదు.** ఈ యుగానికి దివ్య మహత్తును ప్రసాదించటంతోపాటు **శ్రీరామచంద్ర మిషన్‌కు చెందిన సహజమార్గ పద్ధతికి విశిష్టత కలిగించటానికి, ఇప్పుడు ఎవరైనా సరే తమ నుంచి ప్రాణాహుతి శక్తి యొక్క ఆశ్రయం పొందవచ్చు అని, 'వారు' మానవమాత్రులకు తమ దివ్య సంకల్పం యొక్క ప్రేమార్ద్రతను కూడా అందిస్తున్నారు.** నిరంతర స్మరణలో నిమగ్నమై ఉన్న అభ్యాసుల అహంను అంతరింపజేసి, ఇప్పుడు అనంతం (అల్టిమేట్) వరకు తీసుకుని వెళ్ళటానికి పరమ ఆదిశక్తి యొక్క ప్రతిరూపమైన శ్రీ బాబూజీ మహరాజ్, సమర్థ సద్గురు లాలాజీ సాహెబ్ యొక్క దివ్య పుత్రుని రూపంలో ధరాతలం మీదకు దిగివచ్చారు. 'వారు' సమస్త దివ్యగతులను తమ పర్యవేక్షణలో ఉంచుకొని, క్రమంగా ఒక్కొక్క గ్రంథిలో వాటిని ఐక్యంచేసి మనకు సహజత్వాన్ని అనుగ్రహించారు. **ఇప్పుడు అందరికీ అంతిమసత్యం యొక్క ద్వారం తెరవబడిందని 'వారి' దివ్యాన్వేషణ మనకు తెలియజేసింది.** ఈ అంతిమసత్యం గురించి వివరం చెప్పటానికి ఆదికాలం నుంచి నేటివరకు ఆధ్యాత్మిక సాహిత్యం నోరు విప్పలేకపోయింది. ఇప్పుడు మనం ఆశ్చర్యపడాల్సిన విషయం చూడండి. ఒక వంక మానవుని అహంను 16 వలయాలలో బంధించి, వాటిని నిర్మూలించగల అత్యంత సామర్థ్యం తమకు ఉన్నట్లుగా 'వారు' మనకు తెలియజేస్తున్నట్లు ఉంది. మరొకవంక వెల్లడవుతున్న దివ్య రహస్యం ఏమిటంటే, హృదయ మండలం, హిరణ్యగర్భ దేశం వరకు గల ప్రస్తావన ఆధ్యాత్మిక సాహిత్యంలో కనిపిస్తుంది. కాని నేను వాస్తవంగా భూమా యొక్క వైభవక్షేత్రంగా గుర్తించినటువంటిది, శ్రీ బాబూజీ మహరాజ్ తమ "రాజయోగ ప్రభావం" పుస్తకంలో ప్రప్రథమంగా వివరించినది అయిన కేంద్ర మండలం (సెంట్రల్ రీజియన్) గురించిన వర్ణన ఎక్కడా లేదు. **'వారి' యొక్క దివ్యాన్వేషణ ద్వారా బాబూజీ, భూమా యొక్క గోపాలుడే అని భూమాయే స్వయంగా ప్రకటించినట్లయ్యింది.** భౌతికత్వం యొక్క ఛాయ ఎప్పుడూ అంటకుండా దూరంగా పోవటమే ప్రథమ గ్రంథి దశ యొక్క సారాంశమవుతుంది.

# రెండవ గ్రంథి

శ్రీ బాబూజీ మహరాజ్ ప్రతి గ్రంథి విషయంలోను కలిగించిన జ్ఞాన చైతన్యాల వర్ణన యొక్క దశల అనుభవసారమే ఇపుడు వివరించబోతున్నాను. ఈ విధంగా వివరించాలనే కోరిక కూడా దైవేచ్ఛయే. ఈ వర్ణనను వ్రాయించేది కూడా శ్రీ బాబూజీయే అని నాకు తెలుసు. ఎందుకు అంటే, బాబూజీ చెప్పినదాన్నిబట్టి, 'వారు' నాకు వ్రాసిన ఉత్తరాలనుబట్టి ఇది స్పష్టమవుతుంది. దీనిని మీకు 'వారి' మాటల్లో ప్రత్యక్షం చేస్తున్నాను: "బిటియా! రామచంద్ర ఏదో చెప్పి వెళ్ళాడు, అర్థం అయీ కాకుండా ఉంది–అనే అపవాదు ప్రజల నుంచి రాకుండా ఉండే విధంగా నీవు వ్రాయటానికి నేను కల్పించిన ఈ అవకాశం ద్వారా ప్రతి మండలం విషయంలోను, ప్రతి బిందువు (పాయింట్), ప్రతి సంఘటన యొక్క సూక్ష్మత్వ వివరణను నీ ప్రయోగానుభవపూర్వకంగా వ్రాయాలి. నేను నిన్ను తీర్చిదిద్దిన విధం, నీలో కలిగించిన స్థితులు కూడా జనులకు యదార్థమనిపించే విధంగా నీవు వివరంగా వ్రాయాలి. దీని ద్వారా నేను వ్రాసినది, చెప్పినది ఏదైతే ఉన్నదో, వానిలోని సూక్ష్మాతి సూక్ష్మ రహస్యం కూడా అందరి ప్రయోజనార్థం స్పష్టం కావాలి."

నిజానికి 'వారి' సంకల్పం మూలంగానే ఆదిశక్తి యొక్క కొంత రహస్యాన్ని వెల్లడి చేయటానికి అవసరమైన శక్తి సామర్థ్యాలు నా లేఖినికి కలిగాయి. లేఖినిని చలింపచేసేది వారే! ఆదిశక్తి యొక్క రహస్యాలను ఉజ్వలంగా వ్యాపింపచేసేది వారే! తన సమక్షంలో బాబూజీ చిరునగవు చిందిస్తూ కూర్చున్నట్లుగా ఉన్న ఆ దృశ్యంలోనే మునిగి తన్మయత్వంలో ఆ లేఖిని వెల్లడి చేస్తున్న ఆ ఆదిసత్యం యొక్క దృశ్యాన్ని ఏమని వర్ణించగలను! ప్రతి దశ, ప్రతి బిందువు, ప్రతి మండలం (రీజియన్) కూడా తమ దైవీయ రహస్యాలను వెల్లడి చేయునట్లుగా 'వారు' అవకాశం కలిగించారు. అందరి మేలు కోరి దివ్యమే స్వయంగా తన రహస్యాన్ని వెల్లడి చేయగోరుతున్నదా అని అనిపిస్తోంది. ఈ సందర్భంలో కాలం, కలం రెండూ కూడా తమ అదృష్టాన్ని ధన్యం చేసుకోవటంలో లీనమైపోయాయి. బాబూజీ తమ "అనంత కీ ఓర్" (అనంతం వైపు) అనే పుస్తకంలో వ్రాసిన గ్రంథుల వర్ణన ప్రత్యక్షంగా ముందు ఉండగా లేఖిని వ్రాయకుండా ఎలా నిలిచి ఉండగలదు! ఇప్పుడింక 'అంతిమ సత్యం' (భూమా) తన రహస్యాలను దాచుకోలేకపోతున్నదని అనిపిస్తుంది.

ఇప్పుడు బాబూజీ చెప్పిన విధంగా రెండవ గ్రంథి తన పవిత్ర చైతన్యం యొక్క రహస్యాన్ని ఎలా వివరిస్తుందో చూద్దాం. నా అనుభవం దృష్ట్యా, ప్రతి గ్రంథిలో ప్రవేశించగానే, ప్రతి క్షేత్రం యొక్క చైతన్యం లేదా జ్ఞానం ముందుగా మనకు తారసిల్లుతుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క సంకల్పం మూలంగానే ప్రతి స్థానం యొక్క దశకు సంబంధించిన జ్ఞానం దానంతటదే మనలో కలుగుతున్నట్లుగా నేను తెలుసుకుంటున్నాను. ఆ దశ యొక్క అనుభవమే **'సారూప్యత'** అనే మాటకు అర్థం అని నాకు అనిపించింది. ఎందుకంటే, దానివల్లనే అక్కడ నెలకొని ఉన్న స్థితి, దాని యొక్క శక్తిని గురించిన గ్రహింపు మనకు కలుగుతుంది. దీనినే నేను శ్రీ బాబూజీ మహరాజ్‌కి నా ఉత్తరాలలో "ఈ దశ నా స్వరూపంలాగానే ఉన్నట్లు

అనిపిస్తోంది" అని వ్రాశాను. అలా నేను వ్రాసిన మాటల అర్థం ఇప్పుడు ఈ గ్రంథుల స్థితిని గూర్చి వ్రాస్తున్నప్పుడు నాకు స్ఫురించింది.

**ప్రతి క్షేత్రం యొక్క సారూప్యతా దశను పొందినప్పుడు కలిగిన అనుభూతిలో అక్కడి జ్ఞానం క్రమంగా లయమైపోతుంది. ఇదే సహజమార్గం యొక్క శక్తి వైశిష్ట్యం.** ప్రతి క్షేత్రంయొక్క దశ తన పరిపక్వ స్థితిని పొందాల్సి ఉంటుంది. కనుక ప్రతి దశలోనూ మన లయావస్థ అవుతూ ఉంటుందని శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పిన మాటల ఆంతర్యం నాకు ఇప్పుడు అర్థమైంది. అనగా **ప్రతి దశతోపాటుగానే మనకు ప్రతి స్థానం యొక్క శక్తి కూడా సంప్రాప్తమవుతూ ఉంటేనే పరిపూర్ణత సిద్ధించినట్లు అవుతుంది. "బాబూజీ! మీరు తమ బిడ్డను ప్రేమ సాగరంలో ఎంతో గాఢంగా లయంచేసి తీసుకు వెళ్ళడం మూలంగానే కదా అందరికి మేలు చేకూరేటట్లు ఈ వర్ణన వ్రాయటం సులభసాధ్యమైంది" అని భావించి, నా శిరస్సు 'వారి' దివ్య చరణాలపై వ్రాలిపోయింది.** ఇంతటితో ఆగక మరొక శుభ సమయాన ఆ క్షేత్రంలో **"సాయుజ్యత"** దశను పొంది మనం ఐక్యమైపోతాం. ఆ తర్వాత దీనికి ముందు ఉన్న దశ లేదా గ్రంథి యొక్క స్పష్టమైన రూపం మన ముందు కళ్ళకు కట్టినట్లయి దానిలో ప్రవేశిస్తాం.

సోదరులారా! అందుకనే ఆధ్యాత్మిక విద్యాక్షేత్రంలో ప్రవేశించటానికిగాని, ప్రయాణించటానికిగాని భక్తి ప్రేమల అండ, ఆసరా అవుతాయని నేను గ్రహించాను. ఆ తర్వాత **ప్రతి ఒక్క దశలోనూ లయావస్థను పొంది, ప్రతి మండలం, ప్రతి క్షేత్రం యొక్క లోతును తాకాలి అంటే దివ్యమూర్తి శ్రీ బాబూజీ మహరాజ్‌లో లయమై ఉండటంవల్లనే అది మనకు సులభ సాధ్యమవుతుంది.** ఈ రెండవ గ్రంథి క్షేత్రంలో భక్తి మరియు తేలికదనం (సూక్ష్మత్వం) విశేషించి ఉండటమే అద్వితీయమైన విషయం. ఇక్కడ మన సూక్ష్మత్వం యొక్క అనుభూతికి చెందిన భావం కూడా బరువేనని అనిపిస్తుంది. ఎందుకంటే, ఆకాశతత్వంలో వ్యాపకత్వం ఉంది, కాని ఆలోచన అనేది దానికంటే భారమైనది కావటంచేత అది అక్కడ నిలబడలేదు. దీనిని గురించి **నాకు బాబూజీ ఇలా వ్రాశారు: "నీకు తేలికదనం అనే భావం కూడా ఎందుకు బరువని అనిపిస్తుందంటే, నీలో లయమైపోయిన స్థితిని గురించి నీవు యోచించ తలపెట్టినప్పుడు, స్వచ్ఛం, సరళం మరియు సహజ దశ మీద ఆలోచన అనేది సహజదశ కంటే భారమైనది కావటంవలన, వత్తిడి లేదా బరువు మోపడం అవుతుంది" అని.**

"ప్రతి అణువణువునా ఆలోచనకు అతీతమైన ఈశ్వరీయ దశ వ్యాపించినట్లు ఉంది" అని నేను బాబూజీకి వ్రాసినట్లు జ్ఞాపకం ఉంది. అందుకనే ఆలోచనలకు అక్కడ స్థానం లేదు. ఇప్పుడింక దీనిలో విహరించటం విరమించి మూడవ గ్రంథిలోకి ప్రవేశించటం జరుగుతుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య పరిశోధన జరుగకపోయినట్లయితే, ఆధ్యాత్మిక క్షేత్రంలో మానవుల హితార్థం ఈ దివ్య గ్రంథుల మర్మం ఎన్నటికి వెలుగు చూసేదికాదు.

# మూడవ గ్రంథి

భక్తి అనేది లేకపోతే ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశం జరగదనే నానుడి ఉంది. ఈ మూడవ గ్రంథి విషయంలో పై నానుడి మనకు యదార్థమనిపిస్తుంది. **శ్రీ బాబూజీ మహారాజ్ సహాయం, హృదయంలో భక్తి, అభ్యాసాన్ని వేగవంతం చేస్తుంది.** మన అభ్యాసులపట్ల 'వారి' అపార కృప, అవిరళ ప్రేమ వృష్టి (వర్షం) మన హృదయాన్ని మరీ మరీ ముంచి, భక్తిరసంతో తడిపి ముద్ద చేస్తాయి. దానితో హృదయంలో భక్తి భావావేశం పెల్లుబుకుతుంది. నా అనుభవం ఇప్పుడు వ్రాయకుండా ఉండనివ్వటం లేదు. 'వారి' కృప మానవుల ఆత్మోద్ధరణ కొరకై హృదయంలో దివ్యధారా ప్రవాహంతోపాటుగానే భక్తి ధారతో కూడా ముంచెత్తడం ఎంత ఆశ్చర్యమో కదా! ఇంతేకాక 'వారి' దివ్య ప్రేమ- హృదయాలు భక్తిమయం కావటానికి వాటికి గ్రహణ శక్తిని కూడా ప్రసాదిస్తోంది. ఇప్పుడింక మన అభ్యాసానికి కావలసింది ఏముంటుంది? చేయవలసిందల్లా సంకల్పంతో మన ధ్యానాన్ని హృదయంలో యోగింపచేయడం ద్వారా మన ఆలోచనలోను, ధ్యానంలోను మన ఆధ్యాత్మిక ప్రగతికి అవరోధంగా నిలిచేవన్నీ 'వారి' ప్రాణాహుతి శక్తితో కరిగి, తొలగిపోతూ ఉంటాయి. అప్పుడింక మన హృదయంలో దివ్య ప్రేమ సమకూరుతూ ఉంటుంది.

"ఆలోచనలు ఆత్మకు దగ్గర అవుతూ దాని నుంచే శక్తిని పొందుతాయి" అని శ్రీ బాబూజీ మహారాజ్ చెప్పారు. నిర్మలమైన ఆలోచనలు, ధ్యానంలో తన్మయత్వం చెందటం ద్వారా మన అంతరంగంలో అది దృఢపడుతుంది. అంతేకాకుండా అప్పటి నుంచి మన సంకల్ప శక్తి బలపడుతూ ఉంటుంది. ఆలోచనా శక్తి మన ధ్యానానికి, హృదయంలో ఉన్న ఈశ్వరుని సామీప్యత యొక్క నులివెచ్చదనాన్ని నిరంతరం అందిస్తూ ఉంటుంది. వాస్తవానికి ప్రతి గ్రంథి ఈశ్వరీయగతుల భాండాగారం (కోశం) అంటే అబద్ధం కాదు. దాని దశలో వ్యాప్తి చెందిన మన ధ్యానం, ఈశ్వరీయ ఆనందంలో తలమునకలై ఉంటూ, దానిలో లయావస్థను కూడా పొందుతుంది. ఈ విధంగా మూడవ గ్రంథి తొలగిపోవటం ద్వారా మన హృదయం భక్తితో తన్మయమైపోతుంది. వాస్తవానికి ఇక్కడ భక్తిరస సాగరం వ్యాపించటం వలన అభ్యాసీలో నిరంతర స్మరణ స్వయంగా కొనసాగుతుంది.

ఎప్పుడైనా జ్ఞాపకం రావటం జరిగితే ధ్యానంలో ఈశ్వరుడే నెలకొంటూ ఉన్నాడు. ఎటువంటి దివ్య సౌందర్య సందర్శనం నాకు కలుగుతుందో చూడండి -ఈ దివ్యగతిలో నన్ను తీసుకుని పోతున్న నా బాబూజీ మహారాజ్ యొక్క విరాట్ హృదయంలోనే నేను ఈ దృశ్యం చూస్తున్నానని అనిపించింది. ఇదే భావం నిరంతరం కొనసాగుతూ ఉంది. అందువల్లనే నేను గతంలో బాబూజీకి "నేను ఈ దశలో లయమైపోయాను. అంతేకాదు, నేను శాశ్వతంగా తమలోనే లయమైపోయాను" అంటూ లేఖ వ్రాశాను. ఈ స్థితిని నెమరు వేసుకుంటే కబీర్ మాటల్లో "గురువు, గోవిందుడు ఎదుట నిలిచి ఉంటే ఎవరికి వందనమాచరించాలి" అను దానిలో ఎంతటి సత్యం, అర్థం దాగి ఉన్నాయో తెలుస్తుంది. ఈ స్థితిలో కలిగే మరొక సహజ పరిణామం ఏమిటంటే, మాటిమాటికీ దైవం ఉన్నాడన్న భావాన్ని జ్ఞాపకం నుంచి తొలగించివేయాలని ప్రయత్నించినప్పటికీ స్వతస్సిద్ధంగానే ఈశ్వర ప్రాప్తి మన పరమ లక్ష్యంగా తయారై

పోయింది. దైవంపట్ల ప్రేమ ఏర్పడిపోయింది. అప్పటి నుండే నా కలం బాబూజీకి వ్రాసిన ఉత్తరాలలో "నా జీవన సర్వస్వం" అను శబ్దం ప్రయోగించింది. ఇంకా వ్రాయటానికి నా కలం ఎందుకోగాని ముందుకుసాగక నిబ్బరంగా ఉంటోంది. ఎందుకంటే, పవిత్ర లక్ష్యప్రాప్తి కొరకు క్రమంగా దానిని పొందాలనే దాని తపన మరింతగా తపించిపోతోంది. ఈ విధంగా ఆత్మీయ ప్రేమ పరమాత్మను స్పర్శిస్తుంది. మన బాబూజీ ఇప్పుడు ఆత్మ ద్వారాన్ని తట్టి మన ఆత్మక్షేత్రంలో ఆత్మయే విహరిస్తున్నదా అన్నట్లు మనలో చైతన్యం కలిగిస్తారు.

మన పవిత్రమైన మనస్సు సరళత్వంలో స్నానమాచరించి భార రహిత స్థితిని (తేలికదనం) పొందటం వలన మూడవ గ్రంథి యొక్క క్షేత్రంలో మనకు సరళత్వం, సామ్యతగల దశ కలిగి మనం గాలిలో తేలిపోతున్నామా అనే అనుభూతిని పొందుతాము. అయినప్పటికీ నేను దీనిలో తేలుతూ, ఈదుతూ అసంఖ్యాకమైన బిందువులు ఉన్నట్లు తెలుసుకున్నాను. కాని **మన సహజమార్గ సాధనలో ప్రవహించు శ్రీ బాబూజీ మహరాజ్ దివ్యశక్తి, ప్రతిక్షేత్రం యొక్క ముఖ్య బిందువును చైతన్యపరచి అక్కడి స్థితిని నిర్మలం చేస్తుంది.** దానివలన అసంఖ్యాకమైన గ్రంథుల సంబంధం ముఖ్య బిందువు ద్వారానే అనుభవానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఈ ప్రకారంగా లయావస్థలో ముంచి ఉంచి బాబూజీ మహరాజ్ మనల్ని ప్రతిబిందువు యొక్క యాత్రను అనుభవింపచేస్తూ తీసుకువెళ్ళతారు. దానితో మన అంతరంగంలో ప్రతి బిందువు యొక్క దశకు చెందిన జ్ఞానం అంతర్లీనమై ఉంటుంది. 'వారి' సంకల్పశక్తి వల్లనే మనలో ఈ విధంగా ప్రతి గ్రంథి యొక్క ప్రతి బిందువు దశలోనూ నిర్మలత (స్వచ్ఛత) చేకూరి, మనకు దాని అనుభూతి కూడా కలుగుతుంది. మళ్ళీ ఇప్పుడు 50 సంవత్సరాల అనంతరం 'వారు' యాత్ర చేయించిన ప్రతి బిందువు, ప్రతి గ్రంథి యొక్క క్షేత్రం, ప్రతి మండలం యొక్క స్థితి, నా ఎదుట ప్రత్యక్షంగా వ్యాపించి ఉండటం మూలంగా ఈ పుస్తకాలలో పరిపూర్ణంగా వ్రాయటంలో సఫలీకృతురాల నయ్యాను. ఇది ఆత్మ యొక్క క్షేత్రం కావటం మూలంగా ఇక్కడ, లోన-బయట ఒకే స్థితి ఉన్నట్లు అనిపిస్తోంది. ఈ సందర్భానికి తగినట్లుగానే ఎవరో ఒక భక్తుడు వ్రాసిన పంక్తి నా ముందు ప్రత్యక్షమైంది. "బెల్లం కంటే తీయనైనవాడు భగవంతుడు, బయట లోన ఒకటేయైనవాడు." ఇంకా చెప్పాలంటే, ఇక్కడి క్షేత్రమంతా ఆత్మ ప్రకాశంతోనే వెలుగొందుతున్నట్లు అనిపిస్తోంది. క్రమంగా ఈ క్షేత్రం యొక్క దశా వివరణ పూర్తిగా తెలిశాక బాబూజీ అభ్యాసీని ఈ వలయంలో లయం చేసివేస్తున్నట్లుగాను, నలుదిక్కులా దివ్య ప్రకాశంలో దశ విలీనమై దివ్యకాంతితో విలసిల్లుతున్నట్లుగాను అనిపిస్తుంది. చూస్తూ చూస్తూ ఉండగానే ఈ మూడవ గ్రంథి యొక్క స్థితి పూర్తిగా మనలో లీనమైపోతుంది. శ్రీ బాబూజీ మహరాజ్ తమ శక్తి సాయంతో అభ్యాసీని తరువాత అంతస్థులోకి ప్రవేశ పెడతారు. మనం ఇప్పుడింక నాల్గవ గ్రంథి వలయంలోకి ప్రవేశం పొందుతాము.

# నాల్గవ గ్రంథి

ఆత్మీయులారా! నేను వీటిని గ్రంథులని వ్రాయలా లేదా ఆదిశక్తి యొక్క చిన్న కేంద్రాలని వ్రాయలా? చెప్పండి. నేను శ్రీ బాబూజీ మహరాజ్‌కు నా ఆత్మిక దశల గురించి వ్రాస్తూ ఉన్నప్పుడు, ప్రతి దశ దాటిన తర్వాత దానిని గురించి, “ఈ దశ నా స్వరూపంగా అయిపోయింది” అని వ్రాశాను. దానికి కారణం నన్ను చూసినా, దశను చూసినా ఏమీ తేడా లేకపోవటమే. ఇప్పుడు నా బాబూజీ తమ దివ్యాన్వేషణ ఫలితంగా కనుగొన్న 13 గ్రంథుల గురించి వ్రాసే ప్రయత్నంలో తప్పనిసరిగా వ్రాయాలనుకుంటున్నది ఏమిటంటే, ప్రతి దశ యొక్క సారూప్యత అంటే, ఆ క్షేత్రం లేదా కేంద్రం యొక్క దశమీద, దాని శక్తిమీద ఆధిపత్యం పొందటమే అవుతుంది. ఇంకా చెప్పాలంటే, అందులో సాయుజ్యత (ఐక్యం) చెందటమే; అనగా ఆ వలయంలో లయమైపోవటమే. ఇలా అవుతూ అవుతూనే మన ప్రాణాలు బృహత్ ప్రాణంలో వ్యాపించిపోతూ (లయమైపోతూ) చివరకు మహత్ ప్రాణం (ఆది ప్రాణం)లో లయమైపోతాయి. ఇలా జరగటంవల్లనే, నేను ఏదైనా విషయం వ్రాయదలచుకున్నప్పుడు ఆ దశ నా ఎదుట కనిపిస్తూ ఉంటుంది. నా పుస్తకాల రచనా కాలంలో ఈ కారణంగానే యదార్థమని అనిపించింది. అభ్యాసులపట్ల శ్రీ బాబూజీ మహరాజ్ దివ్య ప్రేమకు సాటియైనది ఎన్నడైనా, ఏదైనా ఉండగలదా? ఎంత మాత్రమూ ఉండజాలదు. ఎందుకంటే, ఆధ్యాత్మిక గ్రంథాలు, వేద శాస్త్రాలు కూడా ఈ విషయంలో మౌనంగా ఉండిపోయాయి. కనుక ఇదివరలో ఇటువంటిది జరగలేదు, ఇంక ముందు జరగబోదు. ఎందుకో తెలుసా? ఎందుకంటే, **సమర్థ సద్గురు లాలాజీ సాహెబ్ ఆదిశక్తికి ప్రతిరూపంగా శ్రీ బాబూజీ మహరాజ్‌ను తమ తపఃఫలితంగా మానవుల ఆత్మోద్ధరణ కొరకు ఈ ధరణి పైకి తరలించుకువచ్చారు నికనుక, ఇటువంటి సంఘటన నభూతో నభవిష్యతి అనవలసి ఉంటుంది.**

గ్రంథులు లేదా ఆదిశక్తి యొక్క మజిలీ (నిలుపుదల)లో వ్యాపించి ఉన్న శక్తిని మరియు అక్కడి దివ్య వాతావరణంలో విలసిల్లుతున్న దశల తారతమ్యాన్ని సమస్త మానవాళి ప్రయోజనార్థం నా బాబూజీ నాకు ప్రదర్శించాలని అనుకుంటున్నట్లుగా ఇప్పుడు నాకు అనిపిస్తోంది. ఇప్పుడు నా ఎదుట విస్తరించి ఉన్న ఈ గ్రంథి వలయం యొక్క దశలో అగ్నిసెగలాగా దివ్యకాంతులు ఎగజిమ్మి, ఏకమైపోతూ ఒక ముద్దరూపంలో నాకు కనిపిస్తోంది. బహుశా అందుకే దీనిని శ్రీ బాబూజీ మహరాజ్ అగ్నితత్వం అని తెలిపారు. అది ఎలాగో తెలుసా? తెలుసుకోండి మరి. ఈ దివ్యకాంతిలో వేడి ఉండదు కనుక మనకు అది శాంతి నిస్తుంది. కాని సృష్టికార్యానికి సిద్ధమైన శక్తి పవిత్రమైనదీ, వేడి లేనిదే అయినప్పటికీ పనికి ఉపక్రమించినప్పుడు పోను పోను పదార్థం (ద్రవ్యం) జతకూడి ఉండటం వలన దానిలో ఉష్ణం జనించింది. అలాగే చిక్కు మెలికలు లేదా ముడులు (గ్రంథులు) కూడా ఏర్పడ్డాయి. అలా ఆ శక్తి విభజింపబడుతూ, స్థానాంతరం చెందుతూ ఉంటే ఆ గ్రంథులలోని పదార్థం ఘనీభవవించటంతో (గడ్డకట్టడంతో) పంచ భౌతిక తత్వాలుగా తయారైంది. తత్ఫలితంగా మానవ శరీరం అనగా పాంచభౌతికమయమైన శరీరం యొక్క ఉత్పత్తి జరిగింది. కాని దివ్య శక్తి యొక్క అపారమైన ప్రేమ మానవునికి వరప్రసాదంగా లభించింది. ఎలాగంటే, ఆ దివ్యశక్తి ప్రతి గ్రంథి అనగా చిక్కు మెలికలోనూ తనకు స్థావరం ఏర్పాటు చేసుకొంది.

ఈ అలౌకిక సత్యాన్ని బాబూజీ యొక్క దయామయ దృష్టికి చెందిన కాంతి ద్వారానే గ్రహించి, ఆ స్థితి యొక్క దృశ్యాన్ని ప్రత్యక్షంగా తిలకిస్తూ యథాతథంగా వ్రాయబూనుతున్నాను. అభ్యాసుల ఆత్మోన్నతి కొరకు బాబూజీ ఇప్పుడు నా ఎదుట ఈ స్థితిలో ప్రదర్శించిన మహత్తు మరియు జాగ్రత్తను ఇంతకుపూర్వం నేను గ్రహించలేకపోయాను. ఇప్పుడు అది తెలిశాక నా నేత్రాల్లో ఆనందాశ్రవులు పెల్లుబికాయి. నన్ను ప్రతి గ్రంథి యొక్క క్షేత్రంలోను, మండలంలోనూ యాత్ర చేయిస్తున్నప్పుడు దివ్యశక్తి యొక్క సురక్షిత స్థానం వైపు, అనగా దేనినైతే మానవుని ప్రతి మెలికలోనూ తాను ఉండటానికి ఆ దివ్యశక్తి భద్రపరచుకుందో దానివైపు, నా ధ్యాస, దృష్టిని యోగింపజేస్తూ వెళ్ళారు. దానివలన అభ్యాసీ యొక్క ధ్యానాన్ని దివ్యశక్తితో సఖ్యతను సమకూర్చుతూనే ఉన్నత స్థాయికి తీసుకుని వెళ్ళినట్లు అయింది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, సహజమార్గ విధానంలో మానవునికి ఈశ్వరప్రాప్తియే లక్ష్యంగా నిర్ణయించి, వారి కృపతోను మరియు శక్తితోను ఆదిశక్తి అయిన భూమా అనగా అంతిమం వరకు చేర్చాలనే దృఢ సంకల్పం మరియు మహత్తర కాంక్ష వారిది కావటమే అందుకు కారణం. అందువల్లనే 'వారి' కుమార్తె ఇప్పుడు 'వారి' (బాబూజీ) దివ్యకార్యం యొక్క కానుకతో ఈ ధరణిని శాశ్వతంగా అలరించటానికి 'వారి' కృపతో అధికారాన్ని పొందింది. ఈ విధంగా పుస్తక రచనా రూపంలో 'వారి' దివ్య గుణగణాలనే గానం చేస్తూ ఉండటానికి కారణం ఇదే.

నా బాబూజీ 50 సంవత్సరాలకు పూర్వం నాకు ఈ అగ్నితత్వం గురించిన జ్ఞానం ఎలా కలిగించారో వివరించ బోతున్నాను. సహజమార్గ సాధన ప్రారంభించిన తర్వాత బహుశా 7 నెలలకే ఒక రోజు రాత్రి షుమారు 12 లేక ఒంటి గంట సమయంలో నిద్రలో ఉండగా అకస్మాత్తుగా శ్రీ బాబూజీ మహరాజ్ తమ ప్రాణాహుతి ద్వారా నాలో ఒక (పాయింట్) బిందువును స్పర్శించినట్లు, అప్పుడు ఆ పాయింట్ వెంటనే విప్పారి అందులో నుంచి అగ్నిశిఖ వంటిది వెలువడినట్లు నాకు అనుభూతి కలిగింది. వెంటనే లేచి కూర్చోగానే, ఆ అగ్నిని ఎవరో నిరోధించివేసినట్లు అనిపించింది. వెంటనే డైరీలో ఈ విషయం వ్రాయకుండా నిలువలేకపోయింది నా మనస్సు. ఆ నిశిరాత్రి దీపపు వెలుగులో కూర్చుని నా జీవన సర్వస్వమైన బాబూజీకి ఈ పరిస్థితిని లేఖలో వ్రాసి పంపాను. 3, 4 రోజుల తర్వాత 'వారి' అత్యంత ప్రేమపూరితమైన ఉత్తరం– నా స్థితిని గురించి వారేమి వ్రాసి ఉంటారో అన్న కుతూహలానికి జవాబుతో ఉన్నది, నాకు అందింది. ఇందులో ఆశ్చర్యం ఏమిటంటే, నేను ఏ రోజు ఏ సమయంలో నా ఉత్తరం వ్రాశానో, అదే రోజున అదే సమయంలో 'వారు' వ్రాసిన జాబు అది కావటమే. 'వారు' వ్రాసిన జాబులో ఇలా ఉంది: "రాత్రి షుమారు పన్నెండు, పన్నెండున్నర గంటల సమయంలో నేను నీకు ప్రాణాహుతి ఇస్తూ ఉండగా ఒక్కసారిగా ఆ పాయింట్ తెరచుకొని అందులో నుంచి అగ్నిశిఖ వంటిది వెలువడింది. కనుక నీలో అగ్నితత్వం కలిగిన పాయింట్ తెరుచుకుందని తెలియజేస్తున్నాను. దైవేచ్ఛ ఉంటే నీ భక్తి మరియు లయావస్థ వలన నీలోని ప్రతి పాయింట్ ఇదే విధంగా వికసిస్తూ (తెరవబడుతూ) పోతాయి; ప్రతి గ్రంథి నీ సమక్షంలో తెరువబడుతూ పోతుంది. ప్రతి దశలో నీ లయావస్థను, నీ ఆధిపత్యాన్ని చూసి, లాలాజీ సాహెబ్ ఈశ్వరీయ క్షేత్రంలో నీకు సమున్నత స్థానం కల్పించటానికి ఏమీ దాచరని అనిపిస్తోంది. అంతిమసత్యం వరకు గల నా పూర్తి పరిశోధన నీ ద్వారా పూర్తవుతుందని అనుకుంటున్నాను. నీలో ఇదే సాహసం కొనసాగితే ప్రతి దివ్య దశ మీద నీకు అధికారం కూడా లభిస్తుంది. నా స్థితి యొక్క పునరావృత్తి నీలో కలుగుతున్నందుకు నాకు అమితానందం

కలుగుతోంది" అని వ్రాశారు. ఇంకా 'వారు' ప్రేమతో వ్రాసింది చదివితే మీరు నివ్వెరపోతారు. "బిటియా! నాకు ఉన్న చింత ఏమిటంటే, నీకు ఏ నాడులలోగాని, మరెక్కడైనాగాని భరింపశక్యంకాని వత్తిడిగాని, వేడిగాని కలగలేదు కదా! నీవు దుర్బల శరీరురాలవు కనుక నీ నుంచి జాబు వచ్చేవరకు నీ గురించే ఆలోచిస్తూ ఉంటాను" అని వ్రాశారు. అభ్యాసులపట్ల 'వారు' ఇటువంటి మమకారాన్ని కురిపిస్తూ ఉండగా, ఈ 4వ గ్రంథి క్షేత్రం తన పరిచయం చేసి, ధ్యానావస్థ స్థితిని పొంది తన అస్థిత్వాన్ని వదిలేసింది. ఈ గ్రంథి తన సర్వస్వాన్ని బాబూజీకే సమర్పణచేసి వారిలోనే లయమైపోయింది. ఇలా లయమైపోతూనే మనల్ని చైతన్యపరచి 5వ గ్రంథి క్షేత్రంలోకి ప్రవేశపెడుతుంది. ఇప్పుడింక మన ఎదుట 5వ గ్రంథి విస్తరించి తన పరిచయం కలిగించటానికి నిమగ్నమై ఉండగా, ఈ లేఖిని నా జీవన సర్వస్వమైన శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్యస్పర్శ పొంది, శక్తి సంపన్నమై వ్రాయటానికి సంసిద్ధంగా ఉంది.

## 5వ గ్రంథి

ఈ గ్రంథి దశలో వ్యాపించి ఉన్న దివ్యదశ యొక్క వివరణకు ముందుగా మనలో సాధన ద్వారా స్వయంగా పొందే వాస్తవిక జ్ఞానం యొక్క పరిభాష వ్రాయాల్సిందిగా నా బాబూజీ కోరుతూ ఉండటం వలన దానినే వ్రాయటానికి నేను ఉపక్రమిస్తున్నాను. ఏ మండలం లేదా స్థానం యొక్క వాస్తవిక స్వరూప స్వభావాలను సంపూర్ణంగా తెలుసుకోవటమే దాని యొక్క వాస్తవిక జ్ఞానమవుతుంది. నా సాధనాకాలంలో ప్రతి పాయింట్ (బిందువు), ప్రతి క్షేత్రం మరియు ప్రతి మండలం యొక్క దశలో, ఆధ్యాత్మికతలోని ప్రతి సూక్ష్మాతి సూక్ష్మ విషయాన్ని నేను తెలుసు కోవటానికిగాను, ఆ స్థానంలోని శక్తిని కూడా పొందటానికిగాను, నా బాబూజీ నాకు లయావస్థను ప్రసాదిస్తూ నన్ను తీసుకు వెళ్ళటం నాకు బాగా జ్ఞాపకం ఉంది. ఈశ్వరీయ దేశం కూడా ఆలోచన మరియు ధ్యానముల పరిధి నుంచి స్వతంత్రమై ఉంటుంది కనుక అక్కడి జ్ఞానాన్ని తెలుసుకొనలేమన్న యదార్థాన్ని నేను గ్రహించాను. లిబరేషన్ (ముక్తి) యొక్క మూడు అవస్థలు –సామీప్యత, సారూప్యత మరియు సాయుజ్యతలను పొందిన తర్వాత నాల్గవ స్థితిని గురించి ఏమీ తెలియజేయకుండా బహుశా ఇందువల్లనేమో ఆధ్యాత్మిక గ్రంథాలు మౌనంగా ఉండిపోతున్నాయి. ఎందుకంటే, దైవక్షేత్రం మరియ సాక్షాత్కారం పొందే దివ్య లక్ష్యానికి సంబంధించిన జ్ఞానమైతే భక్తుల ద్వారా మనకు లభిస్తున్నది. కాని "ఈశ్వరునితో కలయిక" అనే ఉన్నత లక్ష్యాన్ని శ్రీ బాబూజీ మహరాజ్ మాత్రమే మనకు తెలియజేశారు. ఇది ఎలా అంటే, భూమా యొక్క వైభవ క్షేత్రమైన "సెంట్రల్ రీజియన్" (కేంద్ర మండలం)ను మన మేలుగోరి, అన్వేషించి మనకు అందుబాటు చేసినది 'వారు' మాత్రమే! ఈశ్వరీయ శక్తిలో మునగకుండా ఈ దివ్యదేశంలో ప్రవేశించటం ఎవ్వరికీ సాధ్యం కానేకాదు. ఎందుకంటే, ఈశ్వరీయ శక్తి అనేది సృష్టి రచనకు సంబంధించిన జ్ఞానంకాగా, భూమా యొక్క వైభవ ప్రాంతమైన కేంద్ర మండలం (సెంట్రల్ రీజియన్) సృష్టికి ఆవల, భూమా స్థానానికి చెందినది కావటమే. అటువంటి భూమా యొక్క వైభవ క్షేత్రంలోకి శ్రీ బాబూజీయే మనల్ని ప్రవేశింపజేస్తున్నారు. ఆ తర్వాతనే మానవుడు (అంతిమసత్యం) భూమాలో ప్రవేశించ వలసినదైన దివ్య పరమ లక్ష్యాన్ని 'వారు' మన ముందు ఉంచారు.

'వారు' అభ్యాసుల బాగోగులు చూడటం గురించి ఇంక వేరే చెప్పాల్సింది ఏముంది! "ఆ విధంగా హరియే కబీర్, కబీర్ అంటూ వెంటపడతాడు" అని కబీర్ చెప్పిన మాటల్లోని యదార్థం నా కళ్ళెదుట కనిపిస్తోంది. అనగా భగవంతుడే స్వయంగా తనను ఆరాధించే భక్తుని వెంటపడతాడని గ్రహించుకోవచ్చు. నేను ఏ పుస్తకం వ్రాసేటప్పుడైనా సరే ప్రతి మండలం, ప్రతి పాయింట్ స్పష్టంగా ఉండేందుకు ప్రతి గ్రంథి యొక్క క్షేత్ర సౌందర్యం, నా ఎదుట ఎలా నిలిచి ఉండేదో అలాగే ఈ పుస్తకం వ్రాసేటప్పుడు కూడా ఆ దశ వ్యాపించి ఉన్నట్లే ఉంది. 'వారు' తమ అభ్యాసీకి ఈశ్వరీయ లక్ష్యం మాత్రమే ప్రసాదించటానికని ప్రతి క్షేత్రం లేదా ప్రతి స్థానంలోని అసహజమైన మాయతో కూడిన శక్తుల అనుభవం నుంచి అతడ్ని కాపాడుతూ, అతని యొక్క ధ్యాన సంకల్పాన్ని తమ దివ్యశక్తి ద్వారా ఈశ్వరీయ శక్తితోనే యోగం కలిగిస్తూ ఉంటారు. ఎందుకంటే, అభ్యాసీని ఆ శక్తి తనవైపుకే ఆకర్షిస్తూ ఉండటానికి 'వారు' అలా చేస్తారు. మన ఎదుట విస్తరించి ఉన్న ప్రతి గ్రంథి యొక్క దివ్య క్షేత్రాన్ని దాటి వెళ్ళేముందు, దానిలో లయావస్థ పొందటం మూలంగానే అక్కడి శక్తిని పొందుతూ, నిరంతరం పురోగతి చెందటానికి బహుశా ఇదే కారణమై ఉంటుంది. ఇంకా చెప్పాలంటే, ఈశ్వరప్రాప్తికైన దిశలో మన కోరిక ఈశ్వరీయ శక్తితో కలిసి శ్రేష్ఠమవుతూ ఉంటుంది. నిజానికి, మానవమాత్రుల ఆత్మ కళ్యాణార్థం పృథ్విని పవిత్రం చేయటానికి దిగివచ్చిన ఆ బాబూజీ యొక్క అనంత ప్రేమయే ఇప్పుడు సహజమార్గ సాధన ద్వారా దివ్య ప్రాణాహుతి సహాయంతో ఆధ్యాత్మిక క్షేత్రాలలో యాత్ర చేయిస్తూ మన జీవిత స్వల్పకాలంలోనే ఆ దివ్య దేశానికి చేర్పించగల సామర్థ్యం కలిగి ఉంటుంది. నిజంగా ఇది 'వారి' దివ్య ప్రేమ బాణం వంటిది. అందుకే 'వారు' తమ దివ్యాన్వేషణ అంతర్గతమైన ప్రతి గ్రంథిని తొలగించటంతోపాటు అక్కడి యాత్రను చేయిస్తూనే దానిలోని శక్తిని కూడా సమకూర్చుతూ నడిపిస్తారు. అంతిమసత్యం (భూమా) యొక్క దిశలో ప్రగతిని సాధించిపెట్టటానికి 'వారు' చేసిన ఈ నూతన అన్వేషణ అనుపమానమైనది.

ఈ 5వ గ్రంథి ఇప్పుడు తన గురించి వివరణ ఇంకా విస్తృతంగా ఇవ్వటానికి సన్నద్ధమవుతోంది. ఈ క్షేత్రంలో ప్రవేశించిన మీదట నీటితుంపరలు సర్వదా నా అంతరంగాన్ని తడుపుతూ ఉన్నట్లు నేను స్పష్టంగా చూశాను. వేసవి తాపం తర్వాత చిరుజల్లుల తాకిడికి శరీరం పులకించిపోయినట్లుగానే ఈ క్షేత్రంలో కూడా అదే విధమైన అనుభూతి మన అంతరంగంలో హాయిని కలిగిస్తూ ఉంటుంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఒకవైపు ఈ ఆనంద సుఖానుభూతి కలుగుతూనే ఉంటుంది; మరోవైపు అంతర్లీనమై ఉన్న శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క ప్రేమైక దృష్టి మన ప్రియతముడైన ఈశ్వరుడ్ని కలవాలనే కాంక్షను ఉధృతం చేస్తూనూ ఉంటుంది. ఆ కాంక్ష ఎంత ఎక్కువగా ఉంటుందంటే, అపుడు నీటి తుషారం వలన కలిగిన ఆనందానుభూతిని కూడా ఉపేక్షించి ఈశ్వర సామీప్యతానుభవంతో అంతరంగం మునిగిపోయేటంతగా ఉంటుంది. ఇలా ఎందుకో తెలుసా? దాని వలన మన అనుభవంలో ఈశ్వర సామీప్యత యొక్క పరమానందమయ అనుభూతి మాత్రమే తప్ప మరే ఇతర సుఖానుభూతి ఉండటానికి వీలులేకుండా చేయటానికే! అయితే నేను ఒక అలౌకికం, నిరుపమానమైన అనుభవం గురించి వ్రాయటం మరచిపోయాను. అది ఏమిటంటే, నా ఎదుట వ్యాపించి, తన గురించి వ్రాయమని కోరుతున్నట్లు ఉన్న దశను గురించి. ఇక్కడ ఎప్పుడైనా పరమానందంలో మునిగి పులకించటమో లేక హృదయం సంతసిస్తూ

ఉండటమో వంటి అనుభూతి కలుగుతుంది. ఎందుకంటే, "నన్ను హరి వెంబడిస్తున్నాడు" అనే స్థితి మన అనుభవ దృష్టిలోకి వచ్చినప్పుడు సహజంగానే మనస్సు సంతోషంతో మునిగిపోతుంది. ఇటువంటి సందర్భంలో నా శరీరమంతా పులకించిపోగా దానిని శ్రీ బాబూజీ మహరాజ్‌కు వ్రాశాను. ఎప్పుడైనా వియోగదశ నా కళ్ళను అశ్రుపూరితం చేయలేకపోయినప్పటికి, నా కణకణమూ అశ్రువులతో తడిసి ప్రియతముడునే పిలుస్తున్నట్లు అనిపించింది, అని వ్రాశాను. నేను అపుడు శ్రీ బాబూజీకి నా వియోగావస్థను వివరిస్తూ– "ఉత్తమ జాతి చాతకపక్షి భూమిపై నీరు త్రావక, మేఘుడు వర్షించే నీటికై నిరీక్షిస్తూ దానితోనే శరీరం తడుపుకోవాలని అనుకుంటుంది" అన్న విధంగా నా స్థితి అయిపోయిందని వ్రాశాను.

ఇది ఎటువంటి ద్వంద్వ స్థితి కలిగిన స్థానమో చూడండి! ఒకప్పుడు నీటి తుషారంతో తడిసిన మనస్సు 'సుఖానుభూతి'ని పొందుతుంది. మరొకప్పుడు మలయానిలంతో మనస్సు రంజిల్లి మాలిక్‌ను చేరాలనే తపన చెందుతుంది. ఈ గ్రంథి యొక్క స్థానంలో వ్యాపించి ఉన్న దశలో సారూప్యత పొందిన తర్వాత సాయుజ్యత కలుగుతుంది. అపుడు వాయువు వీస్తున్న శబ్ద మాధుర్యం కూడా నాలో లయమైపోతున్నట్లుగాను, ఇలా లయమైపోతూ గ్రంథి మధ్యలో దాగిన దాని కేంద్ర బిందువులోకి ప్రవేశం పొందినట్లుగాను నేను చూస్తున్నాను. ఈ కేంద్రంలోకి చొరబడ్డాక ఇది వాయుతత్వానికి ముఖ్య స్థానమని నేను తెలుసుకున్నాను. ఈ కేంద్రానికి అన్నివైపులా నీటి తుషారపు తుంపరల చల్లని వాతావరణానుభూతి నిర్మలత్వమే విస్తరించి ఉంటుంది. ఈ 5వ గ్రంథి కేంద్ర బిందువులో వాయుతత్వమే ఇమిడి ఉంది. అక్కడ వీచే వాయువు దానికి అదే సాటియైనదిగా ఉంటుంది. అది కూడా ఒక అలౌకికమైన అనుభవం. అప్పుడు నా శరీరంలోని కణకణమూ, అణువణువూ స్నానంతో స్వచ్ఛత చెందినప్పటి శారీరక అనుభవం వంటిదే కలిగినట్లు నాకు అనిపించింది. పిండదేశంలో నన్ను యాత్ర చేయిస్తూ బాబూజీ నాకు వ్రాసిన ఈ వాక్యాలు నాకు ఇప్పటికీ గుర్తున్నాయి –"ఇక్కడ సిద్ధులు, మాయలు రాజ్యమేలుతాయి. అయితే బిటియా, నేను ఆధ్యాత్మిక క్షేత్రంలో నా సంపూర్ణ అన్వేషణను పూర్తిచేయటం కోసం నిన్ను ఆ ప్రాంతంలో కేవలం పర్యటింపజేస్తున్నాను. దాని వలన నీకు ఈశ్వర లక్ష్యప్రాప్తికై ఉద్యుక్తం కావాలనే తపన మరియు అంతర్గత శక్తి పూరించబడతాయి. అపైన నేను నీ వెన్నంటియే ఉంటాను. నా అన్వేషణ పూర్తి చేయటం కోసమే నేను ఇక్కడి బిందువులు అన్నింటినీ జాగృతం చేసినప్పటికీ, దానివలన నీ అనుభవం వేగవంతం కావటమే కాకుండా ఆ క్షేత్రంలోని పరిపూర్ణ శక్తి కూడా నీలో ప్రవేశిస్తూ ఉంటుంది. ఇపుడు నీ అనుభవాన్ని పొగడకుండా కూడా నేను ఉండలేకపోతున్నాను. నేను నీ ధ్యాన ధారను సూటిగా ఈశ్వరునివైపే మళ్ళించగా, ఈ ప్రయత్నంలో నీవు భక్తితో నాకు పూర్తి సహకారమందించావు కూడా."

అభ్యాసీని గుండెకు హత్తుకొని, అతనికి ఆధ్యాత్మికోన్నతి కలిగించే ఉద్దేశ్యమే కలిగినవారై ఉండి, ప్రతి బిందువు గుండా యాత్ర చేయిస్తూ, ధ్యానాన్ని ఎల్లప్పుడూ ఈశ్వరోన్ముఖంగానే ఉంచగల ఇటువంటి గురూత్తముని ప్రస్తావన ఆధ్మాత్మిక చరిత్ర మొత్తంలో ఎక్కడైనా ఉందేమో మీరే చెప్పాలి. పిండదేశంలో చర్చించబడిన విధంగా, 5 గ్రంథులలోను ఇమిడి ఉన్న భౌతిక మాయల పన్నాగంలో కూడా నా ధ్యాన ప్రవాహం యొక్క దృష్టి ఇతర ఆలోచనలేవీ నాలో కలిగే తీరిక లేనంతగా ప్రాప్తివైపే మొగ్గి ఉన్నట్లు నేను చూశాను. నాలో ఎటువంటి ఏకాగ్రత కలిగించారంటే, ఏదైనా ఆలోచన చేద్దామనే ఆలోచన కూడా నాలో

కలగకుండా చేశారు. పిండదేశంలోని స్థితిని గూర్చి వ్రాసేటప్పుడు కూడా అక్కడి మహిమల జాడను 'వారు' నాకు తెలియకుండా చేయటం కూడా నేను ఎరుగుదును. ఎప్పుడైనా, ఏదైనా అనుభవం కలిగితే దానిని 'వారి' కృపగా భావించి వారిలో నిమగ్నమై ఉండే దానను. బహుశా అందుకేనేమో నేను బాబూజీకి వ్రాసిన ఉత్తరాలలో ఎప్పుడూ, "మీరు నన్ను ముళ్ళబాట నుంచి తప్పించి పూలబాటలోనే నడిపించారు" అని వ్రాశాను. నాకు బాగా జ్ఞాపకం ఉన్న విషయం ఒకటి ఉంది. అది ఏమిటంటే, స్వతహాగా నావలన ఏవైనా మహిమలు కలిగినపుడు, నా పరిస్థితిని వివరిస్తూన్నట్లుగానే వాటిని కూడా శ్రీ బాబూజీ మహరాజ్ దృష్టికి వచ్చేట్లుగా వ్రాశాను. "బిటియా! మన ద్వారా మహిమలు సమయానుకూలంగా జరుగుతాయి కాని మనం చేయలేం" అంటూ 'వారు' అనేకసార్లు నాకు వ్రాశారు. ఇంతటితో ముగిసే యాత్రతో మనం భౌతికతత్వం ఉన్న పిండదేశం విడిపోయి, మహిమలు ఉన్న దేశం కూడా దాటిపోతాం. అసలు వీటన్నింటి సారాంశం ఏమిటంటే, ప్రతి దశలోను సాయుజ్యత (లీనమైపోవటం) పొందినట్లయితేనే ఆ దశ యొక్క ప్రాణంలో కలిసిపోవటం అవుతుంది. అలాగే ఒకప్పుడు బృహత్ ప్రాణంలో లయమైపోయి ఉంటూ మహత్ ప్రాణంలో లయమైపోతాము. ఇప్పుడింక 6వ గ్రంథి నన్ను దగ్గరకు పిలిచి తన గురించి ఏదో చెప్పాలనుకుంటోంది.

## 6వ గ్రంథి

పిండదేశం దాటిన తర్వాత ఈ 6వ గ్రంథి స్థితిని శ్రీ బాబూజీ మహరాజ్ నాకు ప్రదర్శిస్తూ ఉంటే, నా లేఖిని 'వారి' స్పర్శను పొంది అలుపూ సొలుపూ లేకుండా దానిని గురించి వ్రాయటానికే ఉరకలు వేస్తోంది. మాయ యొక్క జటిలమైన బంధనం నుండి విముక్తి పొంది ఒక విధమైన స్వేచ్ఛయే ఇక్కడ విరాజిల్లుతున్నట్లుగా నేను అనుభూతి చెందుతున్నాను. జనన మరణాల చక్రభ్రమణం నుంచి విముక్తి చెంది నేను ఇక్కడ స్వేచ్ఛా విహారం చేస్తున్నట్లు అనిపిస్తోంది. ఎందుకో చూడండి! పంచ తత్వాలైన పృథ్వి, జలం, అగ్ని, ఆకాశం మరియు వాయు బంధనాలకు అతీతంగా ఉంచి, నా బాబూజీ నన్ను ఈ భూమి మీద ఎలా జీవింపజేస్తున్నారో తెలుసుకుంటే, దివ్యతా మూర్తి శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్యశక్తి సత్తాకు ఇదొక స్వల్ప ఉదాహరణగానే అనిపిస్తోంది. బహుశా ఈ దివ్యతా మూర్తి పృథ్విని పావనం చేయగలవారైన శ్రీ బాబూజీ మహరాజ్‌ని అవతరింపజేయగలిగిన దివ్య శక్తి సంపన్నులు, సమర్థవంతులు అయిన కారణంగానే సమర్థ సద్గురు శ్రీ లాలాజీ సాహెబ్‌ను 'ఆధ్యాత్మిక మహాధీరుడు' అను దివ్య బిరుదుతో సాక్షాత్ ఈశ్వరుడే సత్కరించాడు.

ఈ 6వ గ్రంథి ఈశ్వర విరాట్‌దేశం లేదా ఈశ్వర విరాట్ హృదయం అవుతుంది. ఎలా అంటే, బ్రహ్మాండ మండలం అను దానికి అర్థం – ఆధ్యాత్మికత యొక్క బృహత్ మండలం అనే చెప్పవచ్చు. ఇక్కడ విస్తరించి ఉన్న దశాదర్శనం మనకు ఈశ్వరీయ విరాట్ మండల వ్యాప్తి దృశ్యాన్నే తలపింపజేస్తోంది. ఈ అనుభవం, నా బాబూజీ మహరాజ్ బోధించిన సహజమార్గ సాధన వైశిష్ట్యాన్ని ఇంకా ఇనుమడింపజేస్తోంది. సహజమార్గ సాధనలో, ధ్యాన సమయంలో మనం హృదయంలోని ఈశ్వరీయ ప్రకాశంలోనే మునిగి ఉండవలసినట్లుగా చెప్పబడింది. ఈ దివ్య కృపా పరిణామ ఫలితంగా, ధ్యానంలో మునిగి ఉండి ఉండగా

ఈశ్వరీయ ప్రకాశం మన అంతర్నాడులలోని స్థూలత్వాన్ని ఎంతగా కరిగిస్తూ పోతూ ఉన్నదంటే– "నా కణకణంలోనూ దివ్యకాంతి ప్రకాశిస్తూ పోతోంది" అని ఉన్నది ఉన్నట్లుగా శ్రీ బాబూజీ మహరాజ్‌కి వ్రాశాను. దానికి సమాధానంగా ఈ దశను గురించి 'వారు' ఇలా వ్రాసినట్లు నాకు బాగా జ్ఞాపకం ఉంది: "ఇది ఈశ్వరీయ ప్రకాశం. ఈశ్వరుడు సర్వత్రా ఉన్నాడు, కణకణంలోను వ్యాపించి ఉన్నాడు కనుక అతని కాంతికి కూడా హద్దు ఉండదు. నీవు ఎంతెంతగా దానిలో మునుగుతూ ఉంటావో నీ కణకణాల్లోనూ అది అంతగా వ్యాపిస్తూ ఉంటుంది. అందుకనే అంధకారం అనేది ఎక్కడా దాగి ఉండకుండా సర్వత్రా దివ్యకాంతి వ్యాపించి ఉన్నట్లు నీకు కనిపిస్తోంది" అని. అంతటితో ఆగక వారు ఇంకా ఇలా వ్రాశారు: "ఇటువంటి సాహసం, పట్టుదల ఉంటే ముమ్ముందు లాలాజీ సాహెబ్ నీకు ఏమి దర్శింపజేయనున్నారో ఆ సందర్భమే చెప్తుతుంది" అని. బహుశా ఇందుకేనేమో ఇది ఈశ్వరీయ దేశం కావటం మూలంగా ఈ బ్రహ్మాండ మండలం అంతా –"ఇక్కడ చూడు. ఈ మండలం అంతా ఈశ్వరీయ ప్రకాశ ప్రాంతమే" అని చెప్తుతున్నట్లు ఉంది. ఇంకా చెప్పాలంటే, ఈ స్థితిని నేను కప్పుకుంటే నా స్వంత రూపం కూడా దివ్యకాంతిమయమే అయిపోయినట్లు అయ్యింది. ఈ విధంగా ప్రతి చోటుకు సంబంధించిన దశను మళ్ళీ మళ్ళీ ప్రదర్శిస్తూ అర్థమయ్యేటట్లు చేసి వ్రాయించగలవారు ఎవ్వరు ఉంటారో చెప్పండి! ఇంకొక అలౌకిక విషయం ఏమిటంటే, ఇటువంటి స్థితిని పొందిన తర్వాతనే అనగా దివ్యకాంతిని చూడగల అంతర్ దష్టి, దివ్యదృష్టిలో లీనమై పోతుంది. ఆ తర్వాత కాంతి, చీకటి అన్న ధ్యాసే ఉండదు. ఈ దశలో లయావస్థను పొందిన తర్వాత –"బ్రహ్మాండ మండలం నుంచి శక్తి జల్లులు (తుంపరులు) నీ శరీరంలో ప్రవేశిస్తున్నాయని, నీ జబ్బు నయమైపోతోందని నీవు దృష్టి నిలిపినట్లయితే, అపుడు నీ అనారోగ్యం తొలగిపోయి తప్పక ఆరోగ్యం కలుగుతుంది" అని బాబూజీ వ్రాసినట్లు నాకు జ్ఞాపకం ఉంది. ఇపుడు నా ముందు ఉన్న ఈ స్థితిని గమనిస్తూ ఉంటే శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పిన మాటలలోని యదార్థం నా కళ్ళకు కట్టినట్లుగాను, పైనుంచి వచ్చే ఈ శక్తితోనే నా శరీరం పోషించబడుతున్నట్లుగాను చూశాను. 'వారు' వ్రాసిన ఆ ఉత్తరం అందగానే 'వారి' దివ్యశక్తియే నన్ను ముందు ఉన్న 7వ గ్రంథి క్షేత్రంలో ప్రవేశపెట్టినట్లు, అక్కడ ఉన్న వాతావరణం ఒక్కసారిగా మారిపోయేసరికి నేను దానిని గ్రహించగలిగినట్లు నాకు ఇప్పుడు జ్ఞాపకం వస్తోంది. ఇప్పుడు 7వ గ్రంథి క్షేత్రంలో ఉన్న తత్త్వం ఏమిటో తిలకిద్దాం.

## 7వ గ్రంథి

ఇప్పుడింక ఋతువే మారిపోయింది. నా ఎదుట ఉన్న శక్తిలో ఏదో దివ్యతేజస్సు అపారంగా వస్తూ ఉంటే, దానిని శ్రీ బాబూజీ మహరాజ్ నా ఆధ్యాత్మిక ప్రగతి క్షేత్రంతో యోగం కలిగించారు. 49 సంవత్సరాలకు పూర్వం ప్రాప్తించిన దివ్యదశలు, అనుభూతులు జాగృతమై నా రచనకు వాస్తవికతను సమకూర్చు తున్నాయి అని అనటానికి "అవనిపై అడుగులు వేస్తూ కూడా నా పాదాలు పృథ్వి స్పర్శను పొందటంలేదు" అని చెప్పగలగటానికీ అదే కారణమని అనిపిస్తోంది. నిజానికి శ్రీ బాబూజీ మహరాజ్ వ్రాసిన ఈ 13 గ్రంథులలోని దివ్యదశలను, దివ్యశక్తి యొక్క తేజస్సుతోనే తోజోమయమైన వీటిని, గ్రంథి అనే పేరుతో వ్యవహరించటం

సబబు అనిపించటం లేదు. వీటిని చూడనంత వరకు ఇవి ఉన్నట్లే తెలియదు కాని ఇప్పుడు నా బాబూజీయే వీటి రహస్యాన్ని వెల్లడించాలని అభిలషిస్తున్నందువలన నేను వీటిలోని దివ్యసత్య దర్శనాన్ని పొందగలిగాను. నా లేఖినికి కూడా దీనివలన ఉత్సాహం కలిగింది. నా ఎదుట విస్తరించి ఉన్న దివ్యస్థితులను పరిశీలిస్తున్న నా లేఖిని, వాటిని గూర్చి వ్రాసేటప్పుడు 'గ్రంథి' అను శబ్దం ప్రయోగించటం మరచిపోయి, వాటిని దివ్య దశలు అనే పేరుతో వ్రాయబూనుతోంది. ఇలా వ్రాయకతప్పదని నాకు కూడా అనిపిస్తోంది. ఎందుకంటే, 'వారు' తమ పరిశోధన కొరకు ప్రతి దశ యొక్క ప్రసారాన్ని తమ దివ్య దృష్టితో చూసి విస్తరింపజేయటమే కాకుండా వాటికి ఒక దశ అను రూపం కల్పించి 'గ్రంథి' అను వస్త్రం ధరింపజేశారు. 'వారి' దివ్య సంకల్పం పూర్తిగా నెరవేరాలంటే మానవుని జీవితకాలం స్వల్పం కావటంచేత సరిపోదు కనుక 'వారు' తమ దివ్య పరిశోధన వలన అనంతం మరియు శ్రేష్ఠమైన గతులను తమ దృష్టిచాటుగా ఉంచుకొని, మానవమాత్రుల మేలుకొరకు అంతిమసత్యం (భూమా) వరకు చేరటానికి అవకాశం ఇచ్చే ద్వారం తెరచి తమను దివ్యతామూర్తి (దివ్యవిభూతి)గా చాటుకున్నారు. అంతేగాకుండా, ఇప్పుడింక మానవమాత్రుల జీవితాలు సహజమార్గ సాధన ద్వారా 'వారి' ప్రాణాహుతి శక్తిని పొందుతూ 'అనంత' గమన యాత్రలో తన్మయులై, ధన్యులు కాగలిగేటట్లు చూపటానికి తమ దివ్య పరిశోధనను తమ బిడ్డమీద ప్రయోగించి వాటిని ప్రామాణికంగా మానవాళి ప్రయోజనార్థం ప్రత్యక్షం చేసేశారు. దానితోపాటే 'వారు' తమ దివ్య పరిశోధనా ఫలితమైన కేంద్ర మండలంలో ప్రవేశింపజేసి అందులో ఈదించుతూ (తేజో మండలం) బ్రైటర్‌వరల్డ్ యొక్క తేజస్సులో మునక వేయించి, తమ బిటియాతో ఆ దివ్య పరిశోధనను సాకారంగా దర్శింపజేసి, తద్వారా 'వారు' భూమా శక్తి మీద సాధికారం కలిగినవారుగాను, తమ దివ్య సంకల్ప సాధనకు దీటైనవారుగానూ నిరూపించుకున్నారు. పరమశక్తి యొక్క సహజధారలో ప్రవేశపెట్టకనే 'వారు' నన్ను ప్రతిక్షేత్రం యొక్క దశలోను పూర్తిగా యాత్ర చేయించినట్లుగాను, దానిలోని శక్తిని గ్రహింపజేసినట్లుగాను, 'వారు' చేసిన ప్రయోగం నాకు తెలిసేటట్లుగాను కూడా చేసిన ఆ దృశ్యాన్ని 'వారే' ఈ దైవీయ గ్రంథి దశలో నాకు చూపించారు.

నేను బాబూజీకి నా లేఖలో ఒకానొక దశను గురించి వ్రాసిన సందర్భం నాకు ఇపుడు జ్ఞాపకం వచ్చింది. అందులో ఇలా వ్రాశాను: "మీరు నన్ను ఇపుడు తీసుకు వచ్చి చేర్చిన ఈ దేశంలో ముందు గతి కోసం ఆగటంకాని, దేనిమీదైనా ఆధారపడటంగాని ముగిసిపోయాయి. ఎందుకంటే, ఇక్కడ భక్తి యొక్క ప్రాపకం లేదు. నా వశంలో ఏమీలేదు. గతి మాత్రం స్వయంగా చలనం పొందుతోంది. అది కూడా శ్రద్ధగా పరిశీలిస్తేనే తెలుస్తోంది" అని. ఈ దశ, ఈ 7వ గ్రంథి యొక్క వాప్తిలోనే మిళితమై ఉన్నట్లు ఉంటుంది. బ్రహ్మాండ మండలం, పరబ్రహ్మాండ మండలం –రెండింటి మీదనే 7వ గ్రంథి యొక్క వ్యాప్తి, దాని శక్తి వ్యాపించి ఉన్నాయని నాకు ఇప్పుడు అనిపిస్తోంది. బహుశా అందుకేనేమో, ఆ సమయంలో 'వారు' నన్ను షాజహాన్‌పూర్ రమ్మని చెబుతూ, "బిటియా! బ్రహ్మాండ మండలం, పరబ్రహ్మాండ మండలం, ఈ రెండింటి యొక్క శక్తిపైన ఆధిపత్యం నీకు ఇచ్చివేయాలని ఇప్పుడు నా హృదయసాగరం ఉప్పొంగింది" అని వ్రాశారు. నేను అక్కడకు చేరిన కొద్దిసేపటికే పూజ చేయించటానికి నన్ను తీసుకువెళ్ళారు. పూజగదికి బయట వరండాలోనే పాపాజీ, వారి గురుభాయి పండిట్ రామేశ్వర ప్రసాద్‌జీ కూర్చుని ఉన్నారు. చూడగానే ప్రేమతో కుశలప్రశ్నలు

వేసుకోవటం పరిపాటే. పూజ జరుగుతూ ఉండగా మధ్యలో వారి పిలుపు వినవస్తోంది. "సోదరా! తొందరపడవద్దు. మీ ప్రేమోద్వేగం యొక్క ధాటిని బిటియా యొక్క బలహీన శరీరం భరించలేదేమో!" అని. అంతలో ('బస్') 'ఆపు' అన్న బాబూజీ తేజోమయమైన ముఖమండలం చూసి నేను నివ్వెరపోయాను. దివ్యశక్తి వైభవంతో 'వారి' ముఖారవిందం దేదీప్యమానంగా వెలుగొందటానికి కారణం, ఆ తేజస్సు 7వ గ్రంథి స్థానానిది అయినందువల్లనేనని నాకు ఇప్పుడు స్ఫురిస్తోంది. అదే దర్శనం మళ్ళీ నాకు ఇప్పుడు ఇది వ్రాసే సందర్భంలో కలుగుతోంది. ఇక్కడ అద్భుతమైన తేజస్సు వ్యాపించి ఉండటంవలన వాక్కు మౌనం దాల్చుతుంది. ఇపుడు మరొక రహస్యం నాకు విశదమవుతోంది. బాబూజీ నాతో పూజ చేయించినప్పుడు, నా బాబూజీ మహరాజ్ యొక్క తేజోవంతమైన ముఖం ఏదైతే చూశానో ఆ రోజంతా అదే నాలో నిలిచి ఉండిపోయింది. ఎందుకో తెలుసా? దానికి కారణం ఇపుడు నా గ్రహింపుకు వచ్చినది ఏమిటంటే, అప్పుడు 'వారి' దివ్యతేజస్సులో, నాలో వ్యాపించి ఉన్న తేజస్సు లయమైపోవాల్సి ఉంది. అది శాశ్వతత్వం పొందవలసి ఉంది.

ఇంకొక విషయం ఏమిటంటే, బ్రహ్మాండ మండలం, పరబ్రహ్మాండ మండలాల యొక్క ఏ దివ్యశక్తి మీదనైతే 'వారు' తమ ఈ కుమార్తెకు సంపూర్ణ అధికారం ప్రసాదించారో ఆ పరమ శక్తి యొక్క తీవ్రత (ఫోర్స్) వెంటనే సామ్యగతి చెందాలని 'వారి' అభిమతంగా నేను గ్రహించాను. 'వారి' సాన్నిధ్యంలో మనల్ని పరిపాలిస్తున్న ఆ దివ్యశక్తిని గురించి, ఏదైతే ఆ తేజస్సు సంతతినీ నాలో లయం చేయాలని ఆతురత చెందిందో, దానిని గురించి నేను చెప్పలేకపోతున్నాను.

ఒక అద్భుత దశను గురించి బాబూజీకి వ్రాసిన లేఖలో "నాలో అపరిమతమైన శక్తి ఉన్నట్లుగాను, దానిని ఉపయోగిస్తే హిమాలయ పర్వత్నాన్ని ముక్కలు ముక్కలుగా చేయగలనని అనిపిస్తోంది" అని వ్రాశాను. ఆ దశ ఈ 7వ గ్రంథి క్షేత్రంలో వ్యాపించి ఉన్నదేనని నాకు ఇప్పుడు అవగాహనకు వస్తోంది. మానవ సహజమైన ప్రవత్తితో (చాపల్యంతో) నావలన ఎటువంటి పొరపాటు జరగరాదని శ్రీ బాబూజీ మహరాజ్ ఈ అమోఘశక్తిని తమ తేజస్సులో వెంటనే విలీనం చేసుకున్నారని నాకు ఇప్పుడు అర్థమవుతోంది. "ఇది నీ బీజం (జన్మకు కారణం) దగ్ధమవుతున్న స్థితి; లాలాజీ సాహెబ్ నిన్ను అభినందించుగాక!" అంటూ బాబూజీ తమ ఉత్తరంలో తెలిపిన పరమ రహస్యాన్ని ఇక్కడ ప్రత్యక్షంగా చూస్తున్నాను. ఈ 7వ గ్రంథిలో ప్రతిదీ బీజరూపంలో ఏర్పడి ఉంటుంది. అందువలన సృష్టి రచనా శక్తి (సృజనాత్మక శక్తి) కేంద్రీకృతమై ఉన్న ఈ 7వ గ్రంథి క్షేత్రంలోని ముఖ్య కేంద్ర బిందువులో శ్రీ బాబూజీ మహరాజ్ నన్ను పూర్తిగా విహరింపజేసినపుడే బీజం దగ్ధమైపోతున్న విషయం వ్రాశాను. సృష్టి యొక్క సమస్త స్వరూపం –వస్తువులుగాని, మనుష్యులుగాని కంటికి కనిపించటానికి ఇదే కారణం. కాని మెదడులో వీటి ప్రభావంగాని, రూపంగాని ఏర్పడవు. వాటి ఉనికి యొక్క జాడ (ప్రతిబింబం) కూడా ఇక్కడ లేకపోవటమే అందుకు కారణం. అందుచేత వాటిని గూర్చిన ఆలోచనయే ఉండదు. ఇక్కడి వాస్తవికమైన ఆత్మస్థితి ఎలా ఉంటుందో బాబూజీకి తెలియజేస్తూ: "నా అంతరంగంలో తమ దివ్య అస్థిత్వం యొక్క భావనయే నిలిచి ఉంది" అని వ్రాశాను. నిజానికి ఈ భావన కూడా స్వయంగా వారే. ఎందుకంటే, ఇక్కడ వారు లేకుండా నాలో ఎటువంటి భావమూ కలగడం లేదు. అనగా ఈ భావనలో నాకు వారి స్వరూపమే వ్యాపించి ఉన్నట్లుగా కనిపిస్తోంది. "సృష్టి

యొక్క సమస్త వ్యాప్తి ఈశ్వరునిదే! ఉన్నది ఏదో అదే" అని ఇక్కడి వాస్తవిక స్థితిని గురించి లేఖిని తన భాషలో వ్రాస్తోంది.

ఈ పరమానందమయ స్థితిని నా బాబూజీ నన్ను ఎలా మర్చిపోనిచ్చారో నాకు అర్థం కావటం లేదు. 49 సంవత్సరాల అనంతరం ఇప్పుడు వ్రాయటానికిగాను 'స్థితి' నా ఎదుటకు వచ్చి తన పరిచయం కలిగిస్తోంది.

"నా జ్ఞాపకం ఏమైపోయిందో తెలియదు. అది నా స్మృహకే రావటం లేదు" అని నేను బాబూజీకి, నా స్థితిని గురించి వ్రాసిన విషయం నాకు గుర్తుకు వస్తోంది. ఈ జ్ఞాపకం (స్మృహ) లేకపోవటమనేది ఏ స్థాయికి చెంది ఉంటుందంటే, రొట్టెలు కాల్చేటపుడు చేతిని రొట్టెమీద కాకుండా కాలుతున్న పెనంమీద వేయటమూ, ఒక్కొక్కసారి స్నానం చేసి, స్మృహలేనందువలన బట్టలు ధరించకుండానే స్నానాల గదినుంచి బయటకు వచ్చే ప్రయత్నంలో ఉండగా గడియమీద చేయివేయగానే ఏదో శక్తి నా చేతిని పట్టి లాగివేసినట్లు అయి క్షణంలో స్మృహలోకి రావటమూ జరిగేది. ఇలాగే పెనంమీద చేయివేసే ముందు కూడా నా బాబూజీ యొక్క ప్రేమైక దృష్టి రక్షణ నా స్మృహను తట్టి చైతన్యం కలిగించేది. నన్ను అంటి ఉన్న నా నీడలాగ, నా వెంటే ఉన్న ఆ (పీర్) మహాత్ముని జాగరూకతలోనే నివసించాను. ఆ మహాత్ముడే నేటికి కూడా ఎల్లప్పుడూ నాలో, నా స్వరూపంలాగానే ఇమిడి ఉన్నారు.

వాస్తవానికి ఇది ఈశ్వరీయ మండలానికి చెందినదై దానికి సమీపంలోనే ఉన్న పరమ శక్తితోనే ప్రకాశిస్తున్న ప్రదేశం అని వ్రాయవలసివస్తుంది. "సూర్య చంద్రులను నేనే సృష్టించినట్లుగాను, అవని నుంచి ఆకాశం వరకు నేనే వ్యాపించి ఉన్నట్లుగాను ఉంది" అని నేను నా సాధనాకాలంలో బాబూజీకి వ్రాసిన విధంగా ఆ స్థితిని మళ్ళీ నేను ఇప్పుడు పొందుతున్నాను. దానికి ప్రత్యుత్తరంగా వారు, "బిటియా! ఇది హిరణ్య గర్భదశ. ఇక్కడి నుండే జగతి వ్యాప్తి చెందుతుంది. సూర్య చంద్రులు ఇక్కడ నుండే ప్రకాశిస్తారు. నీకు ప్రతి ప్రాంతంలోని (మండలంలోని) యాత్రానుభూతి (పరిజ్ఞానం) కూడా ప్రదానం చేస్తున్నందుకు లాలాజీకి ధన్యవాదాలు" అని వ్రాశారు. ఇప్పుడు ఈ 7వ గ్రంథి క్షేత్రాన్ని దర్శించాక, నాకు గతంలో కలిగిన దశ ఈ క్షేత్రానికి సంబంధించినదే అని తెలుసుకొని మళ్ళీ ఇంతకాలం తర్వాత కూడా బాబూజీ కృపతో చూడగలుగు తున్నానని అనిపిస్తోంది. ఈ దశ కూడా బాబూజీ తేజస్సులో లయమైపోతుంది అని, అప్పుడు మనకు ఈశ్వరానుభూతి దశలో సజీవత్వం కలుగుతున్నది అని, ఇంకా కొంత ముందుకు వెళ్ళాక తెలుసుకున్నాను. దాని మూలంగా ఈ దశను చూస్తూ చూస్తూనే స్వయంగా లుప్తమై (కనిపించకుండా) పోతాము. బహుశా ఇందుకనే ఈ దశలో ప్రతిచోట, ప్రతికణంలోను 'అతడు' అనగా ఈశ్వరుడే వ్యాపించి ఉన్నాడని అనిపిస్తోంది. "ఉన్నది ఏదో అతడే" అని వ్రాసి లేఖిని ఇంక మౌనం వహించాలనుకుంటోంది. ఇక్కడ మరొక అద్భుత దశానుభూతి కూడా నాకు కలుగుతోంది. అది ఏమిటంటే, ఒకవేళ సేవకునికి ఇక్కడి శక్తిమీద యాజమాన్యం (ఆధిపత్యం) ఇచ్చివేసినప్పటికీ, ఒక అలౌకికమైన వినమ్రభావం అతడిని సేవకునిగా తప్ప స్వామిత్వం (యాజమాన్యత) వైపు దృష్టి సారించనీయదు. ఎందుకంటే, నిరంతర నిరీక్షణా ఫలితంగా శ్రేష్ఠ గతులను పొందాక వినమ్రత అనేది మనకు ఆభరణం అవుతుంది. ఈ 7వ గ్రంథి దశను వర్ణించాక బాబూజీ నా లేఖినికి మౌనం ప్రసాదిస్తున్నారు. వాస్తవానికి వారి స్పర్శలేక, దివ్యదృష్టి లేక, దివ్య

గతులతో కూడిన గ్రంథుల దశా వర్ణన వ్రాయగల సత్తా దానికి ఎక్కడ ఉంటుంది? యదార్థంగా 'వారి' దివ్య ఇచ్ఛయే, అనేక సంవత్సరాల తర్వాత కూడా ఇప్పుడు ప్రతి దశను గురించి వ్రాయటానికి సాహసం కల్పించింది. ఇప్పుడింక ఎదుట విస్తరించి ఉన్న 8వ గ్రంథి తన గురించి మనకు ఏమి తెలుపనున్నదో చూద్దాం.

## 8వ గ్రంథి

ఈ గ్రంథి యొక్క దశను లేఖిని వ్రాయటానికి బాబూజీ ఇప్పుడు దానిని ప్రత్యక్షం చేస్తున్నారు. ఈశ్వరీయ క్షేత్రంలో వారి నిశిత పరిశోధన ఎంత గొప్పదని చెప్పినా తక్కువ చేసి చెప్పినట్లే అవుతుంది. ఎందుకంటే అది మాటల కలవికానిది కావటమే! వారి దివ్య కార్యాల ఔన్నత్యాన్ని, సామర్థ్యాన్ని ఈ లేఖిని బహుశా వ్రాయలేకపోవటమే అందుకు కారణం ఏమోకాని ప్రాణిమాత్రులపట్ల దివ్య ప్రేమ మూర్తీభవించిన సజీవమూర్తి దానికి అండగా ఉన్నారు. "నేను ప్రాణిమాత్రులకు సమర్పితమై ఉన్నాను. జనులు నా ఈ సమర్పణను స్వీకరించి సహజమార్గ సాధనను తమదిగా అవలంబిస్తూ నాతో ఏ మాత్రం సహకరించినా, దాని ద్వారా అందరిపట్ల నాకు ఉన్న విశిష్ట సంకల్పాన్ని పూర్తిగావించటంలో నా పని శీఘ్రంగా జరిగిపోతుంది" అన్న 'వారి' ఈ మాటలే అందుకు సాక్ష్యాధారం. సమర్థ సద్గురు శ్రీ లాలాజీ సాహెబ్‌చేత మానవాళికి ప్రదానం చేయబడిన శ్రీ బాబూజీ మహరాజ్ మానవమాత్రుల కొరకు ఈశ్వరప్రాప్తికైన ద్వారాన్ని తెరచి తమ మమతా పూరితమైన ప్రేమతో హృదయాలను మురిపింపజేస్తూ, అందరి ప్రయోజనం కోసం తమ ప్రాణాహుతి శక్తి ప్రవాహాన్ని ప్రవహింపజేసి దివ్య స్నేహానుబంధానికి ఆహ్వానిస్తున్నట్లుగా ఉంది. అవతార పురుషులు ప్రకృతి కార్యనిర్వహణ నిమిత్తం, భూభారాన్ని తొలగించటానికే అవతరించబడ్డారు. వారు ఆ పనిని మాత్రమే చేశారు. ఎవరైతే వారిని గుర్తించగలిగి, వారినే ఆశ్రయించి అంటిపెట్టుకుపోయారో వారు మాత్రమే దివ్యత్వంతో ఉద్ధరించబడ్డారు. కాని శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్యమూర్తిత్వం (డివైన్ పర్సనాలిటీ) మాత్రం అలా కాకుండా మానవమాత్రులలో ఈశ్వరప్రాప్తి అను ఆర్తిని మేల్కొల్పి, తమ లక్ష్యాన్ని నెరవేర్చటానికి స్వయంగా తమ మమతామయమైన ప్రేమ సూత్రంతో అనుసంధానం చేసి ఉంచారు. నిత్యానందం, శాశ్వత శాంతి కంటే కూడా ఉన్నతమైన అంతిమసత్యం (భూమా) యొక్క వ్యాప్తిలో కూడా మనల్ని ప్రవేశపెట్టటానికే 'వారు' కార్యభారం వహించారు.

నాకు దివ్య గతులలో యాత్ర కల్పించి ఎంతో ఆదుర్దాగా నా శీఘ్ర ఉన్నతికి మార్గాలు ఎలా అన్వేషించారో నాకు తెలుసు. సమస్త మానవాళి శ్రేయస్సు కొరకు 'వారు' సహజమార్గ విధానం ద్వారా దివ్య సందేశం అందించారు.

కొన్ని సంవత్సరాలకు పూర్వం బాబూజీ నన్ను ఏ మహత్తర దశలలో విహరింపజేస్తూనే వాటిలో లయం కూడా చేస్తూ, అనంత వ్యాప్తిలోకి అనగా భూమా కేంద్రంలోకి తీసుకువెళ్ళారో, ఇప్పుడు వాటి వివరణ వ్రాసే సందర్భంలో మళ్ళీ ఆ స్థితులను నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. 'వారు' గ్రంథులన్నింటినీ తొలగిస్తూనే ఆ దశలలో పూర్తిగా యాత్ర చేసే భాగ్యం నాకు కల్పించినట్లు నాకు ఇప్పుడు అర్థమవుతోంది.

ఇది ఒక అలౌకికమైన అద్భుతంగా నేను అనుభూతి చెందుతున్నాను. అలాగే అసంభవమైనది కూడా ఎలా సంభవమయ్యిందో చూడండి! 'వారు' వాటి యొక్క రహస్యాన్ని బహిర్గతం చేయటానికి, ఒక్కొక్క గ్రంథి దశను నా ముందు వ్యాపింపజేసి, తమ కృపతోనే ధన్యమొందిన నా లేఖినిని లాలిస్తూ –"ఆగవద్దు. నేను అందరి శ్రేయస్సు కొరకు ఏ దివ్య కానుకను తెచ్చానో దానితో అందరి అదృష్టాన్ని ఫలింపజేయటానికే నీకు నా దివ్యస్పర్శను ఇస్తున్నాను. దాని వలన జనులు ఆధ్యాత్మిక క్షేత్రంలో వందలాదిగా ఈశ్వరీయ భాగ్యాలు అనుభవించగల భాగ్యశీలురు కావాలి" అని వల్లిస్తున్నట్లుగా అనిపిస్తోంది. ఈ 8వ గ్రంథి వాలకం చూస్తే వైరాగ్యంలో మునిగిపోయి, ఏదో పోగొట్టుకున్నదానిలాగా మాట్లాడుతున్నట్లు అనిపిస్తోంది.

ఈ 8వ గ్రంథి వైరాగ్య స్థితి యొక్క దేశం. ఎందుకంటే, ఇక్కడ ప్రపంచం అశాశ్వతమని, మిథ్య అనే భావం కలుగుతోంది. ఇది ప్రకృతి లీలలకు స్థావరమని కూడా నా అంతరంగానికి తెలుస్తోంది. ఇప్పుడు ఇక్కడ ఉన్న దశను చూసి వైరాగ్య శబ్ద మహిమ యొక్క సారాంశం తెలియటమేగాక, అద్భుతమైనదని కూడా నాకు అనిపిస్తోంది. వైరాగ్య శబ్దాన్ని విశ్లేషిస్తే వైర్ + రాగ్ అవుతుంది. వైర్ అనగా ద్వేషం, రాగ్ అనగా అనురాగం. కనుక ఈ దశ రాగద్వేషాలకు అతీతంగా ఉంటుంది. స్వచ్ఛమైన, పవిత్రమైన వైరాగ్య దశ ఇదే. ఈ క్షేత్రంలో పరిపక్వ స్థితి కలిగినపుడు ఆ వైరాగ్యానికి ఎంతో దృఢత్వం చేకూరి, ఈ ప్రపంచాన్ని ఆనంద దృష్టితో చూడాలని అనిపించినా చూడలేకపోయాను, ప్రయత్నించినా సాధించలేక పోయాను. నేను ఆలోచించి చూస్తే ఇప్పుడు వైరం (ద్వేషం) నా అంతరంగాన్ని ఏ మాత్రం తాకలేకపోతోంది. అందుకు కారణం నా బాబూజీ నా అంతరంగంలో వ్యాపించి ఉండటమే. అలాగే అనురాగం (రాగ్) కూడా నా అంతరంగంలో చోటుచేసుకోలేక పోతోంది. అలా ఎందుకంటే, నా మాలిక్, బాబూజీ స్వయంగా దానిని స్వీకరించి ఈశ్వరార్పణం చేసేసి ఉంటారు. ఇప్పుడు ఈ స్థితిలో నా దృష్టి నుంచి మాయ యొక్క ఆవరణ తొలగి 'దశ' స్వచ్ఛత పొందినట్లుగా తోస్తోంది. దీనికితోడు అత్యంత తేలికతనం నుంచి 'తనం' లేదా సూక్ష్మత్వం నుంచి 'త్వం' యొక్క భారం కూడా తొలగించినట్లు అయ్యింది. దైవిక శాంతియే నా స్వరూపం దాల్చిందా అన్నట్లు అయింది. ఏ భావంగాని, ఆలోచనగాని లేని అమాయక బాలికలాగ నేను ఇక్కడ నిలిచిపోయాను. ఇటువంటి పవిత్రతలో మునిగిన నా స్వరూపమే ఈ క్షేత్రానికి ప్రతిరూపంగా తయారైనట్లు అనిపించింది.

ఇటువంటి దశను గురించి నేను బాబూజీకి లేఖ వ్రాసినప్పుడు – "నీవు శ్రేష్టత్వం పొంది మాయ నుంచి అది నిన్ను తాకలేనంతగా తొలగిపోయావు. ఇప్పుడింక దక్కవలసింది ఏముంది, పవిత్రమైన ఈశ్వరుడుతప్ప. ఇపుడు నీ స్థితిని గురించి ఏమని వ్రాయను? నా స్థితి నీలో పునరావృతమవటం (ప్రతిబింబించటం) చూసి ఆనందిస్తున్నాను" అని వ్రాస్తూనే "నీ స్థితి స్వచ్ఛమైన వైరాగ్యరూపం దాల్చినట్లు శుభవార్త నందిస్తోంది. అనగా నీ స్థితి ఆత్మిక దశల దివ్యత్వంతో కూడిన రసానుభూతి నుంచి కూడా దాటిపోయింది" అని 'వారు' నాకు జవాబు ఇచ్చినట్లుగా జ్ఞాపకం ఉంది. నిజానికి ఆధ్యాత్మిక సాహిత్యం కొరకు సహజమార్గ విధానాన్ని ఒక దివ్యదర్పణం రూపంలో బాబూజీ ప్రవేశపెట్టారు. 'వారి' ఈ అలౌకిక పరిశోధనా ఫలితం ఎటువంటిది అంటే, నా అంచనా ప్రకారం వైరాగ్యం అనేది ఈశ్వరునితో సంబంధం కలిగి ఉన్న దశయే కాని వైరాగ్యం యొక్క పవిత్ర రూపం అనగా వాస్తవిక రూపం యొక్క శ్రేష్ట స్థితిలో,

ఈశ్వరీయ గతిలో లయమై ఉండి కూడా ఆ పరమానందంలో యోగం చెందటానికి కూడా విరక్తులమై ఉంటాము అనగా ఏమీ పట్టనట్లు ఉంటాము. ఈ స్థితిని గురించి బాబూజీకి –"నేను మీకు ఇప్పుడు నా దశను గురించే కాదు, ఈ దశ యొక్క దశను గురించి వ్రాస్తున్నట్లు ఉంది. ఎందుకో చెప్పమంటారా? నేనుగా దశను గురించియే వ్రాస్తున్నాను కాని దాని అనుభూతితో తాదాత్మ్యం చెందలేకపోతున్నాను (ఇమడలేక పోతున్నాను)" అని వ్రాశాను. ఈ 8వ గ్రంథిలో దైవికదశ వ్యాపించి ఉన్నట్లు దానిని చూసి వ్రాయవలసి ఉంది కాని ఇతరులు ఎవరో దానిని గురించి వ్రాస్తున్నట్లుగా అనిపించటంలోని అర్థం నాకు ఇప్పుడు తెలిసింది. అపుడు బాబూజీ నాకు వ్రాసిన జవాబులో "ఇప్పుడు మాయ యొక్క ప్రాబల్యం పూర్తిగా నీ దశ నుంచి తొలగిపోయింది. దాని నీడ కూడా నిన్ను తాకలేనంతగా దూరమైపోయింది" అని వ్రాశారు. ఇప్పుడింక చెప్పవలసింది ఏమిటంటే, ఈ 8వ గ్రంథి క్షేత్రంలో యాత్ర పరిసమాప్తమవుతూనే మనం మాయ ఆవరణ నుంచి తప్పించుకొనిపోయి, ఒక అమాయకునిలాగ పవిత్ర వాతావరణంలో నిలిచిపోతాము. సారూప్యత యొక్క హద్దు దాటిపోయినట్లు అవుతుంది.

## 9వ గ్రంథి

గ్రంథులను గురించి వ్రాసేటపుడు అనుపమానం, ఆశ్చర్యకరం అయిన ఒక దివ్య రహస్యాన్ని నేను చూస్తున్నాను. ఆదిశక్తి యొక్క ఆది స్పందన, ప్రతి గ్రంథి యొక్క కేంద్ర బిందువులోనూ మందకొడిగా అంతర్గతమై ఉంటుంది. అలా ఉండి ప్రతి పాయింట్ యొక్క ముఖ్య కేంద్రాన్ని చైతన్యపరుస్తూ ఉంటుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క కార్యపటిమ (సామర్థ్యం) దివ్యశక్తి యొక్క మహిమ చూసి నా మతిపోతోంది (విభ్రాంతి కలుగుతోంది). 'వారు' మనలో లక్ష్య ప్రాప్తి కొరకైన చైతన్యాన్ని ప్రతి పాయింట్ మరియు ప్రతి గ్రంథి యొక్క ఆది స్పందనతో యోగం కలిగిస్తూ వెళ్ళుతుంటే, దాని వలన బిందువులు మరియు గ్రంథుల యొక్క పూర్తిస్థితి మనలో లయమవుతూ ఉంటుంది.

ఈ 9వ గ్రంథి నన్ను ఇపుడు సాలోక్యత దశ వ్యాపించి ఉన్న చోటుకు తీసుకువచ్చింది. నేను ఏదో పరలోకంలో, నా ప్రియతముడు నివసించే లోకంలో జన్మించినట్లు అనిపిస్తోంది. ఇక్కడ మరొక విషయం తెలుస్తోంది. ప్రియతముడు ఉన్న లోకం మీద ప్రీతితో దానిని దర్శించాలనే కోరిక, ఎంతసేపూ స్థిమితంగా ఉండనివ్వదు. ఏ లోకం నుంచి, మనల్ని ఎవరు ఇక్కడకు తీసుకువచ్చారనే వ్యధ మన అంతరంగాన్ని ప్రశాంతంగా ఉండనివ్వదు. నా ప్రియతముడు నాకు కావల్సిందే అనే మొండిపట్టు హృదయంలో పాదుకొని వ్యాకులపరుస్తూనే ఉన్నప్పటికీ, వారు ఉన్నారనే భావనతో హృదయం సంతృప్తి చెందుతూ ఉంటుంది. మనస్సు కొంచెం ఊరట చెంది, నేను వారి కోర్కె ప్రకారం సేవ చేయటమే నా పని కదా అని సమాధానపడుతూ ఉంటుంది. సేవకునికి సేవ చేయటమే లక్ష్యంగా ఉండటం భావ్యం. వారిలోకం దొరికినమాట అటుంచి వారు అక్కడ ఉన్నారన్న నిరంతర భావం నాకు పిచ్చెత్తిస్తోంది. ఇపుడు గ్రంథి వ్యాప్తిలో యాత్ర చేస్తూ ఆ అనుభవం గురించి ఏమి వ్రాయలో, ఎలా వ్రాయాలో? నేను అడుగుపెట్టిన ప్రతిచోటా ఆ గ్రంథి ఏదో చెప్పాలని కోరుతోంది. ఎందుకో తెలుసా? ఎందుకంటే, నేను వేస్తున్న ప్రతి అడుగూ దర్శనం యొక్క

సామీప్యతను పొందుతోంది. ఈ స్థితి గురించిన అనుభూతి కలిగినపుడే, ఈ స్థితిలో ఎటుచూస్తే అటు శ్యామమయంగా (భగవంతునిమయంగా) కనిపిస్తోందని నేను బాబూజీకి వ్రాసిన విషయం నాకు ఇప్పుడు జ్ఞాపకం వస్తోంది. మనసులో ఒక వినమ్రతా భావం చోటు చేసుకుంది. దాని మూలంగా ఎదుటపడినవారు పెద్దలైనా, పిన్నలైనా వారికి వినమ్రతతో (సవినయంగా) ఆత్మ నివేదన చేస్తున్నటువంటి దశలోనే మునిగి ఉంటున్నాను. దీనికి కారణం ఇప్పుడు ఈ స్థితిని గురించి వ్రాస్తుండగా బోధపడింది ఏమిటంటే, నేను ముందు తెలిపినట్లుగానే ఇక్కడ వస్తువులుగాని, వాటి ప్రతిబింబాలు గాని ఏమీ కనిపించవు. అంతా ఒకే రకంగా ఉంటుంది. ఇంక ఇక్కడ ఉన్న స్థితి –అది (అక్కడ అంతా ఒక్కటిగానే కనిపించే దృశ్యం) నీ ముందు ఒకటి జరగబోతోంది అని చెబుతోంది. ఈ స్థితి ఆత్మ నివేదన యొక్క స్వరూపంగా మారి ప్రియతముని (ఈశ్వరుని) చరణాలమీద వాలిపోయినట్లుగా కావటానికి బహుశా ఇదే కారణమేమో! ప్రతి గ్రంథి యొక్క దశ ఎలా అనుపమాన మైనదిగా ఉందో వ్రాత కూడా అలాగే నిరాఘటంగా సాగిపోతూ ఉంది. ఇక్కడ ఎటువంటి పరిశుద్ధ రూపం ఏర్పడుతుందంటే, అది ఒక పరిశుద్ధ స్థితికి అద్దంలాగా అయిపోయి దానిలో ఏవైనా అవగుణాలు ప్రతిబింబిస్తాయేమో అని మధనపడటం కూడా జరగదు. అలా ఎందుకంటే, ఈ స్థితిని ఈశ్వరీయ పరిశుద్ధత అను గాజువంటిదిగాను, గుణాలు అవగుణాలు ప్రతిబింబించ నటువంటిదిగాను చెప్పవచ్చు. నాకు అప్పుడే అర్థమైంది, ఇక్కడ ఈర్ష్యాద్వేషాలు, స్వపర భేదభావాలు అన్నీ విశాల హృదయంలో లీనమైపోతాయని. బహుశా ఈశ్వరీయ పరిశుద్ధత (దైవీయ స్వచ్ఛత) వ్యాపించి ఉన్నందువలన, లోన బయట ఈశ్వరుడు అవతరించిన అనుభూతి కలిగి మన మనస్సు పరమానందంలో మునిగి ఉండటం మూలంగానే ఇలా ఉంటుందేమో! ఇప్పుడు మనం ఉన్నామనే భావం (ఉనికి యొక్క భావం) కూడా ఈ పరమానందంలో లయమైపోతూ ఉంటుంది. బహుశా అందుకే నేను నా స్పృహను కూడా నిలుపు కోలేని పరిస్థితికి లోనవుతున్నాను. మరి ముమ్ముందు ఎలా, ఏమి వ్రాయగలనో ఊహించలేకపోతున్నాను.

అది ఏమిటోగాని, ఈ గ్రంథి దశ యొక్క అనుభవం కూడా ఇప్పుడు నా విస్మృతి (మరపుస్థితి)లోకి వెళ్ళుతోంది. కాని నా బాబూజీ కృప వలన, అంతా స్మృతి రహితమైపోయి నా రూపం అంతటిలోను వ్యాపించి ఉన్న 'వారి' దివ్య స్వరూపమే తాను ఉన్నాననే భావం నింపుతూ నాకు మళ్ళీ మళ్ళీ చైతన్యం కలిగిస్తూ, దాని ఫలితంగా మిగిలి ఉన్న స్థితిని కూడా అంచనా వేసుకుంటూ పోయేటట్లు చేస్తోంది. నేను ఉన్నాననే భావం అనగా నా ఉనికి యొక్క జ్ఞానం (అహం)ను తమ దివ్య సౌందర్యంలో అంతర్లీనం చేసుకొని కూడా, మిగిలి ఉన్న స్థితి యొక్క అనుభవం కూడా నాకు కలిగించటానికి వారు తమ దివ్య రూపాన్ని విస్తరింపజేయటం ద్వారా వారి అపార ప్రేమను నేను పొందుతున్నాను. ఈ లేఖిని ఆగకుండా వ్రాయగలుగుతోంది కూడా.

ఇప్పుడు ఈ 9వ గ్రంథి కోశం నా ఎదుట ఉజ్జ్వలమైన కాంతితో ప్రకాశిస్తూ ఉంది. అలా ప్రకాశితమైన గ్రంథి తన వాణిని ఇలా వినిపిస్తున్నట్లుగా ఉంది: "నా వాస్తవికత నీ ప్రియతముని (బాబూజీ) దివ్య సహజమార్గ శిక్షణ దివ్యశక్తి ద్వారా ప్రజ్వరిల్లి వారికే అర్పితమైపోయింది. అందువలన నా దశ అనేది ఏదైతే ఉందో అది నీ కోసం విస్తృతరూపం దాల్చింది. దీనిని నీలోనే లీనం చేసుకొని నీ ప్రియతముడు (దివ్యమూర్తి) శ్రీ బాబూజీ మహరాజ్‌కే కైంకర్యం చేసుకొని వారిలోనే లయమైపోవాలి" అని. ఈ 9వ గ్రంథి ఈ విధంగా

నాకు సద్బోధ చేస్తూనే తన శక్తినంతటినీ కూడా సమర్పించి వేసింది. దానితో సాలోక్యత అను ప్రియమైన స్థితి కూడా నా స్మృతిపథంలో లేకుండా పోయింది. దాని సంపూర్ణ దశ మరియు శక్తి నాలో అంతర్నిహితమైపోయి బాబూజీలో లయావస్థను పొందినట్లు అయింది. అటువంటి దివ్యదృశ్యం ప్రత్యక్షమై కూడా నా విస్మృత స్థితిలోనే విలీనమైపోతూ, విప్పారి ఉన్న దశను 10వ గ్రంథి యొక్క సంపూర్ణ దశను నాలో ఇముడ్చుకోవటానికి అన్నట్లు నాలో చైతన్యాన్ని మిగిల్చి వెళ్ళింది.

## 10వ గ్రంథి

శ్రీ బాబూజీ మహరాజ్ నా పూర్వానుభవాన్ని పునరుక్తి చేస్తూ కలిగించిన చైతన్యం ద్వారా నా ముందు ప్రత్యక్షం కావించబడిన 10వ గ్రంథి తన రహస్యాన్ని ఏమని వివరిస్తోందో చూద్దాం. చైతన్యం నా కళ్ళు తెరిపించగానే చూసిన దృశ్యం ఆంతరికాన్ని సమ్మోహనపరచేదిగా ఉందని గ్రహించాను. నా ఎదుట విస్తరించిన 10వ గ్రంథి యొక్క ఒడి, నా జీవన సర్వస్వమైన శ్రీ బాబూజీ ప్రేమకు సాటిగా ఉండి చిరునగవుతో ఆహ్వానిస్తున్నట్లుగా ఉంది. ఆ దృశ్యం చూసి నాకు మాట రాలేదు, అన్నీ మరచి పోయినట్లయి నేను నిర్ఘాంతపోయి, బాబూజీని మరచిపోయాను. ఎదుట వ్యాపించి ఉన్న గ్రంథి యొక్క వ్యాప్తినీ మరచిపోయాను. ఈ పరిస్థితిని చూసి,  ఇక్కడ మరపు అనేదే దాని అసలు (వాస్తవిక) తత్త్వమని లేదా సమస్తమూ అదృశ్యం కావటమే ఈ ప్రాంతం యొక్క స్వభావం అని గ్రహించాను. అపుడు వెంటనే నా బాబూజీ ప్రేమాంచలమే నన్ను చేరదీసి – "నీవు స్పృహ తెచ్చుకో. నీ మతి పోగొట్టుకుని కూర్చున్నావు, అప్పుడే ఏం చూశావు? బాబూజీ నీ కోసం ఎదురు చూస్తున్నారు" అని హెచ్చరించినట్లయ్యింది. ఆ చైతన్యమే నన్ను నా మాలిక్ (బాబూజీ)కి సమర్పించగా నేను వారి ముఖారవిందాన్నే చూస్తున్నాను. అలా చేసి వెంటనే –"ఈ దివ్య తేజస్సు నీ అస్తిత్వాన్ని (ఉనికిని) అలంకరించి, దివ్యత్వంతో స్వచ్ఛపరుస్తూ, నీ వాస్తవిక స్వరూపాన్ని వికసింపజేస్తుంది. అప్పుడు ఏమవుతుంది? ఈ లోకాధిపతి యొక్క సామీప్యం పొందుతావు. నీలో దివ్య లక్ష్యం మందహాసం చేస్తుంది" అని చెప్పినట్లుగా ఉంది.

ఇప్పుడు 10వ గ్రంథి అప్రమత్తమై అక్కడ దాగి ఉన్న దివ్యదశ యొక్క రహస్యాన్ని తెలియజేస్తోంది. 9వ గ్రంథిని పరిశీలించిన తర్వాత అక్కడి దశతోపాటే దాని స్థాయికి చెందిన దివ్యశక్తి కూడా మనలో లయమైపోతుందని మనం ప్రత్యక్షంగా చూశాం. అప్పుడు బాబూజీ ఉనికి యొక్క భావం అప్పుడప్పుడు వారే మనలో కలిగిస్తూ ఉన్నట్లుగానే, ఇప్పుడు ఈ గ్రంథి గురించి వ్రాయటానికి నా లేఖినిని పురికొల్పుతున్నారు. ఇప్పుడు నాకు తెలుస్తున్న విశేషం ఏమిటంటే, సాలోక్యత దశ యొక్క అనుభూతి ఇక్కడ ఉన్న వ్యాప్తిలో కలగాపులగంగా ఉండి, ప్రియతముని లోకం మన స్వంత ఇంటిలాగే అనిపిస్తుంది. అంతేగాకుండా ఈశ్వరీయ సామీప్యత అనేది మనం ధరించిన దుస్తులుగా అయిపోయినట్లు ఉంటుంది. బహుశా అందుకే మనం వారి లోకంలో ఉండి అక్కడ ఉన్న స్పష్టతను ప్రత్యక్షంగా చూస్తూ ఉంటాము. అప్పుడు క్రిందకు చూసే ఆలోచన సమాప్తమైపోతుంది. నా బాబూజీ నాకు అక్కడి శక్తి మీద అధికారం ఇచ్చిన భావం కూడా అప్పుడప్పుడు

వ్యక్తమవుతున్నప్పటికీ, ఎలాగైనా సేవకుడు సేవకుడే, యజమాని యజమానియే కదా అని అనిపించింది. ఆశ్చర్యపరచే విషయం ఏమిటంటే, దీనుల పాలన (అనగా అభ్యాసుల పాలన), లౌకిక కార్య నిర్వహణ రెండూ ఏకకాలంలో సక్రమంగా జరుగుతున్న దివ్యస్థితిలో మనల్ని పోషిస్తున్నారు. వాస్తవానికి, అభ్యాసీని అనంతంవైపు తీసుకు వెళ్ళటానికి భారం వహించిన బాబూజీ, దివ్య బాలుని రూపంలోనే ధరణిపైన అవతరించారు. కాలం (యుగం) ఇప్పుడు వారికే సమర్పితమైపోయింది. వారిని కీర్తించే పరమానందంలోనే యుగం సమాధి స్థితి పొందినట్లుగా ఉంది. ప్రకృతి దివ్య శాశ్వత స్పందనతో తన్మయమై వారి ధ్యానంలోనే నర్తనమాడుతోంది. ఇక్కడ వ్యాపించి ఉన్న దృశ్యం –పుడమి పులకించిపోతున్నదని, ఆకాశం నయనాల్లో ఆనందాశ్రువులు నింపుకొని వారి దివ్య చరణ ద్వయాన్ని స్పర్శించి పునీతమవుతున్నదని తెలుపుతోంది. వాతావరణం సామ్యగతిలో సమస్థితినంది తన అస్థిత్వాన్నే మరచిపోయినట్లు ఉంది.

9వ గ్రంథి యొక్క దివ్య వ్యాప్తి దశను స్వంతం చేసుకున్న తర్వాత ఇప్పుడు ఈ 10వ గ్రంథి దేశంలో మాలిక్ నా ఆత్మ నివేదన స్వీకరించినట్లుగాను, ఈశ్వరీయ దేశంలో ఉండటానికి ఆజ్ఞాపించినట్లుగాను, శాశ్వతంగా తమకు సమీపంలోనే ఉండే పరిస్థితిని కూడా ప్రసాదించినట్లుగాను తలపింపజేస్తోంది. ఇప్పుడు నా అంతరంగం, ఇంక పొందవలసినది ఏమీ మిగల్లేదని లోలోన ఉప్పొంగిపోతోంది. 45 సంవత్సరాలకు పూర్వం నాలో ఇటువంటి స్థితియే కలిగినప్పుడు దానిని ఉద్దేశిస్తూ –"ఇప్పటివరకు బహుశా ఎవ్వరూ చేరనటువంటి ఈ స్థాయికి నిన్ను చేర్చినందుకు లాలాజీకి అభినందనలు; ఈశ్వరుడు సంకల్పం చేస్తే అతని దర్శనం కూడా నీ భాగ్యమవుతుంది" అంటూ లేఖ వ్రాశారు బాబూజీ.

ఇప్పుడు నేను ఈ స్వాభావిక గతి యొక్క తత్త్వం (భావం) కూడా గ్రహిస్తున్నాను. అది ఏమిటంటే, ఇక్కడ మన అంతరంగంలో ఈశ్వరదత్తమైన విశ్వాసం ఒకటి స్వతస్సిద్ధంగా కలుగుతూ ఉంటుంది. కాని అది మనం స్వయంగా కల్పించుకొన్నది కాదు. అది అంతరంగంలోని ఈశ్వరీయ శక్తి యొక్క స్థిరత్వం, అది ఉన్నదనే భావంపైన ఆధారపడినదిగానే ఉంటుంది. ఇలా ఎందుకో తెలుసా? ఎప్పుడైతే మన స్వరూపం యొక్క స్థానంలో ఈశ్వరీయత ఆక్రమిస్తుందో అప్పుడు ఆ స్థానానికి చెందిన అహం కూడా సమాప్తమైపోతుంది. ఆ కారణంగానే ఆత్మవిశ్వాసం యొక్క స్థావరం దివ్యతలమే (దివ్య దేశమే) అవుతుంది. ఇప్పుడింక ప్రాపంచిక జీవనం గురించి చెప్పాలంటే, అది అహంభావానికి అతీతమైనదిగాను లేదా అహం దరిజేరనివ్వనిదిగాను, గుణావగుణ రహితమైనదిగాను ఉండి, తన పరమానందంలోనే మునిగి మైమరచినట్లుగాను ఉంటుంది. ఈ దివ్యానికి చెందిన మరొక ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, శ్రీ బాబూజీ మహరాజ్ అనుసర అభ్యాసులమైన మనకు ఈశ్వరప్రాప్తి అను మహత్తర లక్ష్యాన్ని ఇవ్వటం వలన (ఈశ్వరీయ దేశంలోనే ఉంటూ కూడా లక్ష్యాన్ని అనుగ్రహించిన) మన బాబూజీ ఉనికి యొక్క భావనయే మనకు ఈ శ్రేష్టగతుల యొక్క భావనను కూడా జాగృతం చేస్తూ ఉంటుంది. 10వ గ్రంథికి సంబంధించిన అంతిమపాదం యొక్క దశను అవలోకిస్తే ఎలా ఉంటుందో చూడండి –శ్రీ బాబూజీ మహరాజ్‌ని గురించి ప్రేమమయంగా చర్చిస్తున్న సందర్భంలో కూడా నా నోరు మాట్లాడుతున్నట్లుగాని, నా ఆలోచనయే దానికి చెందినదైనట్లుగాని ఉండదు. చెవులు మాత్రం వింటున్నట్లు ఉంటుంది. ఇక్కడ ప్రియతమునితో ఐక్యం చెందే దశ కూడా లయమైపోవటం ప్రారంభమవుతుంది. నాకు జ్ఞాపకం వస్తూన్న మరొకటి ఏమిటంటే, నాలో ఏ ఇతర భావమూ లేకపోయినంతనే

"నీకు ప్రణామం కాకుండా అన్యులెవరికి ప్రణామమైనా అనుచితమే" అని నా దశ పలికింది. అది ఏమిటోగాని వాతావరణ పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఇప్పటివరకు కొనసాగిన స్థితి అంతా గ్రంథి మధ్యలో ఉన్న కేంద్ర స్థానంలోనే అంతరించిపోయింది. కాని నా జీవన సర్వస్వమైన బాబూజీ ప్రేమయే నాలో శాశ్వతంగా ఉండిపోయి నన్ను ముందుకు సాగిపొమ్మని చైతన్యపరుస్తున్నట్లుగా ఉంది. ఈ గ్రంథి యొక్క దివ్యశక్తిలో ఇపుడు మిగిలి ఉన్న జీవత్వాన్ని కూడా శ్రీ బాబూజీ పనితనం తనలో సంపూర్ణంగా లయం చేసుకోవటంలో నిమగ్నమైపోయింది- ఎప్పుడైనా నాకు స్పృహ కలిగినా కూడా నా జాడ దొరకకుండా పోవాలని. బహుశా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని బాబూజీ నాకు ఇలా వ్రాశారు: "ఏమీ లేదు; అయితే కొంచెం వెనకాలగా కొంచెం ఉన్నది. అది సూక్ష్మాతి సూక్ష్మమే కావచ్చు కాని అది కూడా మైనస్ (తగ్గింపు) కావాలి" అని. బాబూజీ యొక్క ఉత్తరం అందగానే 'అహం' భావం యొక్క ఆ స్మృతిలేని జీవత్వం కూడా (మైనస్) తరిగిపోసాగినా ఆ అలౌకిక దివ్య సన్నివేశం ఎన్నో సంవత్సరాల తర్వాత కూడా ఇప్పుడు నా కళ్ళకు కట్టుతోంది. ఇటువంటివి నా విషయంలో ఎన్నో జరుగుతూనే ఉంటున్నట్లు నాకు తెలుసు. బాబూజీ ఏదైనా విషయం గురించి వ్రాస్తూ ఉంటారు; దానిని నేను తెలుసుకున్నట్లు షాజహాన్‌పూర్‌లోనే ఉన్న 'వారు' ఆ విషయం గ్రహించగానే, చర్చించబడిన విషయం వెంటనే పరిష్కారమైపోతూ ఉంటుంది. ఇటువంటి సంఘటనలు, వారు ఆదిశక్తికి ప్రతిరూపం (చిహ్నం) అనీ, ఆ ఆదిశక్తి యొక్క శక్తికి వారే సర్వాధికారి అని తెలియజేస్తున్నాయోమోనని అనిపిస్తుంది. ఆహా! ఈ 10వ గ్రంథి యొక్క విలీనం కనుమరుగవుతూనే ఈశ్వరనామం యొక్క మహత్తును నాలో విలీనం చేసేసి పోయింది. ఇప్పుడింక 11వ గ్రంథి రహస్యాన్ని అందరికీ వివరించటం కోసం శ్రీ బాబూజీ మహరాజ్ నా లేఖినికి, తమ దివ్యస్పర్శను కలిగించారు. నన్ను ఆ గ్రంథి క్షేత్రంలో ప్రవేశపెట్టారు. దానిని నేను చూసి వివరించటానికి అన్నట్లుగా అక్కడి విలీన దృశ్యాన్ని వ్యాపింపజేస్తూ నా ఎదుట ప్రత్యక్షం చేసి నన్ను చైతన్యపరచారు. ఇప్పుడు ఈ 10వ గ్రంథి యొక్క సంపూర్ణ దశ, దాని శక్తి సహితంగా నాలో ఇమిడిపోయింది. కనుక నా లేఖిని 11వ గ్రంథిని గురించి ఏమి వ్రాయాలనుకుంటున్నదో చూద్దాం.

## 11వ గ్రంథి

"సమర్థవంతంగా నడిపించేవారు లేకుండా నడవటంలో మజా ఉండదు" అని అన్నారు బాబూజీ. శ్రీ బాబూజీ మహరాజ్ ఆ వాక్యానికి నన్ను ప్రత్యక్ష ఉదాహరణగా చేసి ఋజువు చేశారు. తమ దివ్య పరిశోధన ప్రారంభం నుంచి అంతిమసత్యం (భూమా) వరకు గల యాత్రను తమ సహజమార్గ విధానం ద్వారా పూర్తిచేయించిన శ్రీ బాబూజీ మహరాజ్, స్వయంగా భూమాకే ప్రతిరూపమై పృథ్వీమీద ప్రత్యక్షమయ్యారు. నేను వ్రాయబోతున్నది ఎటువంటి అద్భుత విషయమో చూడండి! ఆదిశక్తి యొక్క తొలి స్పందన (క్షోభ) ప్రతి గ్రంథి మధ్యలో ఉన్న కేంద్రంలో స్వల్ప చైతన్యం కలిగి ఉంటుంది. ఈ స్పందనయే గ్రంథి ముఖ్య కేంద్రంలో స్వల్ప చైతన్యం కలిగిస్తూ ఉంటుంది. శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క పని, శక్తి సామర్థ్యాల సూక్ష్మత్వాన్ని పరిశీలించినట్లయితే, 'వారు' తమ ప్రాణాహుతి ప్రవాహం ద్వారా మన అభ్యాసుల హృదయాలలో సుషుప్తావస్థలో ఉన్న ఈశ్వరప్రాప్తికై గల కోరికను చైతన్యపరుస్తూ ఉంటారు. క్రమంగా ఉన్నతి పొందుతూ

పురోగమిస్తున్న మన ఆంతరిక చైతన్యాన్ని, ప్రతి బిందువు, ప్రతి క్షేత్రం మరియు ప్రతి మండలం యొక్క ముఖ్య కేంద్ర బిందువులో స్థిరపడి ఉన్న ఆ ఆది చైతన్యంతో యోగం కలిగిస్తూ ఉంటారు. దాని వలన వాటి స్థితులన్నీ వికసిస్తూ పోతూ ఉంటే, మనం మన బాబూజీ ప్రేమలో లీనమై ప్రతి స్థితిలోనూ లయమైపోతూ ఉంటాము. అది ఎలా ఉంటుందంటే, ఆ స్థితియే మనలో లయమైపోతున్నట్లుగా ఉంటుంది. ఆత్మబంధువులారా! ఇప్పుడు 11వ గ్రంథి యొక్క స్థితి విస్తరించి ఉంది కనుక ఆలకించండి.

ఇక్కడ అడుగుపెడ్తూనే వినాశమనేది లేని అనంతమే అనగా శాశ్వతమైన అనంతమే వ్యాపించి ఉన్నట్లు కనిపిస్తుంది. ఇక్కడ ఈ విధమైన వ్యాప్తి ఉందంటే, అసలది ఏమైవుంటుందో తెలుసుకోవాలనే ఆలోచన మనస్సులో కలుగుతోంది. అలా ఎందుకవుతోంది అంటే, అక్కడి ప్రతి అణువులోనూ ఆకర్షణ ఉంది. ఆ ఆకర్షణ కూడా ఎంతో మధురానుభూతి కలిగిస్తూ, అనంతం యొక్క ప్రేమ స్పర్శయే నన్ను అనురాగంతో అంతటా కలియద్రిప్పుతున్నట్లుగా ఉంది. ఈ క్షేత్రానికి చెందిన ప్రియవాణిని అనగా ప్రేమ, శక్తి, దివ్యమధురిమ అన్నింటినీ ఈ దివ్యాకర్షణయే నాలో ధారాపాతంగా ప్రవేశపెట్తోందని అనిపిస్తుంది. అందువల్లనే మనం భక్తి, జ్ఞానం మొదలైనవాటి నిమిత్తం లేకుండా, ఈ దివ్యాకర్షణ సహకారంతోనే పురోగమిస్తాం. మరి నా పరిస్థితి ఏమిటో చూడండి! ఈ క్షేత్రంలో దేనిలోనైతే ఈ స్థితిని పొందుతూ వెళ్ళుతున్నానో, ఆ పొందుతున్నది నేను కాదు అనిపించినటువంటి స్థితిలో నిలబడి చూస్తూ ఉండిపోయాను. ఆకర్షణ ద్వారా ఈ క్షేత్రం యొక్క స్థితి, శక్తి అన్నీ నాలో ప్రవేశిస్తూ ఉంటే నేను ఎలా వ్రాశాననుకుంటున్నారో! అయితే వినండి. ఈ రహస్యం మాత్రం ఎందుకు రహస్యంగా ఉండిపోవాలి! **“మీ కస్తూరి అనగా ఈ ప్రపంచానికి చెందిన కస్తూరి ఎప్పుడో మరణించింది; ఇప్పుడు ఉన్న కస్తూరి ఎవరో ఆమె నాది. అనగా ఈమెలో ఇప్పుడు జీవత్వం యొక్క ఛాయ లేదు”** –అని శ్రీ బాబూజీ మహరాజ్ నా తండ్రిగార్కి వ్రాసినట్లుగానే ‘వారి’ మాటల్లోని యదార్థం ఈ గ్రంథిలో వ్యాపించి ఉన్న దశనుబట్టి మనకు తెలుస్తుంది. అనగా ఈశ్వరుడు అనుగ్రహించిన ‘వాస్తవిక స్వరూపమే’ ఇటువంటి దివ్యదశలను పొందటానికి అర్హమైనదిగా ఉంటుంది; భౌతిక రూపం నామమాత్రంగా ఉండిపోతుంది. అయితే ఈ దివ్య సౌభాగ్యాన్ని శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య సామర్థ్యమే మనకు ప్రసాదిస్తోంది. దశల యొక్క అనుభూతి పొందే సామర్థ్యం, అనుపమానమైన దివ్యగతుల యొక్క దివ్యానుభూతుల పరమానందం యొక్క యోగం లీలగా ఉన్నదే అయినా దానిని మనం పొందుతాము. విరాట్ మరియు బృహత్తరమైన దివ్య యోగం కూడా సహజమార్గంలో బాబూజీ మనకు అనుగ్రహించటం ఎంతో దివ్యమైన ఆశ్చర్యకర విషయం. లేఖిని సిద్ధమై పైన చెప్పిన వ్యాప్తిని గురించి వ్రాసిన తర్వాత నేను తెలివి తెచ్చుకొని చూడగా, బహుశా ఇక్కడి దివ్యాకర్షణ నా నుంచి, సర్వస్వమూ సంగ్రహించి తనలో విలీనం చేసేసుకున్నదేమోనని అనిపించింది. ఇంక మిగిలిందల్లా గాఢమైన అనుభూతి, తెలియని బాధ, తాకని వేదన – ఇవి తమ గురించి చెప్పమని నన్ను ప్రేరేపిస్తున్నాయి. ఇక్కడ ఉన్న అద్భుతమైన విషయం ఏమిటంటే, శాంతి, సంతోషం, బాధ మరియు తపన –ఇవన్నీ సమత్వం చెందిపోతాయి; అనగా ఒకటిగా అయిపోతాయి. అంటే ఒక విధమైన సామ్యానుభవం లేదా సమభావం కలుగుతుంది. ఆనందానికి పొంగిపోవటం, బాధకు కృంగిపోవటం వంటివి ఉండవు. అనగా ఒకవైపు పరమానందం యొక్క రసానుభూతి, సౌఖ్యం ఉండి, మరోవైపు బాధ, తపన ఉండి పరస్పరం వ్యతిరేక దిశలకు చెందినవే

అయినప్పటికీ అన్నింటి భావం ఒకటే అన్నట్లుగా ఉంటుంది. దీనికి కారణం మీకు తెలుసుకోవాలని అనిపిస్తుంది కదా! అది ఏమిటంటే, కలయిక అనే శాశ్వత పవిత్ర భావన మూలంగా మనకు ఆ తపన, కలయికలు రెండూ ఒకటిగానే అనిపిస్తాయి. ఇంకో విధంగా చెప్పాలంటే, భక్తి, ప్రేమ, తపన, కలయిక (ఐక్యం) అనేటటువంటివేవీ కూడా మన దశను చేరలేవు సరిగదా కనీసం స్పర్శించలేవు కూడా. ఇంకా చెప్పాలంటే, దివ్యసాక్షాత్కారం యొక్క సాఫల్యం సిద్ధించాల్సి ఉన్నందువలన అన్నీ ఒకటైపోతాయి. ఇంకొక విషయం కూడా ఇక్కడ చెప్పవలసింది ఏమిటంటే, ఈ అనంతత్వం యొక్క క్షేత్రంలో ఇక్కడి స్పర్శ ఏ వస్తువుకు ఏమాత్రం కలిగినా సరే అది కూడా అనంతత్వాన్ని తాకుతుంది. అలా జరిగినట్లయితే మానవ శరీరం దానిని భరించటం అసంభవమవుతుంది కనుక సాహసం చేయలేము. అధైర్యానికి చెందిన ఈ అంతిమ ప్రాంతాన్ని నేను తాకినప్పుడు నా పరిస్థితి గురించి బాబూజీ తమ లేఖలో వ్రాసిన సంగతి నాకు ఇప్పుడు జ్ఞాపకం వస్తోంది. వారు "సాధ్యమైనంతవరకు నీవు పూజగదిలో పూజాపీఠం ముందు కూర్చొని ఉండు. అది నీకు మేలు చేస్తుంది. విషమస్థితి నుంచి బయటపడటానికి లాలాజీ నీ సంరక్షణ భారం వహించారు" అని వ్రాశారు. పృథ్వి ఎన్నడైనా ఇటువంటి దివ్యవిభూతి (దివ్యతామూర్తి) యొక్క పాదస్పర్శ పొంది ఉంటుందా? లేదు. ఇటువంటి అద్భుతం సాధించటానికి స్వయంగా 'భూమా'యే భూమి మీదకు దిగి వచ్చింది. ఇప్పుడు ఇక్కడి ప్రతిదశా సామ్యావస్థలోనే ఎందుకు ఉంటుందో మీకు తెలిసే ఉంటుంది. శ్రీ బాబూజీ మహరాజ్ ఈ నిజాన్ని నిరూపించటానికే ఈ గ్రంథి యొక్క అనంత వ్యాప్తిని దర్శింపజేయటం కోసమే నా కలయికలో ఈ అధైర్యాన్ని కలిగించారు. ఎందుకంటే, ఈ క్షేత్రంలో ఏ దశ కలిగినా అది ఆ హద్దుకు బయట అనంతం యొక్క స్పర్శనే పొందుతుంది. అది జరిగిన రెండు రోజుల తర్వాత శ్రీ బాబూజీ మహరాజ్ ఈ గ్రంథి క్షేత్రం యొక్క ముఖ్యకేంద్రంలో నా దశను పూర్తిగా లయంచేసివేశారు. అపుడు నేను వారికి వ్రాసింది కూడా ఇదే– "బాబూజీ, రెండు రోజుల తర్వాత, నా దశయే కాకుండా నేను కూడా పూర్తిగా స్పందనా రహితమైపోయాను. శబ్దం వింటున్నాను కాని స్పందన ఉన్నట్లే తెలియటం లేదు. కాళ్ళు, చేతులతో పనిచేస్తూనే ఉన్నాను కాని యాంత్రికంగా మాత్రమే అనిపిస్తుంది. నా సిస్టమ్ అంతా తెరుచుకుపోయింది గాని అది ఎలా జరిగిందో నాకు తెలియదు" అని వ్రాశాను. దీని ఆంతర్యం ఇంతకాలం తర్వాత ఈ రచనా సమయంలో అర్థం చేసుకోగలిగాను. అది ఎలాగో తెలుసా? నా సాధనా కాలంలో ప్రతి దశ, ప్రతి కేంద్రం మరియు ప్రతి మండలంలోను నన్ను యాత్ర చేయిస్తూ, నాకు శక్తిని నింపుతూ నన్ను లక్ష్యంలో లయంచేయాలనే పట్టుదల నా బాబూజీకి ఉండేది. అయితే 'వారు' ఇప్పుడు సమస్త మానవాళికి ప్రతిదశ, ప్రతి మండలంలోను లీనం కావటాన్నీ, అక్కడి శక్తిని గురించి వివరించదలచుకున్న దానిని, వ్రాయటం ద్వారా నా లేఖిని కూడా భాగ్యశాలి అని అనిపించుకుంటుంది. అలాగే ఇప్పుడు చెప్పవలసింది ఇంకా ఉంది. ఈ క్షేత్రంలోని పూర్తి దశను నాలో సంపూర్తి చేసి, దానికితోడు మధ్యకేంద్రంలోనూ పూర్తిగా లయమైపోయాక, ఎప్పుడైతే 'వారు' నన్ను కుదిపివేశారో అప్పుడు నాలుగు దిక్కులా వాస్తవికత వ్యాపించి ఉండటం నేను చూశాను. మళ్ళీ స్పృహ వచ్చిన తర్వాత చూసేసరికి బాబూజీ నన్ను 12వ గ్రంథిలో ప్రవేశపెట్టివేశారని తెలుసుకున్నాను. ఈ గ్రంథులనేవి మానవ మాత్రలకు శ్రీ బాబూజీ మహరాజ్ ప్రసాదించిన అనుపమ అనురాగం మరియు దివ్యప్రేమలకు సర్వోత్కృష్ట ప్రతీకలు (చిహ్నాలు) కనుక నిజం చెప్పాలంటే, వీటికి గ్రంథి అనే శబ్దం ప్రయోగించటానికి మనస్కరించటం లేదు.

దైవం అనుగ్రహించుగాక! ఇప్పుడింక మన మందరమూ 'వారి' దివ్యప్రేమలో, మన ఆంతరిక ఈశ్వరప్రేమ ప్రవాహాన్ని యోగింపజేసినట్లయితే, ఈ దివ్యగతుల పరమానందసారంలో తడిసి ముద్దయై, మన మానవ జీవితం ధన్యమవుతుంది. ఈ విధంగా మనం 'వారి' దివ్య సంకల్పాన్ని సఫలీకృతం చేయటానికి ఈ దైవ కార్యంలో సత్‌యుగ సౌందర్యాన్ని యోగింపచేద్దాం. (వారికి సహకరించుదాం).

# 12వ గ్రంథి

బాబూజీ మహరాజ్‌నే కోరుకుంటున్న నా లేఖిని ఇపుడు 12వ గ్రంథి దశను వివరించేముందు సారూప్యత దశ యొక్క ముఖ్యమైన, విభిన్నమైన స్థితుల గురించి వ్రాయటం అనివార్యమని భావిస్తోంది. ఎందుకంటే, మౌనంగా ఉన్న దివ్యశక్తిలో ఇప్పటివరకు ఏఏ ఆధ్యాత్మిక దివ్య దశలు సంప్రాప్తమయ్యాయో అవి అన్నీ లయమైపోతూ వచ్చినట్లు, ఇక్కడ వ్యాపించి ఉన్న దానినిబట్టి అనిపిస్తోంది. అనగా సామీప్యత యొక్క ప్రేమానందంలో స్నానమాడిన పరిశుద్ధ దశ, సారూప్యతలో స్వయంగా తద్రూపం (అదే రూపం) చెందిపోవటమన్న మాట. అనగా ఈశ్వర సామీప్యతా ప్రసన్నం, భక్తి, ప్రేమ ఇంకా వీటి ద్వారా మనలో కలిగిన పవిత్ర లయావస్థ యొక్క అనుభూతులు –అన్నీ లయమైపోవటమే! లయావస్థ ఫలితంగా కలిగిన తద్రూపం (అదే రూపం) చెందటంతోపాటు తత్‌శక్తి అనగా ఆ శక్తి కూడా మనలో కలిసిపోతూ ఉండటం, అలాగే సాలోక్యత యొక్క పరమానందంలో మైమరచిన పరమదశతో ఔన్నత్యం పొందటం ద్వారా లయమైపోవటం అనే దివ్య కానుక సిద్ధించిన స్థితి –అన్నీ కూడా ఇక్కడ స్వతహాగా లయమైపోతూ ఉంటాయి. ఇలా ఎందుకంటే, ఇక్కడి మౌనశక్తి యొక్క, అర్థం ఎక్కడో అక్కడ ఆదిశక్తితో యోగం చెందుతున్నట్లు నాకు తెలిసింది.

శ్రీ బాబూజీ మహరాజ్ తరచుగా ప్రతి స్థానం, ప్రతి పాయింట్ (బిందువు) వద్ద సారూప్యత అను శబ్దం ప్రయోగించారు. నేను కూడా వారికి నా ఉత్తరాలలో ప్రతి పాయింట్ యొక్క యాత్రాస్థితిలోనూ, ప్రతిమండలంలోనూ –"ఫలాన ఈ దశ ఇపుడు నా స్వరూపమే (సారూప్యమే) అయిపోయినట్లు ఉంది" అని వ్రాశాను. దీని వలన సారూప్యత దశ యొక్క అర్థం విభిన్న ఆత్మిక దశల కోసం ఎలా ప్రయోగించాల్సి వచ్చిందో, అలాగే ముఖ్య సారూప్యత దశ తద్రూపం (అదే రూపం) చెందవలసే ఉంటుందని నాకు అనిపిస్తోంది. ఇప్పుడు సందర్భానికి వద్దాం –మొట్టమొదట నేను భౌతిక రూపానికి సంబంధించినంతలో సారూప్యత శబ్దం ప్రయోగించినప్పుడు, నా రూపంలో 'వారి' దివ్య స్వరూపమే లీనమై ఉన్నట్లుగా అనిపించేది. మరి దానిని బాబూజీది అనండి లేదా ఈశ్వరునిది అనండి –అలా నా మీద ఎటువంటి ప్రభావం ఉండేది కాదు. ఎందుకంటే, ఎప్పుడైతే మన భౌతిక దృష్టి, వారి (బాబూజీ) భౌతిక దివ్యస్వరూప సామీప్యత యొక్క ప్రియమైన అనుభూతిలో అడుగుపెడ్తుందో అప్పుడు తన భౌతికరూప రసగంధాదుల నుండి శాశ్వతంగా విముక్తి పొంది (విస్మృతి కలిగి) తననే మరచిపోయినదవుతుంది. కాని ముమ్ముందు ఎప్పుడైతే సాయుజ్యావస్థ (లయావస్థ) వస్తుందో అప్పటి నుంచీ మనలో దివ్య స్వరూపం అనగా బాబూజీ స్వరూపం అను భావన కూడా కలగదు. హృదయంలో ఆవిర్భవించిన దైవంలో మనం లీనమైపోయినప్పుడు ఇంక రూపం యొక్క అనుభూతి ఎందుకు

ఉంటుంది! దీని అర్థం ఏమిటంటే, ఇక్కడ నుండే లయావస్థ (అంటే ఫనాయత్) మనకు వరప్రసాదంగా లభిస్తుంది. ప్రతి దశలోనూ లీనమై ఉంటూ ఆ దశ మన కణకణంలోనూ వ్యాప్తమై ఉండటం, అణువణువూ ఆ దశతో నిగ్గుతేలడం అనగా దశ యొక్క స్వచ్ఛతలో స్వచ్ఛమవుతామనే రహస్యాన్ని నేను ఇప్పుడు తెలుసుకున్నాను. ఈ స్థితినే నేను శ్రీ బాబూజీ మహరాజ్‌కు వ్రాసిన ఉత్తరాలలో –"దశయే నా స్వరూపంగా మారిపోయింది" అని వ్రాశాను.

ఇదే విధంగా ఎప్పుడైతే హృదయ మండల యాత్ర సమాప్తం కానుందో అప్పుడు దివ్య విరాట్ ప్రతిబింబం యొక్క శాశ్వత (సత్) స్థితి వచ్చింది. అపుడు బాబూజీ ఆ దివ్య విరాట్‌లో అనగా మైండ్ రీజియన్‌లో తమ కృపతో శాశ్వతత్వాన్ని ('సత్'నే) లయం చేయటం ప్రారంభిస్తారు. తన అస్థిత్వ భావన యొక్క దృష్టి, దశ మీద పడనప్పుడు ఇంక ఎదుట వాస్తవికతయే (సత్యత్వం) వ్యాపించి ఉంటుంది. అనగా ఈశ్వరుడు సర్వవ్యాపి అని ఈ దశ మనకు ప్రత్యక్షానుభవం కలిగిస్తున్న విషయం కూడా నా దృష్టికి వచ్చింది. ఇంతేగాకుండా ఎప్పుడైతే ఈ స్థాయి వరకు ఈ విరాట్ దశలో మన లయావస్థ అవుతుందో, అనగా మన అస్థిత్వం దాని నుంచి బయటకు రాదో, అప్పటి నుండి హిరణ్యాగర్భ యొక్క విరాట్‌గతి మనల్ని తనలో దాచేసుకుంటుంది, అంటే లయం చేసేసుకొంటుంది. అలాంటి అనుభవం కలిగినపుడే నేను శ్రీ బాబూజీ మహరాజ్‌కు వ్రాసిన ఉత్తరంలో –"ఇప్పుడు దివ్య విరాట్‌గతియే నా స్వరూపమైపోయింది. బ్రహ్మాండమంతా నా శక్తితోనే ఉద్భవించినట్లు ఉంది. సూర్య చంద్రులు, ఆకాశం, పృథ్వి –అన్నీ నా శక్తితోనే ప్రకాశిస్తున్నాయి" అంటూ వివరించాను. మళ్ళీ ఇంతకాలం తర్వాత ఇప్పుడు నేను పైన ఉదహరించిన లేఖా సమయంలో పొందిన దశనే చూస్తున్నాను.

ఇప్పుడు బాబూజీ మీకు ఏమి చెప్పదలచుకున్నారో నాకైతే తెలియదుకాని నా లేఖిని మాత్రం సిద్ధంగా ఉంది. అది వ్రాస్తే నాకు కూడా చదివే అవకాశం కలుగుతుంది. అంతరాళంలోని దీర్ఘకాలంనాటి దశల పూర్ణజ్ఞానం కూడా నాకు లభిస్తుంది. ఎందుకంటే, ఆ సమయంలో (నా సాధనాకాలంలో) నా బాబూజీ నన్ను ప్రతి స్థితి యొక్క పరమానంద సాగరంలోనూ ముంచి లయం చేశారు. దాని వలన ఎన్నో ఆవరణలు (రూపాలు) మారుతూ ఈశ్వరీయ రంగులో రంగు వేసుకుంటూ దివ్య సాక్షాత్కారం పొందటానికి అలా చేశారు కాని, అప్పుడు వాటి గురించిన అవగాహన / జ్ఞానం లేకపోయింది.

ఇప్పుడింక అంతిమ సారూప్యత దశ వస్తుంది. శ్రీ బాబూజీ మహరాజ్ తమ సహజమార్గ విధానంలో ప్రవేశపెట్టిన ఈశ్వరప్రాప్తి అను విశిష్ట లక్ష్యాన్ని పొందటానికి సిద్ధం చేసేదిగా ఉంటుంది ఆ దశ. అనగా ఈశ్వరీయ దేశంలో నేను నివసించటానికి యోగ్యంగా రూపొందించేదే ఈ దశ. ఇప్పుడు ఇక్కడ ఉన్న దివ్యపవనం యొక్క హెూరు కలిగించే వణుకును గురించి ఏమని వర్ణించను! ఇక్కడ తన ప్రియుని గ్రామమే చేరిపోయినట్లనిపిస్తుంది. బాబూజీ ఈ వార్త నాకు ఎలా తెలియజేశారో మీకు తప్పకుండా చెప్తాను– "నీవు ఇల్లు చేరిపోయావు. ఇంకేం కావాలి? ఇంటివారి దర్శనం అనగా ఆ దివ్యసాక్షాత్కారం కూడా శ్రీ లాలాజీ సాహెబ్ నీకు ఏదో ఒక రోజున అనుగ్రహించటానికి నిర్ణయించుకున్నారు" అని బాబూజీ తమ లేఖలో వ్రాశారు. ఈశ్వరీయ సారూప్యత యొక్క అనుభూతిలో కూడా ఎప్పుడైతే బాబూజీ నాకు లయావస్థను ప్రసాదించారో అప్పటినుంచి ఆ శక్తిలో నాకు ప్రవేశం కలిగినట్లు అనుభవం కాసాగింది. బహుశా 12వ

గ్రంథి యొక్క వివరణ దశను పొందాకనే కవితా రూపంలో నా అంతరంగం గానం చేసింది– "శక్తి రూపంలో జీవిస్తున్నాం. ఇంకేమి కావాలి" అని. కబీరు ఈ దశను గురించి, "రాముడు నావాడు, నేను వారి పెండ్లి కుమార్తెను" అని వర్ణించాడు. ఈ దైవిక గ్రంథులలో దాగి ఉన్న దివ్యదశల నిక్షేపం గురించి నేను ఏమి వర్ణించగలను! ఈ మహిమ చూడండి! ఇక్కడ బాబూజీ కొద్ది క్షణాల్లోనే నన్ను దివ్యసాక్షాత్కార స్థితి సహితంగా ఈశ్వరీయ కేంద్రంలో మునక వేయించి బయటకు తీయటం ఎలా ఉందంటే, ఈశ్వరుని ఒడిలో కూర్చోబెట్టి అక్కడి నుంచి లేపి శాశ్వతమైన (సత్యమైన) సహజధారలో ప్రవేశపెట్టినట్లుగా నేను చూస్తున్నాను. ఆ సన్నివేశం ఎలా ఉందంటే, నా అస్తిత్వం అంతా లీనమైపోయి ఐడింటిటీ (గుర్తింపు) మాత్రం తానే స్వయంగా –నీవు ఉన్నావు కాని నీ బాబూజీలో లీనమైపోయి ఉన్నావు– అని నాకు చెపుతున్నట్లుగా అనిపించింది. "మనం ఎలా అయిపోవాలో అలాగే అయిపోవాలి" అని శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పినది నాకు ఇప్పుడు విశదమైంది. అభ్యాసులారా! ఈ గ్రంథి సమాప్తమవుతూ మరో దృశ్యాన్ని నా ముందు ప్రదర్శిస్తోంది. అది ఏమిటంటే, ఇక్కడ సాయుజ్యత యొక్క దశ మాత్రమే మిగిలిపోయినట్లుగాను, ఇంకా విస్మృతి అనగా స్పృహ లేకపోవటమనేది కూడా కలగనట్లుగాను తెలుస్తోంది. ఇంకా వ్రాయవలసింది ఒకటి ఉంది. అది ఏమిటంటే, ఇక్కడ ఉన్న (సాదగీ) నిరాడంబరతే దీని సౌందర్యమై ఉంటుంది. అనగా అసలు అయినదే 'అసలు'గా (అనగా వాస్తవమైనదే వాస్తవంగా) వ్యాప్తమై ఉంటుంది. కాని ఇప్పుడు బాబూజీ నా లేఖిని స్థానంలో నాకు తమ ఆశీర్వదించే హస్తంతో దివ్య స్పర్శను కలిగించి నా స్పృహను మేల్కొల్పుతూ– "చేతులు చాచి నిన్ను ఎవరు ఆహ్వానిస్తున్నారో, ఏ ఆకర్షణ నీకు స్నేహార్ద్రత వ్యక్తం చేస్తోందో కొంచెం స్పృహలోకి వచ్చి చూడు" అని అన్నారు. అప్పుడు నా స్పృహ, స్పృహను తెచ్చుకొని చూసేసరికి 13వ గ్రంథి క్షేత్రం యొక్క ముఖద్వారం నన్ను ఆహ్వానిస్తున్నట్లుగా అనిపించింది.

## 13వ గ్రంథి

ఈ 13వ గ్రంథిలో శ్రీ బాబూజీ మహరాజ్ ప్రవేశపెట్టేశారు కాని నా స్పృహకు, వెనక్కుపోయి చూడటం మంచిదికాదని తోచింది. అయితే ఏం చేయాలి? ఇప్పుడు నా స్మృతి (స్పృహ) నా ఎదుట బాబూజీ రూపంలో నిలబడి దరహాసం చేస్తూ ఏం చెబుతున్నదో దానినే వ్రాయాలనుకున్నాను. నేను చూస్తున్నది ఏమిటంటే, ఇక్కడ ఒక రకమైన జీవితం –ఎన్నడూ మరణం ఎరుగని జీవితం వ్యాపించి ఉంది. అది సత్ (శాశ్వతత్వం) రూపంలో సమస్థాయిలోనే వ్యాపించి ఉంది. బాబూజీ చెప్పిన ఈ మాటలు –"నేను కేవలం పెద్దవి, ముఖ్యమైనవి అయిన గ్రంథులను మాత్రమే నా పరిశోధనకు స్వీకరించాను. ఉండటానికైతే లెక్కలేనన్ని గ్రంథులు ఉన్నాయి" అనేవి ఇప్పుడు నా అవగాహనకు వస్తున్నాయి. ఏ క్షేత్రంలోనైనా సరే దాని ముఖ్య దశ (అవస్థ) వచ్చేసరికి ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. వాటిని లెక్కించటం కూడా సాధ్యంకాని పని అని మీరు తెలుసుకోవాలి. ఒక క్షేత్రంలో యాత్ర పూర్తయిన తర్వాత ఏ అవస్థ వస్తుందో అదే ఆ క్షేత్రం యొక్క పరిపక్వ అవస్థ అనగా దాని జీవితం అవుతుంది. అందువలన ఏ క్షేత్రస్థితి యొక్క అనుభూతిది

అయినా సరే దాని వేడి మనకు కలుగుతూ ఉంటే అప్పుడది అక్కడి ముఖ్య జీవితం లేదా అవస్థతోనే సంబంధించినదిగా చెప్పవలసి ఉంటుంది. ఈ 13వ గ్రంథి వ్యాప్తిలో ఆకర్షణ లేకపోయినప్పటికి కూడా ఇప్పటివరకు పొందిన ప్రతి దశ తన లయా అవస్థతోపాటు స్వతహాగానే విలీనమైపోతూ తన వేర్పాటును కోల్పోతుంది. "దశ యొక్క కారణం మరియు దశ, ఒకదానినంటి మరొకటి నడుస్తూ ఉంటాయి. కాని దశ అనేది తన దివ్యకారణంలో విలీనమైపోయే టటువంటి ఒక మజిలీ (తావు) వస్తుంది. దానినే ఇక్కడ, లయావస్థ కూడా లయమైపోతున్నట్లుగాను, సాక్షాత్కార దశ కూడా లయమైపోతున్నట్లుగాను చెప్పుకోవచ్చు" అని బాబూజీ వ్రాసిన విషయం ఇపుడు నాకు జ్ఞాపకం వస్తోంది. దానినే ఇంకొక విధంగా ఇలా చెప్పుకుందాం: 'అహం' అను శబ్దంలో 'అ' అను అక్షరం తర్వాత 'హ' అను అక్షరం ఉన్నాయి. ఆ రెండూ కలిసిపోతే మిగిలేది 'ం' (శూన్యం, బిందువు) మాత్రమే. ఈ శూన్యం అనగా 'ఏమీలేదు' అను దానిని 'ఉన్నది'గా చేసి బాబూజీ మనల్ని కేంద్ర మండలంలో ప్రవేశపెట్టారు. అనగా అహం యొక్క రహస్యం కూడా ఇప్పుడు స్పష్టమైపోతోంది. పైన చెప్పిన (పద విభజన) దశారూపంలో అనగా 'అ' యొక్క అర్థం 'లేదు' అని, 'హ' అర్థం 'హమ్' (హిందీలో) అనగా మనం అని విశ్లేషణ చేస్తే ఇంక మిగిలిపోయింది సున్న = శూన్యం, 'ం' లేదా బిందువు. దాని అర్థం 'ఏమీలేదు' అని. ఏమీలేకపోయి మనం ఈ బిందువుని (ఐడింటిటీని) కూడా, తమ సంకల్పం అనే నావలో తీసుకువెళ్ళి సెంట్రల్ రీజియన్‌లో ఈదించటానికని నా బాబూజీ ఉన్నదని తలపింపజేస్తూ ఉంటారు. శ్రీ బాబూజీ మహరాజ్ ద్వారా కనుగొనబడిన అహం యొక్క 16 వలయాలు ఈ క్షేత్రంలో విలీనమైపోతాయి. కబీరు యొక్క శ్రేష్టానుభూతికి చెందిన "16 శంఖాలపై తలగడు నాది" అను పద్యపాదం కూడా ఈ స్థితికి చేరినపుడే పెల్లుబికి ఉండవచ్చు. ఇక్కడ ఉన్న వ్యాప్తి యొక్క వాస్తవికతను ఈ విధంగా కూడా వివరించవచ్చు: ఇక్కడ జ్ఞానం కూడా అజ్ఞానమైపోతుంది. ఈ 13వ గ్రంథి యొక్క సమాచారం చూస్తే తెలుస్తుంది కాని వ్రాయనలవి కాదు. ఈ క్షేత్రం ఎలా ఉంటుందంటే, ఒక పసికందు యొక్క అమాయకత్వాన్ని పోలి ఉంటుంది. ఏ విధంగా అయితే నూతన శిశువుకు తనను గురించిన ఆలోచనగాని, తన ఉనికి యొక్క భావనగాని ఉండదో అటువంటి అమాయకత్వంతో కూడి ఉంటుంది. పసికందువైపు మన దృష్టి సారించినట్లయితే భగవద్గీతలో చెప్పబడినట్లుగా "గుణములు గుణములందే వర్తిస్తున్నాయి" అనుదానికి ఈ శ్రేష్ట అవస్థ ప్రత్యక్ష ప్రమాణంగా ఉంటుంది. పసివాడు ఒకప్పుడు తనకు తానే నవ్వుతాడు, ఒకప్పుడు ఉలిక్కిపడి ఏడుస్తాడు. కాని తల్లి మాత్రం నవ్వటం తానే నేర్పుతున్నానని అనుకుంటుంది. సూరదాసు యొక్క భక్తి గ్రంథంలో యశోదాతల్లి కూడా తన మాటల్లో హరి ఎప్పుడు నవ్వుతాడో, ఎప్పుడు పెదవి విరుస్తాడో కదా అంటుంది. పసివాని చేష్టలన్నీ స్వతహాగానే ఉంటాయి. ఇటువంటి విశుద్ధ అవస్థయే ఈ క్షేత్రంలో వ్యాపించిఉంటుంది. "తేరా, తేరా (తేరహ్) అంటూ అంటూనే నేను నీవాడను (ఈశ్వరుని) అయిపోయాను. ఇంక 13 తర్వాత అంకెను లెక్కపెట్టేది ఎవరు?" అని గురునానక్ తన విస్మృత అవస్థ గురించి పలికిన మాటలు దీనికి చెందినవి. ఈ 13వ క్షేత్రానికి చెందిన పవిత్ర మహిమ ఇది. బాల్యస్థితి వంటి పరమపవిత్ర అజ్ఞానం యొక్క అత్యున్నతస్థితిని వర్ణించగల సాహసం ఏ లేఖినికి ఉంటుంది? శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పినట్లుగా, మానవుడు చేరిన ఉన్నత శిఖరంలోను, ఆధ్యాత్మికత యొక్క చిట్టచివరి స్థాయిలోను ఉన్న అసలైన స్థితి ఇదే. శ్రీ బాబూజీ మహరాజ్ నన్ను ఈ స్థితికి చేర్చిన తర్వాతనే ఇలా వ్రాసి ఉంటారు: "నీ స్థితిని గురించి ఏమని వ్రాయను. చూసినా అసలీయత్

(వాస్తవికత), స్పర్శించినా అసలీయత్ మాత్రమే! అసలీయత్ యొక్క రూపమే నీవు అన్నట్లు ఉంది. ఈ స్థితికి నేను చాలా ఆనందపారవశ్యం చెందగా నా హృదయం నిన్ను ఆశీర్వదిస్తోంది. నీవు అంతిమసత్యం అనగా అల్టిమేట్ యొక్క ద్వారాన్ని తప్పక తాకుతావు."

"నా ప్రతి రచనను, నేను చెప్పిన ప్రతిదానిని నీవు ఆధ్యాత్మిక క్షేత్రంలో దశల రూపంలో నీలో కలగజేసుకొని, నా అభీష్టం ప్రకారం ఆ అనుభవాన్ని ప్రతిమండలం, ప్రతిపాయింట్ మరియు అంతిమసత్యం వరకు నీ దివ్యస్థితుల రూపంలో వివరించాలి" అని బాబూజీ వ్రాసిసందువలన వారి దివ్య ఆశీస్సులే నాకు శక్తిని ఇచ్చి వారి కోరికను సఫలం చేస్తున్నాయి. **"ప్రతి పాయింట్, క్షేత్రం, మండలం, సప్తవలయాలు మరియు భూమాదేశం యొక్క దశల పూర్తి వివరణ నీవు వ్రాయాలి. రామచంద్ర ఏదో చెప్పి వెళ్ళిపోయాడేకాని ఏమీ ప్రత్యక్షంచేసి చూపలేదని ఎవరూ విమర్శించకుండా ఉండాలి. నీవు ఒక్క దానివి మాత్రమే సరియైన, సంపూర్ణ, ఆధ్యాత్మిక యాత్రను వ్రాసినట్లయితే, అపుడు ఏ విధానమైతే ఒక్కరిని పూర్తి యాత్ర చేయించగలిగిందో ఆ మార్గం (విధానం) అందరికొరకు తెరవబడిందని జనులు గ్రహించగలుగుతారు" అని, ఆధ్యాత్మిక స్థితులన్నింటినీ నాలో ప్రత్యక్షం చేసి వాటిని వివరంగా వ్రాయమంటూ 'వారు' ఈ స్వల్పమైన కోరిక కోరినందుకు నా మహాభాగ్యంగా భావిస్తూ నా కళ్ళు అశ్రుపూరితమయ్యాయి.** కాని వారి చరణాల మీద సమర్పించటానికి నేడు అసలీయత్ అనగా వాస్తవికత మినహా మరేదీ మిగిలి ఉండలేదు. అది శేషం అను దాని యొక్క అవశేషం (ఐడింటిటీ) మాత్రం అయివుండగా ఇక్కడ దానిని కూడా వారి తమ దివ్య సంకల్పమనే నావలో స్థానమిచ్చి దరిచేర్చారు. తద్వారా భూమావైభవ కేంద్రమైన కేంద్ర ప్రాంతం (సెంట్రల్ రీజియన్)లో ఈదించటమే వారి సంకల్పం. వారు స్వయంగా ఇన్ని సంవత్సరాల దీర్ఘవ్యవధి తర్వాత నాకు నేడు ప్రత్యక్ష ప్రమాణంగా ప్రతి దశనూ ప్రదర్శించి ఉండకపోయినాగాని అలాగే వ్రాయటానికి మాటలు ఇవ్వకపోయినాగాని ఈ నిగూఢమైన రహస్యాలను ఎవరు తెలిసికొనగలిగి ఉండేవారు? శబ్దాలు స్థితులను అంటలేకపోతున్నాయి. కాని స్థితులే శబ్దాలను తమ స్పర్శతో శక్తి సంపన్నం చేస్తున్నాయని నాకు అనిపిస్తోంది.

అసలు అనగా వాస్తవమైన స్థితి ఏమిటంటే, దాని అసలీయత్ అనగా వాస్తవికత అనేది ఏమీ లేకపోవటమే. ఇక్కడ ఈ అసలీయత్ స్థితి యొక్క దివ్యఘనత మరియు నా బాబూజీ యొక్క దివ్యప్రతిష్ట కూడా ఇమిడి ఉన్నాయి. ఇది ఒక విధంగా నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. జ్ఞానం యొక్క అంతం అజ్ఞానమే అవుతుంది. కాని అజ్ఞానం యొక్క అంతం ఏమైవుంటుందా అని అలోచించినట్లయితే దానికి సమాధానం ఇపుడు నా సమక్షంలో వ్యాపించి ఉన్న ఈ అసలు-స్థితి అనగా వాస్తవస్థితి. నిజానికి ఈ దశ ఎలాంటిదంటే, సాగరంలో మునిగిన మనిషి కళ్ళు తెరిచినా నీళ్ళు, కళ్ళు మూసినా నీళ్ళు; అలాగే స్పర్శకు తగిలేదీ నీళ్ళు మాత్రమే కనుక ఈ అసలు స్థితి అనే సముద్రంలో మునిగి, తేలకుండా ఉండిపోవటమే అసలైన స్థితి. అనగా అదే మన దివ్య నివాసం. భూమా ద్వారం మీద శిరస్సు మోపటం గురించి చెప్పటమంటే, సూర్యుణ్ని దీపం వెలుగుతో చూపించినట్లు అవుతుంది. అయినా కాని నేను నా బాబూజీ కృపవలన నా ఇతర రచనల్లో ఈ అనుపమానమైన క్షేత్రాన్ని వర్ణించే ప్రయత్నం చేశాను. ఎందుకంటే, ఈ అసలు -దశ యొక్క విరాట్ సాగరంలో లయమైపోవటమే యాత్రకు ముగింపుకాదు. దాని నుంచి బయటపడిన తర్వాత మన ముందు ఉన్న 'అనంతంవైపు' యొక్క మార్గంలో పయనించటం ప్రశస్తనీయంగా ఉంటుంది. ఇప్పుడు మనకు తెలుస్తూ

ఉన్న దివ్య రహస్యం ఏమిటంటే, ఈ అసలు స్థితి నుంచి బయటపడిన తర్వాతనే మనం శ్రీ బాబూజీ మహరాజ్ చెప్పిన సత్యపద్ మీద కుర్చుంటాము. నన్ను ఈ అనంతమైన పథవిహీన పథం (మార్గంలేని మార్గం)లోకి ఎవరు తీసుకువెళ్ళారో తెలుసా! ఈ అనంత వ్యాప్తిలో ఉన్నటువంటి భూమా (అల్టిమేట్) యొక్క దేశంలోకి శ్రీ బాబూజీ మహరాజ్‌యే తమ దివ్య సంకల్పంతో నన్ను ప్రవేశపెట్టి (ఈత) స్విమ్మింగ్ చేయిస్తూ తీసుకువెళ్ళారు. వారి దివ్య మహిమను గురించి ఒక శబ్దమైనా వ్రాయగల సాహసం ఏ కలానికి (లేఖినికి) ఉండగలదో మీరే చెప్పండి! నేను చూసిన దానినిబట్టి సత్యపద్ మీద ప్రతిష్ఠించబడకముందే అహం (ఎగో) యొక్క 16 వలయాలు దివ్యంలో లయమైపోతాయి. పరమ సాక్షాత్కారం కలిగించటంతో పాటుగానే శ్రీ బాబూజీ మహరాజ్ నన్ను ఈశ్వరీయ శక్తిలో మునక వేయించి, లేపిన తర్వాత సత్యపద్ మీద ప్రతిష్ఠించారు. కాని ఈ ఈశ్వరీయ రహస్యమంతా ఈ 13 గ్రంథుల వివరణతోసహా మాలిక్‌లో విలీనమైపోతుంది.

**దివ్య సాక్షాత్కారం మొదలుకొని భూమావరకు గల యాత్రకు చెందిన రహస్యాలు అన్నింటినీ మానవమాత్రుల ప్రయోజనం కొరకు తెలియజేయు నిమిత్తమే అవతరించినవారు శ్రీ బాబూజీ మహరాజ్.** అహం యొక్క 16 వలయాలను సమాప్తంచేసి, 13 గ్రంథుల దివ్య మహిమను మనకు అనుభూతి కలిగిస్తూ వెళ్తున్నారు. ఇపుడు ఈ పుస్తక రూపంలో అందరి సమక్షంలో ఆది నుంచి అంతం వరకు గల వివరణను పొందుపరచిన వారిని గురించి వారి ఈ కుమార్తె ఏమి వ్రాయగలదు! ఇపుడు నా దృష్టికి వచ్చిన మరొక దివ్య మహిమను కూడా వ్రాశాకనే నేను ఈ 13 గ్రంథుల వృత్తాంతాన్ని ముగిస్తాను. వాస్తవానికి వారిని గురించి వివరించేటప్పుడు 'దివ్యవిభూతి' అనగా డివైన్ పర్సనాలిటీ అను పదం ఇప్పుడింక సరితూగదని అనిపిస్తుంది. ప్రతి గ్రంథి, ప్రతి మండలం మరియు ప్రతి పాయింట్ యొక్క ముఖ్య కేంద్ర బిందువులోను ఆది స్పందన నెలకొని ఉంది. దైవాన్ని చేరుకోవాలనే మన ఆంతరిక తపన ఈ ఆది స్పందనను తాకినప్పుడు, "ఈ తపన అనేది ఇపుడు స్వయంగా తపన చెందుతోంది" అంటూ మన కలం కేకవేస్తుంది. అలా ఎందుకు జరుగుతుందంటే, ఆ సమయంలో అనంతం యొక్క గాలి దానిని తాకటంవల్లనే. బాబూజీయే ప్రతి కేంద్రం యొక్క బిందువులోను ప్రవేశం కలిగిస్తూ ఉన్నపుడు, తపన అనేది స్వయంగా దానిలో విలీనమైపోతూ ఉంటే– దీనిని గ్రంథి యొక్క గొప్పదనమని అనవలసి ఉంటుందో, లేక శ్రీ బాబూజీ మహరాజ్ చేసిన దివ్యపరిశోధన యొక్క గొప్పదనమని చెప్పవలసి ఉంటుందో! అపుడు 13వ గ్రంథిలో ఆదిశక్తి యొక్క స్పందన విలీనమవుతున్న అనుభూతి చెంది – "వేదన, వేదన చెందుతూ ఉండటం, దాహార్తి తన ఆర్తి (దప్పిక)నే త్రాగేయటం చూశాను" అని బాబూజీకి వ్రాశాను.

ఈ సందర్భంలో మరోలాభం కూడా నా దృష్టికి వచ్చింది. అది ఏమిటంటే, వేదన యొక్క వేదన స్పందనలో విలీనమైపోతూ ఉండగానే ఈ క్షేత్రం యొక్క శక్తి కూడా మనలో ప్రవేశించిపోతుంది. ఈ పరమ దశను గురించి ఇంతకుపూర్వం వ్రాసినటువంటిది ఎన్నో సంవత్సరాలకు పూర్వమే నా అనుభవానికి వచ్చి ఉన్నప్పటికీ, దాని అర్థం అనగా ఆ దశ ఈ గ్రంథికి చెందినదని, ఈ 13వ గ్రంథి యొక్క వివరణ వ్రాస్తున్నప్పుడు మాత్రమే నేను తెలుసుకున్నాను. ఇప్పుడింక అనుభూతి పొందవలసినది ఏమీ మిగిలి ఉండలేదు కనుక దాని జ్ఞానం పరిసమాప్తమవుతుంది.

వీటిని దివ్యగ్రంథుల వర్ణనగా చెప్పవచ్చునో, లేదా శ్రీ బాబూజీ మహరాజ్ యొక్క దివ్య పరిశోధన ద్వారా అభ్యాసీని సత్యపద్ మీద ప్రతిష్ఠింపజేసే పర్యంతం అనుభవానికి అందకపోయి, వల్లించటానికి సరియైన శబ్దాలు కూడా దొరకనటువంటి ఆ దివ్యగతుల ఆది సౌందర్యం మరియు ఆదిశక్తి యొక్క సోపానాలు, అని అనవచ్చునో, మీరే నిర్ణయించాలి!

# ముగింపు
## (అనంత దర్శనం)

శ్రీ బాబూజీ మహరాజ్ తమ ప్రాణాహుతి శక్తి ద్వారా తమ సంకల్ప శక్తితో అభ్యాసీ యొక్క అల్పజీవిత కాలంలో శ్రేష్ఠగతులను కలిగించటం కొరకే ఈశ్వరప్రాప్తి మార్గంలో బ్రహవిద్య యొక్క నిగూఢ రహస్యాలను తమ పరిశోధన ద్వారా వెలుగులోకి తెచ్చారు. శ్రీ బాబూజీ మహరాజ్ ప్రతి మండల యాత్రను దివ్య ప్రేమతో నింపి, దానివలన అభ్యాసీ పురోగమించి ఈశ్వరీయ విరాట్ అనగా హిరణ్యగర్భ మండలంలో ప్రవేశం పొందుతూ అక్కడి యాత్రను కూడా చేయగలుగునట్లుగా రూపొందించారు. ఈశ్వరీయ శక్తి మహిమ యొక్క దర్శనం పొందుతూ అక్కడి లయావస్థకు చెందిన అనుభవం కూడా పొందాలని 'వారి' అభిప్రాయం. తమ అభ్యాసీ, దివ్యదేశం యొక్క దృశ్య వైభవాన్ని కూడా అనుభవానికి తెచ్చుకోవాలనే తలంపుతో, 'వారు' అతనికి ప్రాణాహుతి ప్రవాహాన్ని అంతరంగంలోకి ప్రసరింపజేస్తూ, ఆ దివ్యదేశ యాత్రను కూడా అనుగ్రహింపజేసి 'సహజమార్గం'ను సాటిలేని ప్రతిష్టాత్మకమైనదిగా రూపొందించారు. అంతేకాకుండా బాబూజీ నాకు దివ్య సాక్షాత్కారంతోపాటుగానే ఈశ్వరీయ శక్తి యొక్క ముఖ్య కేంద్రాలలో మునక వేయించి, నన్ను సత్యపథ్ మీద ప్రతిష్ఠించినట్లు నాకు ఇప్పటికీ జ్ఞాపకం ఉంది. ఇలా ఎందుకంటే, ఈశ్వరీయ శక్తిలో మునక వేయకుండా 'వారి' దివ్య పరిశోధనా ఫలితమైన కేంద్ర మండలం (సెంట్రల్ రీజియన్) అనగా భూమా వైభవ ప్రాంతంలో ఈదటం జరుగదు, కనుక అలా చేస్తారు.

మానవ మాత్రులపట్ల ప్రేమాతిశయంతోనే 'వారు' ఈ 13 గ్రంథుల రూపాన్ని దివ్యకానుకగా అనుగ్రహించారు. **మానవ కళ్యాణం నిమిత్తం 'వారు' ఈ దైవికమైన 13 గ్రంథులను శ్రేష్టమైన ఈశ్వరీయ గతులు అనిపించే విధంగా దివ్య సుందర రూపంలో వాటిని మలచి తమ దివ్య ప్రసాదంగా సమర్పించారు.** ఒక రకంగా నిజానికి ఇవి గ్రంథులు కావు. దివ్య సాక్షాత్కారం ప్రాప్తమయ్యేవరకు మనల్ని అధిరోహింప చేయటానికి బాబూజీ మనకు దయతో ఏర్పరచిన పరమపద సోపానాలు (మెట్లు). ప్రతి మెట్టు తనదైన ప్రత్యేకత కలిగిన ఆధ్యాత్మిక దశను వెల్లడి చేస్తుంది. వీటిలో దివ్య సాక్షాత్కారం కంటె కూడా ఉన్నతమైన నాలుగు ముఖ్య పరమ స్థితులు, అనగా ఈశ్వరునితో కలయికకు చెందిన వివరణతో కూడినటువంటివిగా నేను గ్రహించాను. ప్రతి గ్రంథి యొక్క దశను 'వారు' నా ఎదుట వ్యాపింపజేసి ప్రత్యక్షం చేయటం మూలంగానే నేను ఈ పుస్తక రచనలో సఫలీకృతమయ్యాను. బహుశా అందుకే ఈ వివరణాత్మక గ్రంథం అనంతంవైపుగా ప్రయాణించటానికి ఒక దివ్యాకర్షణగా పని చేస్తోంది. "దూరమనే విషయం విడిచిపెట్టి ఈ ప్రాంతానికి

కొంచెం, వీటికి సమీపంగా వచ్చినట్లయితే దైవ వియోగంతో కలిగిన వ్యధకు (తపనకు) ఉపశమనంలాగా ఉంటుంది" అని ప్రియమైన **సామీప్యతా స్థితి** మనకు సందేశం ఇస్తున్నట్లుగా ఉంటుంది. **"నీవు అన్యప్రాంతాలలో ఎలా జీవిస్తున్నావు? ఊపిరి ఎలా పీల్చుకుంటున్నావు? ఇక్కడికి వచ్చి చూడు. వారి ఈ ఈశ్వరీయ విరాట్ వ్యాపించి ఉన్న ఈ ప్రాంతమే నీకు స్వచ్ఛమవుతుంది" అని సాలోక్యత యొక్క ముగ్ధమోహన స్థితి మనకు బోధ చేస్తూ ఉంటుంది.** "అయ్యో, నీ ఆ రూపం నశించిపోవునట్లే, అనేక రూపాలతో అది నిండి ఉంది. ఇప్పుడు నీవు కొంచెం నీ స్వచ్ఛరూపం దాల్చనున్న దానిని దర్శనం చేసుకో! అది నిన్ను నీ వాస్తవిక (ఈశ్వరీయ) సౌందర్యంలో లయంచేసి నీ ప్రియతముడైన ఈశ్వరునితో నీకు **సాయుజ్యత** అనగా యోగం ప్రసాదిస్తుంది" అంటూ **సారూప్యతా దశ** మనల్ని ఆహ్వానిస్తూ ఉంటుంది. అంతే కాకుండా, బాబూజీ మనకు నిర్దేశించినటువంటి నిజ నివాసానికి (వతన్, అంతిమం) మనం మరలి వెళ్ళటానికి సులభతరం చేస్తుంది.

ఆధ్యాత్మిక ఈశ్వరీయ క్షేత్రంలో ఈ 13 గ్రంథులను శ్రీ బాబూజీ మహరాజ్ పరిశోధించి, మనం ఈశ్వరప్రాప్తిని పొందేటందుకు వాటిని సులభమైన సోపానాలు (మెట్లు)గా తీర్చిదిద్దారు. 'వారు' వ్రాసిన "అనంతం వైపుకు" (అనంత్ కీ ఓర్) అను గ్రంథంలో ఉదహరించిన ఈ 13 గ్రంథుల వివరణను దివ్యగతుల అలౌకిక వర్ణన అని చెప్పాలో లేక అభ్యాసీని సత్యపథ్ మీద ప్రతిష్ఠించటానికి శ్రీ బాబూజీ మహరాజ్ చూపిన అనుభవాతీతమైన సోపానాలని చెప్పాలో మీరే ఆలోచించండి!

ఆధ్యాత్మికతకు సంబంధించిన ఈ 13 సోపానాల వర్ణన, ఈ పరమ దర్శనం యొక్క మహత్తర యాత్రా వర్ణనా సహజమైన అజ్ఞానం మరియు శబ్దాలకు అతీతమైన భాష ద్వారానే సంభవమైనదన్న సత్యం ధృవపడుతోంది. దివ్యమైన మూగభాషయే అంతుబట్టని దివ్య రహస్యం యొక్క ఆభరణం లేదా అలంకారమై ఉండి, దాని ప్రస్ఫుటమైన శోభను ప్రదర్శిస్తుంది. శ్రీ బాబూజీ మహరాజ్ నిరాడంబరత (సాదగీ) యొక్క దివ్యఛాయ ఈ 13 గ్రంథుల యాత్రను దివ్యతేజస్సుతో ప్రకాశవంతంగా చేస్తున్న యదార్థాన్ని నేను గ్రహించాను. నిజం చెప్పాలంటే, నిరాడంబరత అనేది వారి మేలిముసుగు కానేకాదు. జనులు తమ అజ్ఞానాంధకారంతోనే మునిగి అలా మోసపోతారు. నిజంగా మనం నిరాడంబరత అను దాని దైవీయ పరిభాషను తెలిసికొనగలిగితే మన వాక్కు మూగబోతుంది. స్మృతి మళ్ళీ తిరిగి రానంతగా అంతర్ధానమైపోతుంది. "నిరాడంబరత అనేది అమాయకత్వానికి (ఎరుకలేనితనంకు) ప్రాణం వంటిది. అది అనంతం వైపుకు (అనంత్ కీ ఓర్) అనే దాని వాస్తవిక దశకు సూచన" అంటూ శ్రీ బాబూజీ మహరాజ్ దాని దివ్య రహస్యాన్ని మనకు స్పష్టం చేశారు. అనంత దశలోగల పరమానందంవైపు అందరూ ఆకర్షింపబడాలనీ, దాని వలన నా ఈ **"దైవీయ గ్రంథి దర్పణం"** పుస్తక రచన కూడా ధన్యం కావాలనీ నేను మీ అందరికీ విన్నవించుకుంటున్నాను. ఈశ్వరీయ సౌందర్యానికి చిహ్నాలుగా నిలిచిన ఈ 13 గ్రంథులు అందరిలో దైవీయ సౌభాగ్య తారలులాగ ప్రకాశించాలని నా ఆకాంక్ష మరియు ప్రార్థన.

## ప్రశ్నలు - జవాబులు

**- కస్తూరీ బెహెన్**

**ప్రశ్న: 'నేను' (I) అను దానికి నిర్వచనం ఏమిటి?**

**జవాబు:** అసలు తత్త్వం (Real Self) యొక్క చైతన్యాన్ని అనుభూతి చెందటం.

**ప్రశ్న: దైవం (God) అంటే ఏమిటి?**

**జవాబు:** 'అతడి'ని తెలుసుకొనటానికి ఏ శక్తి నుంచి నయితే మనం చైతన్యం పొందుతామో, అదే దైవం అవుతుంది.

**ప్రశ్న: దైవ మండలం (గాడ్లీ రీజియన్) యొక్క అసలైన నిర్వచనం ఏమిటి?**

**జవాబు:** 'నేను' అనుదాని యొక్క మరపుస్థితి, ఎక్కడ మరపుస్థితిలో లయమైపోతుందో అది దైవ మండలం. బాబూజీ నాకు వ్రాసిన ఉత్తరంలో దీనిని 'ఫనాయ్-ఎ-ఫనా' అని వర్ణించారు.

**ప్రశ్న: (God Realisation) భగవత్ సాక్షాత్కారం అంటే ఏమిటి?**

**జవాబు:** ఎక్కడైతే దైవం గురించిన ఆలోచన లేకుండా ఉంటుందో, అది (God Realisation) భగవత్ సాక్షత్కారం యొక్క నిజ స్థితి.

**ప్రశ్న: (Submission) నివేదన స్థితి అంటే ఏమిటి?**

**జవాబు:** 'తన' యొక్క భావన కరిగిపోతున్నట్లుగా అనుభూతి చెందటమే (Submission) నివేదన యొక్క అసలైన స్థితి.

**ప్రశ్న: (Surrender) శరణాగతి అంటే ఏమిటి?**

**జవాబు:** భగవంతునిచేత నివేదన అంగీకరించబడటమే నిజమైన శరణాగతి అవుతుంది.

**ప్రశ్న: పవిత్ర ప్రేమ (Pure love) అంటే ఏది?**

**జవాబు:** భగవంతుని నుంచి అనుగ్రహించబడిన ప్రేమ ఏదైతే ఉన్నదో అదే పవిత్ర ప్రేమ (Pure love).

**ప్రశ్న: (Reality) సత్యత్వం అంటే ఏమిటి?**

**జవాబు:** అది దివ్య ఉనికి యొక్క నిజమైన అస్థిత్వం.

**ప్రశ్న: (Real Sefl) అసలు తత్త్వం అంటే ఏమిటి?**

**జవాబు:** దివ్యత్వం యొక్క ఒక్క అంశయే అసలు తత్త్వం (Real self).

**ప్రశ్న: పవిత్రమైన పరిత్యాగం (Renunciation) ఏది?**

**జవాబు:** దేనిలోనైతే పవిత్రత, అపవిత్రత అనేవి ఏమీ ఉండవో అది పవిత్రమైన పరిత్యాగం.

**ప్రశ్న: తేజో మండలం (బ్రైటర్‌వరల్డ్) యొక్క స్థితి, మహాపార్షద్ పరస్పరం విభిన్నమైనవా?**

**జవాబు:** అవును. ఆ రెండు స్థితులూ వేర్వేరుగా ఉంటాయి. తేజో మండలంలో ఈదులాడిన తర్వాత, తన అస్థిత్వం (ఐడెంటిటీ) యొక్క స్పృహ ఉండదు. మహాపార్షద్ స్థితిలోనయితే అస్థిత్వం (ఐడెంటిటీ) తన ఉనికినే గుర్తించలేకపోతుంది.

**ప్రశ్న: మానసం అంటే ఏమిటి?**

**జవాబు:** సృష్టి ఆవిర్భావం కొరకు ఎప్పుడైతే మొట్టమొదటి 'క్షోభ' అనగా చలనం దిగి వచ్చిందో, అప్పుడు అది అసలైన మానసాన్ని సృష్టించింది. అది ఎప్పుడైతే ఇంకా దిగువస్థాయికి వచ్చిందో అది మానవ మనస్సుగా చెప్పబడింది.

**ప్రశ్న: ఒకసారి లాలాజీ సాహెబ్, ఆ సత్యత్వం (రియాలిటీ) యొక్క సారమే బాబూజీ అని చెప్పారు. ఆ సత్యత్వం ఏమిటి?**

**జవాబు:** సత్యత్వం (రియాలిటీ) అనగా మూలాధారం (Main Source).

**ప్రశ్న: సహజమార్గ విధానంలో సాటిలేనితనం ఏమిటి?**

**జవాబు:** (Purity) పవిత్రత, (Simplicity) సామాన్యత మరియు (Naturality) సహజత్వాలకు సహజమార్గ విధానం ఒక ప్రతిరూపం, అది అభ్యాసీలో ఒక పరిపూర్ణ పరివర్తనాన్ని కల్పిస్తుంది. ఇది ఒక పవిత్ర దివ్య విధానం (Divine system). దీనివలన అభ్యాసీలో తన ప్రతి కణమూ వికసిస్తుంది.

**ప్రశ్న: దైవాన్ని (Mind) మనస్సు ద్వారా తెలుసుకుంటామా లేక (Heart) హృదయం ద్వారానా?**

**జవాబు:** మనస్సు లేదా మస్తిష్కం ద్వారా దైవాన్ని గుర్తించలేము. ఆ దైవం హృదయం ద్వారానే అనుభూతమవుతాడు. అంతేకాదు, దివ్యత్వం ద్వారానే ఆ దైవం గుర్తించబడతాడు.

**ప్రశ్న: (Moderation) సమతుల్యత అంటే ఏమిటి?**

**జవాబు:** ఎప్పుడైతే మన జీవనశైలి దివ్యస్థితిలో లీనమై ఉంటుందో అప్పుడది (Moderation) సమతుల్యతా స్థితి అనబడుతుంది.

## సహజమార్గ విధానంలో 'వారి' (బాబూజీ) దివ్య పరిశోధనా ప్రయోజనం

బాబూజీ యొక్క దివ్య పరిశోధనా ప్రయోజనం గురించి వ్రాయటం అంత సులభమైన పనికాదు. శ్రీ బాబూజీ మహరాజ్, మాస్టర్ ఈశ్వర్ సహాయ్‌జీకి వ్రాసిన లేఖల్లోని ఒకదానిలో ఇలా వ్రాశారు: "కస్తూరీ బిటియా శ్రీ రామచంద్ర మిషన్‌కు ప్రతిరూపం కాగలదు" అని. ఆ సందర్భంలో 'వారు' చెప్పిన ఈ మాటలకు అర్థం తెలియకపోయినప్పటికీ, అలాగే దానిని గురించిన అవగాహన లేకపోయినప్పటికీ నేను సాధారణంగానే సంతోషించాను. సమస్త మానవాళి, అనంతానికి ముఖ్య కేంద్రమైన ఆ అంతిమసత్యం (భూమా) ద్వారం యొక్క దివ్య కౌగిలిని పొందటమే 'వారి' దివ్య పరిశోధనా ఫలితానికి నిదర్శనమని, అదే 'వారి' దివ్య సంకల్పం అని నేను ఇప్పుడు గ్రహించాను. 'వారు' తమ పరిశోధన ద్వారా అనంతానికిగల ఆధ్యాత్మిక యాత్రలో, మానవ పురోగమనానికి ఉన్న అవరోధాలనన్నింటినీ తొలగించి, మానవాళి యొక్క ఆధ్యాత్మిక యాత్ర సౌలభ్యానికి సహజమార్గం ఒక సంకేతంగా సాక్షాత్కరింపజేసి మానవాళి సంక్షేమానికి తలపెట్టటమే కాకుండా, మానవ మనస్సుకు దీనిని ఒక స్ఫూర్తిగా ప్రేరేపించారు. 'వారి' దివ్య పరిశోధనయొక్క

ప్రయోజనం దీనితోపాటుగా, ఇది సరళం, సులభసాధ్యం మరియు సమస్త మానవాళికి ప్రయోజనకరమైందిగా ఉన్నది.

బాబూజీ పరిశోధన యొక్క సూక్ష్మత్వాన్ని గురించిగాని, మానవాళి సంక్షేమం కోసం నిరంతరం వర్షింపజేస్తున్న కృపను గురించిగాని, వర్ణించటమనేది ఆలోచనకుగాని, మాటలకుగాని అసాధ్యమనే చెప్పాల్సి ఉంటుంది. దీనిలో దాగియున్న అర్థం ఏమిటంటే, "ఎవరికైతే ఆ సత్యం నీ ద్వారా వెల్లడించబడిందో అది అతనికి మాత్రమే తెలుసు." ఇంకో విధంగా చెప్పాలంటే, ఎవ్వరికైతే 'అతడు' ఆ విషయాలను స్పష్టం చేయదలుస్తాడో, వారినే 'అతడు' ప్రేరేపిస్తాడు. అప్పుడు 'అతడు' వ్రాయటానికి కలం పట్టాడు. దీనికి సత్యవంతమైన ఉదాహరణ నా రచనయే. 'వారి' యొక్క ఈ కృప నాలో నిండి ఉన్నందున, 'వారు' నా కళ్ళ ముందు సాక్షాత్కరింపజేసిన దానిని, అనగా 'వారి' యొక్క ఈ అద్వితీయ పరిశోధనను వ్రాయటానికి నన్ను బలవంతపెడుతోంది. ఈ దివ్యశక్తిని గురించి ఏమని చెప్పగలను! 'వారు' సాక్షాత్కరింపజేసిన దానిని వ్రాయటానికిగాను నా లేఖిని 'వారి' ఆశీస్సుల కొరకు అర్థిస్తోంది.

ఆదిశక్తి మూలం నుంచి బాబూజీ గావించిన అంతిమసత్యపు పరిశోధన, సమస్త మానవాళిపట్ల దానికి ఉన్న అభిమానంతో ఆ దివ్య ఆహ్వానాన్ని మనకు అందించి 'వారి' ఆధ్యాత్మిక క్షేత్రంలోకి మనల్ని రమ్మని పిలుస్తున్నట్లుగా అనిపిస్తోంది. 'వారి' దివ్య పరిశోధనా ఫలితంగా ఆధ్యాత్మిక మార్గంలో, వారిచేత తొలగించబడిన బంధనాలు (సంస్కారాలు), వారి దివ్యశక్తితో కరిగించివేయబడిన హద్దులు, అలాగే విస్తరించబడిన ప్రతి బిందువు (పాయింట్) –వీటన్నింటి మూలంగా ప్రతి ఒక్కరికీ ప్రవేశం కల్పించబడింది. భగవత్ సాక్షాత్కార దశను పొందిన అనంతరం, సంత్ కబీర్ చెప్పినట్లుగా, "హద్దు హద్దులేమి మధ్యన కబీరు నిద్రిస్తూ ఉండిపోయాడు" అని మరి ఇంకొక కబీరు వంటి వారెవ్వరూ కూడా ఆ విధంగా వ్రాయలేకపోతారు. ఈ అంతిమానికి గల యాత్రలో అభ్యాసు లెవ్వరికీ కూడా ఎటువంటి ద్వారం మూసి ఉంచబడదు. ధ్యానంలో మునిగి ఉన్న ఏ అభ్యాసీ యొక్క పురోగతినయినా ఏ హద్దూ నిరోధించలేదు. ఆరంభం నుండి అంతిమం వరకు గల క్షేత్రమంతా అభ్యాసీ యొక్క ఆధ్యాత్మిక సాధన కొరకు తెరువబడి ఉంటుంది. అంతేకాదు, ప్రతి బిందువు మరియు మండలం యొక్క స్థితి మరియు శక్తి పూర్తిగా తెరచుకుని అభ్యాసీని స్వాగతించటానికి సర్వసన్నద్ధంగా ఉంటాయి. నా బాబూజీ యొక్క ప్రేమైక దృష్టి, శాశ్వతంగా తెరచి ఉంచబడిన ద్వారాల ద్వారా అభ్యాసీ యొక్క ఆధ్యాత్మిక అభ్యున్నతి కొరకు అనుక్షణమూ కావల్సిన శక్తిని సమకూరుస్తూ ఉంటుంది. నా ఎదుట ఉన్న ఈ అత్యంత రహస్యాన్ని జీర్ణించుకున్న తర్వాతనే, బాబూజీని ఈ యుగ సంస్కర్తగా చెప్పటానికి నా లేఖిని చిందులు వేయటానికి కారణమైంది. ఒక యుగానికి (శకానికి) మరొక యుగానికి (శకానికి) మధ్య నిరంతరాయంగా ఉన్న సంధి మూలంగానే, ఆ యుగానికి జీవగర్రగా నా బాబూజీ సర్వదా తమ ఉనికి చాటుకుంటారు. దీనికి మించినది మరొకటి ఏమిటంటే, ప్రతి ఒక్కరిలోను జీవనాడిగా ఉంటూ, సహజమార్గ సాధన ద్వారా దివ్యక్షేత్రానికి ప్రవేశం కల్పిస్తూ, ముఖ్య దైవకేంద్రం యొక్క పాదస్పర్శను వారు అనుగ్రహిస్తూ ఉంటారు. దైవ సాక్షాత్కార మార్గంలో ముందుకు పయనించే ప్రతి మానవుడు, 'వారి' నుండి తమ హృదయంలోకి దివ్య ప్రాణాహుతిని పొందుతూనే ఉంటారు. ఆ దివ్యధ్యానంలో లీనమై ఉన్నవారందరికీ అదృష్టంగా పండే (దక్కే) దివ్య ఫలం ఏమిటంటే, ఈ యుగంలోని వాతావరణమంతటిలోనూ విస్తరించి ఉన్న 'వారి' దివ్య సౌందర్యం సాక్షాత్కరిస్తూ

ఉంటుంది. దివ్య ప్రాణాహుతి ప్రవాహంలో మునిగి ఉన్న నా ఈ లేఖిని, సమస్త మానవాళి సంక్షేమం కొరకు అనంతంలో అనంతంగా ఉన్న ప్రేమతో పులకితమవుతూ ఈ రోజు తన అదృష్టాన్ని అనుభవిస్తూ ఉంది. మానవాళి ప్రయోజన నిమిత్తం శ్రీ బాబూజీ మహరాజ్ మూలంగా ఈ ధరణిపైకి దిగివచ్చిన దివ్య అదృష్టం, ఒకానొక రోజున వారి దివ్య సౌందర్య శోభతో వెలుగొందుతుంది. ఆ సత్యత్వం యొక్క హర్షాతిరేకమైన ధ్వనులు నేను ఈ వాతావరణంలో వినగలుగుతున్నాను.

నా బాబూజీ పరిశోధన యొక్క ప్రయోజనం ఈ నిండైన దివ్య సౌందర్యమేనని మీకు ఇప్పటికి అవగతమై ఉండాలి. అభ్యాసీకి ఉన్న షరతు ఒక్కటి మాత్రమే. అది ఏమిటంటే, అభ్యాసీ బాబూజీకి పూర్తిగా శరణాగతుడు కావాలి. ఎందుకంటే, వారు చెప్పినట్లుగానే, వారి సహకారం మనకు ఎల్లప్పుడూ ఉంటుంది. వారు ప్రతిసారీ చెబుతూ ఉండేవారు– “మానవ మాత్రుల సంక్షేమం కొరకు నేను వినమ్రుడనై ఉన్నాను” అని. ఈ దివ్య సందేశం మానవమాత్రుల హృదయాలను ఎల్లప్పుడూ స్పందింపజేస్తూనే ఉంటుంది. వారిచేత సాధించబడిన ఈ పరిశోధన యొక్క శోధన మానవాళి సంక్షేమం కొరకేనని కూడా వారు ఈ సందేశాన్ని ఇచ్చి ఉన్నారు. ఇంకొక రకంగా చెప్పాలంటే, అది ఆధ్యాత్మిక సాధన ద్వారా సాధ్యం అవుతుంది. హృదయ మండలం, మనో మండలం, కేంద్ర మండలం దానితోపాటు దాని యొక్క దైవమండలం, సత్యపథ్ యొక్క దివ్యశోభ, అంతర్గత చలనం మరియు అంతిమం యొక్క 7 వలయాల వైభవం యొక్క రహస్యాలు– వారు స్వయంగా వ్రాసిన గ్రంథాల ద్వారా ప్రతి ఒక్కరికీ విశదీకరించినట్లుగా నా లేఖిని ధృవపర్చింది. పార్షద్ (తురీయావస్థ), మహాపార్షద్ (తురీయాతీత అవస్థ) యొక్క విశిష్ట జ్ఞానం మరియు ‘వారి’ యొక్క సంపూర్ణ దివ్య పరిశోధన కూడా మానవాళి భవితవ్యం కొరకు వారి కృపతో బహిర్గతం చేయబడ్డాయి. ‘వారి’ (బాబూజీ) ప్రేమలో మునిగిన నా ఆధ్యాత్మిక సాధన “వారు ఎవరు?” అను దానిని నిర్ధారించిన మాట వాస్తవం. సాక్షాత్కారం మరియు భక్తి కొరకైన నా ఈ శోధన ‘వారి’ సత్యత్వం యొక్క ఒక్క కోణాన్ని మాత్రమే వర్ణించగలిగాయి అని నేను ఎలా వ్రాయగలను? బాబూజీ సత్యత్వం యొక్క సాదాతనాన్ని లాలాజీ సాహెబ్ తమ మాటల్లో “నీ సాదాతనమే నీ యొక్క ముసుగుగా ఉంది” అని చెప్పారు. భక్తిలో తల్లీనమైన నా తపన లేదా అన్వేషణ లేదా లయ–అవస్థ, ఆ ముసుగులో నుంచి వెలువడిన ఆ దివ్య సౌందర్యాన్ని వర్ణించగలిగింది. ఎప్పుడైతే వారు (బాబూజీ) స్వయంగా, వారి కుమార్తె కస్తూరీగా ఉన్న నా ద్వారా తమ ప్రత్యక్షతను తమ కృపతో దర్శింపజేశారో అప్పుడు మాత్రమే నేను “వారు ఎవరు?” అని వ్రాయగలిగాను. తెరచాటు ఉండి కూడా వారు ఏదో బహిర్గతం చేశారు. 13 గ్రంథుల దివ్య స్థితుల యొక్క దివ్యత్వాన్ని నేను వర్ణించి ఉన్నాను. ‘రాజయోగ’లో నేను ఇప్పటివరకు వారి ప్రభావాన్ని మాత్రమే అన్వేషించాను. వారు వ్రాసిన (టెన్ కమాండమెంట్స్) దశ నియమాలు పుస్తకంలో సహజమార్గ విధానం ద్వారా రూపొందించబడిన అభ్యాసీ యొక్క సాధుత్వ దృక్పథాన్ని నేను దర్శించగలిగాను. సహజమార్గ విధానంలో పాటించబడిన ఆధ్యాత్మిక సాధన వారు వ్రాసిన దివ్య గ్రంథం (Reality at Dawn) “సత్యోదయం” రూపంలో నా ఎదుట ప్రత్యక్షమైనట్లుగా నేను భావించాను. తర్వాత ‘వారి’ సంకల్పంతో, నా లేఖిని వారి పాదపద్మాల ముందు వంగి, అంతిమం యొక్క ద్వారం వద్దకు చేరుకుంది.

---

ఒక మహత్తర విషయాన్ని వెల్లడిస్తున్నాను.

ఒక చిన్న పిచ్చుక క్రిందకు రాలిపోతుంది. దీనిని భగవదావేశంతో అంతా 'వారి' ఇచ్ఛ అని అంటాం.

చిగురుటాకు కదలిపోవటం కూడా 'వారి' ఆజ్ఞకు లోబడే అంటుంటాం.

ఇది యదార్థ సత్యమే. కాని దీనికంతటికీ ఆధారమైన ఆ భగవంతుడు కూడా తన భక్తుని అభీష్టంలేక కదలనే లేదు –అని నేనంటే నన్ను గురించి ఈ మహామహులు ఏమంటారో!

– బాబూజీ మహరాజ్

"నేను, నిన్ను (బాబూజీ) మాస్టర్‌గా తయారుచేసినందుకు గర్విస్తున్నాను. ప్రజలు నిన్ను అర్థం చేసుకొనలేక పోతున్నందుకు నేను విచారిస్తున్నాను. నీ స్థితి ఏమిటో నాకు మాత్రమే తెలుసు. నీ (బాబూజీ) స్థితిని గురించి వర్ణించాలి అంటే నేను ఈ విధంగా చెప్పవలసి ఉంటుంది: అత్యున్నత శ్రేణికి చెందిన సెయింట్స్ కూడా నీ యొక్క స్థితి కంటే అతి తక్కువ స్థాయికి చెంది ఉంటారు. ఈ సమస్త విశ్వానికే నీవు ఏకైక మాస్టర్‌గా రూపొందించబడ్డావు."

– లాలాజీ మహరాజ్

అధికంగా చేసే విగ్రహారాధనల ఫలితం ఎలా ఉంటుందంటే, జన్మజన్మాంతరాలకు కూడా ఈశ్వరప్రాప్తిని పొందే అర్హత కలగదు.

– బాబూజీ

వేలాది సంవత్సరాల నుంచి ప్రపంచంలో ఉంటూ, ఇంకా ఎన్నో లక్షలాది సంవత్సరాలు ఇక్కడే ఉండాలనుకొంటున్నాము. అటువంటప్పుడు మనమంతా ఎక్కడి నుంచి వచ్చామో అక్కడికి చేరే పద్ధతిని గ్రహించి ముందు లక్షలాది సంవత్సరాలను ఆదా చేసుకోవచ్చు కదా!

– బాబూజీ

"బాధలూ, చింతల విషయానికి వస్తే, ఇతరులకు విస్మయాందోళనలు కలిగించే కష్టాలు నాకూ ఉన్నాయి. ఒక్కొక్కసారి భోజనానికి ఏమీ ఉండేదికాదు. నాపై ఆధారపడి చాలామంది పిల్లలూ, ఆశ్రితులూ ఉండేవారు. ఇంతేగాక, ఇతరలకు సహాయాన్ని అందించవలసిన తప్పనిసరి పరిస్థితులు ఎదురయ్యేవి. దీని పూర్తి భారం నా ఒక్కనిపైననే పడేది. అన్నింటినీ సమర్థించుకుంటూ, అందరి అవసరాలనూ తీర్చవలసి వచ్చేది. ఇంకా చెప్పాలంటే, ఒక్కొక్కసారి చలికి కప్పుకోవడానికి ఇంటిల్లిపాదికీ కలిపి ఒకే ఒక బొంత ఉండేది. అది కూడా చినిగిపోయి, అతుకులతో నిండి ఉండేది. ఇదంతా వక్రించిన విధి విన్యాసాలుగా స్వీకరించేవాడిని. నా అస్తిత్వంలోని అత్యంత ముఖ్యమైన 'సత్యత్వం' (రియాలిటీ)తో పోల్చి చూస్తే, ఇవన్నీ బొత్తిగా నిస్సారములే అని భావించేవాడిని. కాబట్టి ఇవన్నీ ముక్తి పొందటానికి సాధనాలు అనుకుని నాలో నేనే నవ్వుకుంటూ ఉండేవాడను."

– లాలాజీ మహరాజ్

# PRAYER

O, Master !
Thou art the real goal of human life,
We are yet but slaves of wishes,
Putting bar to our advancement,
Thou art the only God and Power,
To bring us upto that stage.

# ప్రార్థన

ఓ, నాథా !
నీవే మానవ జీవనమునకు యదార్థ లక్ష్యము,
మా కోరికలు ఆత్మోన్నతికి ప్రతి బంధకములైయున్నవి
నీవే మా ఏకైక స్వామివి - ఇష్టదైవమవు
నీ సహాయము లేనిదే నిన్ను పొందుట అసంభవము